జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 13 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 66 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:55 AM , సూర్యాస్తమయం : 06:36 PM. దిన ఆనందాది యోగము : కాల దండ యోగము , ఫలితము: అపశకునములు , ప్రమాద సూచనలు.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఉద్రిక్తతలు తగ్గడంతో మార్కెట్ల సానుకూల ధోరణి

భారీ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై,మే12(ప్రజాజ్యోతి): భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాలతో దూసుకెళ్లింది. ఈ క్రమంలో సెన్సెక్స్ ఒక్క రోజులోనే 2975 పాయింట్లు- జంప్ చేసి 82,429.54 వద్ద ముగిసింది. ఇదే సమయంలో నిఫ్టీ 50 కూడా 872.9 పాయింట్లు పెరిగి

మిగతా1 2లో..

## ద్రోణి ప్రభావంతో తెలంగాణలో వానలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్,మే12(ప్రజాజ్యోతి): ద్రోణి ప్రభావంతో తెలంగాణలో నాలుగు రోజులు వానలు పడుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, భారీ ఈదురుగాలులతో కూడిన వర్షాలు

మిగతా 2లో..

# ఖబర్దార్ పాక్..

## చీల్చి చెండాడుతాం




- ఉగ్రవాదులను ఉసిగొల్పితే చావుదెబ్బ కొడతాం
- ఉగ్రవాదుల మాటున అణు బెదిరింపులను సహించం
- మీతో చర్చలంటూ సాగితే.. ఉగ్రవాదం, పివోకే పైనే
- ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించం
- నీళ్లూ, రక్తం కలసి ఒకేచోట పారలేవు
- ఉగ్రవాదంతో వాణిజ్యం కలసి సాగలేదు
- ఆపరేషన్ సిందూర్ విజయవంతం
- పాక్‌లో ఉగ్రవాదులను చావుదెబ్బకొట్టాం
- ఉగ్రతండాలను తుదముట్టించాం
- ఉగ్రవాదులకు అండగా నిలిస్తే.. ఇదే సమాధానం
- త్రివిధ దళాలు ఎప్పుడూ దాడులకు సిద్ధమే
- మన సైనిక శక్తిని చాటిన దళాలకు సెల్యూట్
- జాతిని ఉద్దేశించి ప్రధాని మోడీ ఉద్వేగ పూరిత ప్రసంగం

న్యూఢిల్లీ,మే12(ప్రజాజ్యోతి): ఆపరేషన్ సింధూర్‌ను తాత్కాలికంగానే పక్కన పెట్టాం..పూర్తిగా ఆపేయలేదని, ఎలాంటి టెర్ర్ అటాక్ జరిగినా ఇక దానిని యుద్ధంగానే పరిగణిస్తామని ప్రధాని మోడీ ఘాటుగా హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ భూభాగంలో టెర్రరిస్ట్ క్యాంపులను ధ్వంసం చేశామని ప్రకటించారు. అలాగే మన సత్తా ఏమిటో ప్రపంచానికి, ముఖ్యంగా పాకిస్థాన్‌కు చాటామిన అన్నారు. ఈ క్రమంలో సైనిక దళాలకు ఆన సెల్యూట్ చేశారు. పాక్‌తో చర్చలంటూ జరిగితే... టెర్రరిజం, ఆక్రమిత కాశ్మీర్‌పైనే ఉంటుందన్నారు. ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించబోమన్నారు. ఆపరేషన్ సిందూర్ తరవాత ప్రధాని మోడీ సోమవారం రాత్రి జాతిని ఉద్దేశించి ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. టెర్రరిజం, భారత్‌పై దాడులు, అమాయక ప్రజల ఊచకోతలను ప్రధానంగా ప్రస్తావించారు. పలహల్‌గామ్ ఊచకోత వ్యక్తిగతంగా తనను ఎంతగానో కలచివేసిందన్నారు. ప్రజలంతా ఒక్కటిగా ఈ ఘటనపై శాస్తి జరగాలని కోరుకున్నారని, ప్రజల ఆకాంక్షల మేరకు భారత రక్షణ దళాలు వందమంది టెర్రరిస్టులను సమూలంగా సర్వనాశనం÷- చేశాయని అన్నారు. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చెప్పారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుద ముట్టిస్తామని స్పష్టం చేశారు. అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే సహించేది లేదని

మిగతా 2లో..

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం

- ఉగ్రస్థావరాలు లక్ష్యంగా భారత్ దాడి
- పాక్‌లో పౌరులకు నష్టం కలగకుండా దాడులు
- ఆధునిక వ్యవస్థతో పాక్‌ను నిర్వీర్యం చేశాం
- అణుస్థావరంపై దాడి తమ లక్ష్యంలో లేదు
- ఎయిర్ మార్షల్ ఎకె భార్తీ వెల్లడి
- నిరంతరాయంగా ఉపగ్రహ పర్యవేక్షణ
- 10 భారతీయ ఉపగ్రహాలకు 24 గంటలు పని
- ఇస్రో ఛైర్మన్ నారాయణన్ వెల్లడి



న్యూఢిల్లీ,మే12(ప్రజాజ్యోతి): పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైందని ఎయిర్ మార్షల్ ఎ.కె. భార్తీ వెల్లడించారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. పాక్‌లో సామాన్య పౌరులకు ఎటువంటి నష్టం జరగలేదని తెలిపారు. పాక్ వైపు నుంచి

మిగతా 2లో..



# సాగర్ తీరాన అందాల భామలు

- బుద్ధవనాన్ని సందర్శించిన సుందరీమణులు
- నాగార్జున సాగర్ తీరం అందాల అంచున ఫోటోలు చిత్రీకరణ
- బుద్ధుని మహా పాదాలకు పూలతో పూజలు
- మహా స్థూపంలో జ్యోతి ప్రజ్వలన, ధ్యానం
- ఘనంగా స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, ఎస్పి
- హాజరైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ

నల్గొండ మే 12(ప్రజాజ్యోతి ప్రతినిధి): తెలంగాణ రాజధాని హైద్రాబాద్ లో నిర్వహిస్తున్న ప్రపంచ సుందరీమణుల పోటీలలో పాల్గొంటున్న ఆసియా దేశాలకు చెందిన 22 మంది సుందరీ మణుల బృందం సోమవారం నల్గొండ జిల్లా బుద్ధ వనాన్ని సందర్శించింది. ప్రపంచ సుందరీమణులకు నల్గొండ జిల్లా యంత్రాంగం ఘనంగా ఆతిథ్యమిచ్చింది. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నేతృత్వంలో విజయ విహార్ వద్ద వారికి ఘనంగా స్వాగతం పలికింది. ముందుగా సుందరీమణుల బృందం నాగార్జున సాగర్ తీరాన ఉన్న విజయ విహార్ లో ఫోటోలు దిగారు. అనంతరం బుద్ధవనాన్ని సందర్శించి బుద్ధుడి పాదాలకు పూలతో పూజలు చేసి మహా స్థూపంలో

మిగతా 2లో..



# తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

ఏడాదిన్నరలో 3లక్షల కోట్ల పెట్టుబడులు

లక్ష వరకు ఉద్యోగావకాశాల కల్పన

ఐటి కంపెనీ ప్రారంభోత్సవంతో సీఎం రేవంత్

హైరాబాద్,మే12(ప్రజాజ్యోతి): తాము అధికారం చేపట్టిన తరవాత తెలంగాణకు 3లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలాగే ఐటి తదితరరంగాల్లో లక్ష ఉద్యోగాల కల్పనకు అవకాశాలు కల్పించామన్నారు. సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ హబ్‌గా మారిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నానక్‌రామ్ గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థను ముఖ్యమంత్రి రేవంత్ ప్రారంభించి మాట్లాడారు. ఏఐరెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించినట్లు చెప్పారు. మరిన్ని ప్రపంచ స్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, సంక్షేమం సమతుల్యంగా సాగుతున్నాయని వివరించారు. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో అందరి సహకారం కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ యాజమాన్యం, ఉద్యోగులు అందరికీ శుభాభినందనలు తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం గర్వకారణమన్నారు. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ- దిగ్గజాలు తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే.... పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామని 2025లో దావోస్‌లో తెలంగాణ

మిగతా 2లో..

## గవర్నర్ జిష్టుదేవ్ వర్మతో సీఎం రేవంత్ భేటీ

ఆర్టీ కమిషన్ల నియామకం, అందాల పోటీలపై వివరణ

హైదరాబాద్,మే12(ప్రజాజ్యోతి): గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. సోమవారం రాజ్ భవన్ లో గవర్నర్ ను కలిసిన ఆయన రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల గురించి వివరించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న

మిగతా 12లో..



## నలుగురు సమాచార కమిషనర్ల నియామకం

సీపీఆర్వో ఆయోధ్యరెడ్డికి అవకాశం

హైదరాబాద్,మే12(ప్రజాజ్యోతి): ఆర్టీఐ కమిషనర్లుగా కొత్తగా నలుగురిని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పీవీ శ్రీనివాస రావు , మోసిన పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డిలను నియమించింది. ఏడుగురిని ఇన్ఫర్మేషన్ కమిషనర్లుగా నియమిస్తారనే వార్తలు వచ్చాయి. అయితే ప్రభుత్వం నలుగురిని

మిగతా 2లో..



## నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

నిముషం ఆలస్యం అయినా అనుమతి లేదు

హైదరాబాద్,మే12(ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంజనీరింగ్, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు మంగళవారం పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష కోసం రాష్ట్రవ్యాప్తంగా 276 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ తెలిపారు. పాలిసెట్ -2025కు రాష్ట్రవ్యాప్తంగా 1,06,716 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు- పేర్కొన్నారు.

మిగతా 2లో..

## జూన్ నెలాఖరుకు ఎంసెట్ కౌన్సిలింగ్

హైదరాబాద్,మే12(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ఎప్‌సెట్ కౌన్సెలింగ్ జూన్ నెలాఖరు లేదా జులై మొదటి వారంలో ప్రారంభమయ్యే అవకాశం ఉందని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. జూన్ 2న జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు వెల్లడవుతాయి. ఆ వెంటనే ఐఐటీ-లతోపాటు- ఎన్ఐటీ-లు, ట్రిపుల్ఐటీ-ల్లో సీట్ల భర్తీకి జోసా కౌన్సెలింగ్ మొదలవుతుంది. కనీసం నాలుగు విడతల జోసా కౌన్సెలింగ్ ముగిసిన తర్వాతే ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభించాల్సి ఉంటు-ంది. లేనిపక్షంలో ఇక్కడ చేరిన వారందరూ మళ్లీ జోసా కౌన్సెలింగ్‌లోకి

మిగతా 2లో..

## తెలంగాణ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో

లక్షా 75వేల ఎకరాలను కుదవబెట్టే యత్నంలో సీఎం

మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,మే12(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అప్పులపై శ్వేత్రపత్రం విడుదల చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములను కుదువ పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు.రేవంత్ ప్రభుత్వం రూ.1.80 లక్షల కోట్ల అప్పులు చేసింది. రూ.80 వేల కోట్లు మాత్రమే అప్పులు, వడ్డీల కోసం చెల్లించారు. మిగిలిన రూ.లక్ష కోట్లు ఎక్కడికి పోయాయి? ప్రభుత్వ అప్పులు, వ్యయంపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారని భారాస ఎమ్మెల్సీ

మిగతా 2లో..

# సంపాదకీయం

## ట్రంప్ నమ్మదగిన అధినేత కాదు !

ప్రపంచంలో ఇప్పటికే రెండు యుద్ధాలు కొనసాగుతున్నాయి. వాటిని నివారించే ప్రయత్నంలో టకరంప్ విఫలం అయ్యారు. ఎన్నికల ప్రచారంలోయుద్ధ నివారణకు కృషి చేస్తానని ట్రంప్ చేసిన హామీ విఫలం అయ్యింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ట్రంప్ అపలేక పోయారు. సరికదా ఉక్రెయిన్‌కు అమెరికా ఆయుధాలను సరఫరా చేసింది. అలాగే పాలస్తీనాపై ఇజ్రాయిల్ విరుచుకు పడుతోంది. అక్కడా ఇజ్రాయిల్‌కు అమెరికా ప్రత్యక్ష మద్దతు కొనసాగుతోంది. ఇజ్రాయల్ కూడా హమాస్ ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా యుద్ధంచేస్తోంది. ఈ యుద్ధాన్ని కూడా ఆపేందుకు ట్రంప్ ప్రయత్నించలేదు. భారత్ -పాక మధ్య అసలు యుద్ధమే మొదలు కాలేదు. కేవలం కాల్పులు మాత్రమే సాగుతున్నాయి. భారత్‌పై ఉగ్రదాడి నేపథ్యంలో ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. వందమంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. అందులో భారత్ కోరుతున్న ఉగ్రవాదులు కూడా ఉన్నారు. కానీ ఎక్కడా జనావాసలు లక్ష్యంగా దాడులకు దిగలేదు. కానీ దీనికి ప్రతిగా పాకిస్థాన్ జనావాసాలు లక్ష్యంగా దాడులకు తెగబడింది. ఈ క్రమంలో భారత్ పాక్ ఎయిర్ బేస్‌లు మొదలు అనేక చోట్ల దాడులు చేయడంతో పాటు, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టింది. కేవలం ప్రతిదాడులకు మాత్రమే భారత్ దిగింది. ఇక్కడ యుద్ధం అన్నదే లేదు. మరి డోనాల్డ్ ట్రంప్ ఇరు దేశాల్లో జోక్యం చేసుకుని యుద్ధ నివారణకు చర్యలు తీసుకున్నానని ఎలా చెబుతారు. పాక్ ఉగ్రవాదంలో అమెరికా కూడా నష్టపోయింది. ఈ తరుణంలో పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇప్పించాల్సిన అవసరం ఏముందు. ట్రంప్‌కు ఎందుకు ఇక్కడ జోక్యం చేసుకోవాలని అనిపించిందన్నది ముందుముందు తేలనుంది. ఇకపోతే కాశ్మీర్ గురించి, భారత్ గురించి మాట్లాడే సమయంలో చరిత్ర కూడా తెలియకుండా ట్రంప్ అతితెలివితో వ్యవహరించారు. కాశ్మీర్ సమస్యల వెయ్యేళ్ల నుంచి ఉందని అంటూ తన డొల్లతనాన్ని బయటపెట్టుకున్నారు. నిజానికి కాశ్మీర్ సమస్య పరిష్కరించాలని భారత్ ఏనాడూ ఎవ్వరినీ కోరలేదు. భారత్- పాకిస్తాన్‌తో తమ వాణిజ్యాన్ని మరింత పెంచుకుంటామని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ చెప్పడంలోనే ఈ తతంగం ఉందని అర్థం చేసుకోవచ్చు. తమ జోక్యంతోనే ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ సాధించామంటూ గొప్పలు చెప్పుకున్న ట్రంప్..అమెరికా అసలు లక్ష్యమేంటో ఆదివారం మరో ప్రకటన ద్వారా వెల్లడించారు. వెయ్యేళ్ల కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తాము మధ్యవర్తిత్వం వహిస్తామని చెప్పారు. ఓ దేశ అధ్యక్షుడు మరో దేశ సమస్య గురించి తెలియక పోవడం దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. అదే సమయంలో భారత్, పాక్ దేశాలతో వాణిజ్య అవకాశాలను గణనీయం గా పెంచుకుంటామని అసలు విషయాన్ని నిస్సిగ్గుగా అదే ప్రకటనలో వెల్లడించారు. కేవలం తన వాణిజ్య అవసరాల కోసం పాక్, భారత్‌లను వాడుకుంటానని చెప్పినందున మనం ట్రంప్ వ్యయహారశైలి పైనా అప్రమత్తంగా ఉండాల్సిందే. మధ్యవర్తిత్వం పేరిట జోక్యాన్ని పెంచుకొని అనేక దేశాల మధ్య ఆరని చిచ్చులా ఘర్షణలు రాజేసిన అమెరికా ఇప్పుడు భారత్, పాక్ విషయంలోనూ అదే ప్రయత్నం చేస్తోందని గుర్తించాలి. ట్రంప్ తాజా పోస్టుపై భారత్ ప్రభుత్వం, అమెరికా విదేశాంగ శాఖ కూడా స్పందించలేదు. అయితే 'వెయ్యి సంవత్సరాల' భారత్-పాకిస్తాన్ వివాదం గురించి ట్రంప్ తప్పుగా ప్రస్తావించడం ఇదే మొదటిసారి కాదు. 2019లో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం వహించడానికి సహాయం చేయమని ప్రధాని మోడీ అభ్యర్థించారని ట్రంప్ తెలిపారు. అయితే అప్పట్లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో దీన్ని ఖండించింది. ఇలాంటి వ్యక్తి అమెరికాకు మరోమారు అధ్యక్షుడు అయ్యాక ఇటీవల అనేక గందరగోళ చర్యలు తీసుకున్నారు. దీంతో అమెరికాలో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు చేశారు.

ట్రంప్ తీరును దుయ్యబట్టారు. ఈ క్రమంలో మనం మన జాగ్రత్తల్లో ఉండాల్సిందే. ట్రంప్ చెప్పాడని పాక్‌ను నమ్మితే ప్రమాదమని గుర్తించాల.ఇ పహల్గాంలో భారత మహిళల సిందూరాన్ని నేలరాల్చిన పాక్ ముష్కరుల స్థావరాలపై భారత సైనిక, వైమానిక, రక్షణ దళాలు క్షిపణులతో అగ్నివర్షం కురిపించాయి. ఉగ్రవాదంపై ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట జరిపిన మహోగ్ర దాడిలో పాకిస్థాన్‌గడ్డపై ఇష్టారాజ్యంగా నడుపుతున్న ఉగ్రవాద శిక్షణా స్థావరాలు సమూలంగా ధ్వంసం అయ్యాయి. లక్ష్యాలను ఛేదించడంలో,శత్రుస్థావరాలను నేలమట్టం చేయడంలో మన సైనిక దళాల పాటవానికి 'సిందూర్' నిలువుటద్దంగా నిలిచింది. ఒకేసారి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై గురిపెట్టి గట్టిగా చావుదెబ్బ కొట్టడంతో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఇలా గత నాలుగైదు రోజులుగా మన దళాలు చేసిన దాడులతో పాక్ దిమ్మతిరిగి పోయింది. మన సత్తా ఏమిటో తెలిసింది. అలాగే చైనా, అమెరికా ఆయుధాలు ఎలా పేలిపోయాయో చూశాం. ఎఫ్-16లను కూడా మన వాయుసేన కుప్పకూల్చింది.భారత రక్షణ దళాలు మొత్తం తొమ్మిది లక్ష్యాలను ఎంచుకోగా అందులో ఐదు పాక్ భూభాగంలో, మిగిలిన నాలుగు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్నాయి. ఉగ్రదాడులకు పథకాలు వేసే, ఆ దాడులను నిర్దేశించే ప్రదేశాలే లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించినట్టు రక్షణశాఖ వెల్లడించడం విశేషం. అక్కడి ప్రజలకు, ఆస్తులకు నష్టం జరగకుండా మన సైన్యం మానవత్వాన్ని చాటిచెప్పింది. మన లక్ష్యం ఉగ్రవాద మూకల రహస్య స్థావరాలను ధ్వంసం చేయడం మాత్రమే అని ప్రపంచానికి చాటాం. అందుకే భారత వైమానిక దళం ప్రధానంగా లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ సంస్థల స్థావరాలను లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించింది. తమ వాళ్లు 14 మంది భారత్ దాడుల్లో మరణించినట్టు- జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ ప్రకటించడం గమనార్హం. తన భూ భాగాన్ని భారత వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలకు సురక్షిత స్థావరంగా మార్చిన పాక్ భారత్‌పై దాడిచేయబోయి దెబ్బతిన్నది. దీంతో దిక్కుతోచక అమెరికా కాళ్లు పట్టుకుంది. ఇదే అదనుగా ట్రంప్ వేలు పెట్టాడు. ట్రంపం తీరు స్వదేశంలోనే వివాదాస్పందగా ఉంది. ఈ క్రమంలో అతడి సూచనలు పాటించాల్సిన అసవరం లేదు. పాక్‌ను అంతకన్నా నమ్మాల్సిన అవసరం కూడా లేదు.

## నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

మొదటిపేజీ తరువాయి..

మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పాలిసెట్ పరీక్ష జరుగుతుందని, విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి ఒక గంట ముందుగానే అంటే ఉదయం 10 గంటలకే అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.పరీక్ష ప్రారంభం అయిన తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షా కేంద్రంల్లోకి అనుమతించమని స్పష్టం చేశారు. పాలిసెట్‌కు హాజరయ్యే విద్యార్థులలో హాల్ టికెట్‌పై ఫోటో ప్రింట్ కానివారు ఒక పాస్‌పోర్టు సైజు ఫోటో, ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులు తమ వెంట పెన్సిల్, ఏరైజర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తప్పక తీసుకొని రావాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ కానీ, ఏ ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులు కానీ అనుమతించబడవని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ డిప్లొమా చేయాలనుకునే వారు గణితం 60 మార్కులు, భౌతిక శాస్త్రం 30 మార్కులు, రసాయన శాస్త్రం 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుందని, వ్యవసాయం, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా చేయాలనుకునే వారు అదనంగా జీవశాస్త్రంలో మరో 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటు-ందని తెలిపారు. ఆన్సర్ షీట్ లోని రెండు వైపుల వివరాలను పూర్తి చేసి సంతకం చేయవలసి ఉంటుంది. ఇక పరీక్ష కేంద్రాన్ని గుర్తించడానికి విద్యార్థులు ఈ సూచనలను అనుసరించాలి. అందులో మొదటగా ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ల ద్వారా గూగుల్ ప్లే స్టోర్ నుండి యాప్ ను డౌన్లోడ్ అండ్ ఇన్‌స్టాల్ చేసి, పరీక్షా కేంద్రం లోకేషన్, సెంటర్ తెలుసుకోవచ్చని అన్నారు.

## నలుగురు సమాచార కమిషనర్ల నియామకం

మొదటిపేజీ తరువాయి..

నియమించింది. వీరిలో ఖమ్మం జిల్లాకు చెందిన పీవీ శ్రీనివాస్‌రావు సీనియర్ జర్నలిస్టు కాగా.. యదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన అయోధ్యరెడ్డి సీఎం సీపీఆర్వోగా ఉన్నారు. మైనార్టీ కోటాలో పర్వీన్ మొహిసిని ప్రభుత్వం ఎంపిక చేసింది. మే 5న ఆర్టీఐ చీఫ్ కమిషనర్ గా చంద్రశేఖర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. 1991 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి అయిన చంద్రశేఖర్‌రెడ్డి ఏప్రిల్ 30 వరకు పీసీసీఎఫ్‌గా, అంతకుముందు సీఎంవో సెక్రటరీగా పనిచేశారు. చంద్రశేఖర్ రెడ్డి స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం బోరెగాన్ గ్రామం. గత రెండేండ్లుగా సమాచార కమిషన్‌లో కీలక పోస్టులు ఖాళీగా ఉండటంతో దాదాపు 10,688 ఆర్టీఐ అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయి.

# సాగర్ తీరాన అందాల భామలు



మొదటిపేజీ తరువాయి..

జ్యోతులు వెలిగించి ధ్యానం లో పాల్గొన్నారు.
మహాస్థూపం వద్ద ప్రపంచ సుందరీమణులకు లంబాడా కళాకారులు లంబాడా నృత్యంతో ఘన స్వాగతం పలికారు. బుద్ధవనం ప్రాముఖ్యత,బుద్ధుడి జననం నుండి నిర్యాణం వరకు జరిగిన సంఘటనలు ఆర్కియాలజిస్ట్ శివనాగిరెడ్డి వివరించారు. అనంతరం జాతకవనంలో బుద్ధ చరితం పై కళాకారులు నృత్య ప్రదర్శన ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్ పి శరత్ చంద్ర పవార్, ఎం ఎల్ ఏ లు కుందూరు జయవీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, బాలునాయక్, ఎం ఎల్ సి శంకర్ నాయక్ తదితరులు మాట్లాడుతూ బుద్ధవనం, నాగార్జున సాగర్ ప్రాముఖ్యతను, తెలంగాణ గొప్పతనాన్ని వివరించారు. ఐ ఏ ఎస్ అధికారి లక్ష్మి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఏ ఎస్ పి లు రమేష్, మౌనిక, ఆర్ డి వోలు,జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# తెలంగాణ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

మొదటిపేజీ తరువాయి..

కవిత విమర్శించారు. టీజీఐఐసీలో 1.75 లక్షల ఎకరాలను కేసీఆర్ అందుబాటులో ఉంచారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ భూమిని కుదువపెట్టాలని కుట్ర చేస్తోందని విమర్శించారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో ఇచ్చారని ఆరోపించారు. అన్ని భూములను స్టాక్ ఎక్ఛేంజ్‌లో కుదువపెట్టేలా జీవో తీసుకొచ్చారన్నారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారిస్తే ఎందుకు దాచారో సీఎం జవాబివ్వాలని డిమాండ్ చేశారు. స్టాక్ ఎక్ఛేంజ్‌లో పెట్టాక 1.75 లక్షల ఎకరాలకు ఎవరిది బాధ్యతని ప్రశ్నించారు. నిపుణుల సిఫార్సు లేకుండా చేస్తే జీవోను ఉపసంహరించుకోవాలి. భూములు కుదువ పెట్టి.. వచ్చిన డబ్బు పక్కదారి పట్టించడమే ఈ ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని మండిపడ్డారు. లక్షా 75వేల ఎకరాలను తాకట్టు- పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని, తన వద్ద నిర్దిష్టమైన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. కంపెనీ హోదాను మార్చడం ద్వారా మరిన్ని వేల కోట్ల రుణం పొందాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్చేంజిలో కుదువపెట్టే కుట్ర జరుగుతోందని, పెద్ద మొత్తంలో అప్పులు తీసుకోడానికి టీ-జీఐఐసీ ద్వారా ద్వారాలు తెరిచారని కవిత అన్నారు. కంపెనీ హోదా మార్పు విషయాన్ని ప్రజలకు చెప్పకుండా ఎందుకు దాచిపెట్టారని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్చేంజ్‌లో తాకట్టు- పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. స్టాక్ ఎక్చేంజ్‌లో నష్టం జరిగితే తెలంగాణలో జమా చేసుకున్న భూముల భవితవ్యం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీస ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు.

# తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

మొదటిపేజీ తరువాయి..



రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టు-బడుల ఆకర్షణలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

# ఖబర్దార్ పాక్..



పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ప్రకటించారు. గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం చూసింది. భారత రక్షణ దళాలు చూసిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరి అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందు కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడితో దేశమంతా నివ్వెరపోయింది. ఉగ్రవాద దాడులపై ప్రతి హృదయం జ్వలించింది. పౌరులు, పార్టీలు అన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి. భారతీయ మహిళల నుదిటిపై సిందూరం తుడిచేసే వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే ఆపరేషన్ సిందూర్. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిసైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహావల్‌పూర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిసైళ్లను ధ్వంసం చేశాం. పాకిస్థాన్ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ తీసుకొచ్చింది. భారత్ చర్యలకు బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణకు ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారని అన్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాళ్ల బేరానికి వచ్చారని అన్నారు.

రెండున్నర దశాబ్దాలుగా పాక్‌లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను ఒక్క దెబ్బతో భారత్ తుడిచిపెట్టింది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రతండాలను తుదముట్టించింది. భారత్ దెబ్బకు పాక్ నిరాశనిస్పృహల్లో కూరుకుపోయింది. అచేతనావస్థకు చేరుకుంది. దాడులతో ఏటూ పాలుపోని పాక్.. భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ నుంచి ప్రయోగించిన డ్రోన్లు, మిస్సైళ్లను భారత్ క్షిపణి రక్షణ వ్యవస్థ సరిహద్దులు దాటకుండానే కూల్చేసింది. పాక్ రక్షణ వ్యవస్థలను భారత క్షిపణులు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ గర్వంగా చెప్పుకునే మిస్సైళ్లు, రక్షణ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత్ మిస్సైళ్లు విధ్వంసం సృష్టించాయి. పాక్ యుద్ధ విమానాలు గాలిలోకి తిరగలేని స్థితిని భారత్ కల్పించింది. ఇందులో భారత స్వయం సమృద్ధికి సంబంధించిన టెక్నాలజీ కూడా ఉందన్నారు. ప్రపంచానికి తాము ఇదే చెప్పదల్చుకున్నామని అన్నారు. ఇకముందు టెర్రరిజంతో బ్లాకమెయిల్ చేస్తే ఊరుకునేది లేదన్నారు. పాక్ కూడా టెర్రిజానన్ని పక్కన పెట్టకుంటే అదే ఓనాడు ఆదేశాన్ని కబళిస్తుందని కూడా హెచ్చరించారు. ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా భారత్ దళాలు చావు దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ ÷-టస్రైక్స్‌, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విస్పష్టంగా చెప్పాయి. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయి. పాకిస్థాన్ అణు బ్లాక్‌మెయిలింగ్ ఇక సహించేది లేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే, భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుందని ప్రధాని మోదీ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు గట్టిగా హెచ్చరికలు పంపారు. ఇకపోతే భవిష్యత్‌లో పాక్‌తో టెర్రిరిజం, పివోకేలపైపే చర్చలు సాగుతాయన్నారు. అలాగే రక్తం, నీళ్లు ఒకేచోట ప్రవహించవన్నారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలసి సాగలేవన్నారు. భారత ప్రజల రక్షణ విషయంలో రాజీలేదన్నారు. ఈరోజు బుద్ద పూర్ణిమ అంటూ..శాంతితో పాటు శక్తి కూడా కలసి ఉంటుందన్నారు. ఈ యుగం ఉగ్రవాదానికి చోటు లేదన్నారు. అలాగే యుద్దాలకు కూడా వర్తించదన్నారు. శాంతిని భారత్ ఎప్పుడూ కోరుకుంటుందని, అలాగని చేతులు ముడుచుకుని కూర్చోదన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో బలగాలు ఎంతో ధైర్యాన్ని ప్రదర్శించాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మన సైన్యం చూపిన తెగువకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి, శాస్త్రవేత్తలకు సెల్యూట్ చేస్తున్నట్లు- ప్రధాని మోదీ ప్రకటించారు. అమాయక పౌరులను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశం వీరత్వాన్ని చాటుకుందన్నారు. మన మహిళల సిందూరాన్ని దూరం చేస్తే.. ఏమవుతుందో చూపించామని చెప్పారు. ఉగ్రవాదులపై దాడులకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని గుర్తు చేశారు. సైన్యం చేసిన దాడికి పాకిస్థాన్ సైతం నివ్వెర పోయిందన్నారు. పాకిస్థాన్ నిఘా, సాంకేతికత భారత్ ముందు తేలిపోయిందని పేర్కొన్నారు. ఉగ్రవాదులను నియంత్రించాల్సిన పాక్ మనపై ఎదురు దాడి చేసిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ మన స్కూల్స్, ఆస్పత్రులు, గురుద్వారాలను టార్గెట్ చేసిందని వివరించారు. పాకిస్థాన్ డ్రోన్లు, మిస్సైల్స్ కూల్చివేశామని ప్రధాని మోదీ తెలిపారు. పాక్ మిస్సైల్స్ భారత్‌లోకి రాలేకపోయాయన్నారు. మనం మాత్రం పాకిస్థాన్ గుండెల్లో బాంబులు పేల్చామని చెప్పారు. పాకిస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌లను సైతం ధ్వంసం చేశామన్నారు. మన దెబ్బకు పాకిస్థాన్ విలవిలలాడిపోయిందని ప్రధాని మోదీ గర్వంగా చెప్పారు. భారత్‌ను ఎదుర్కో లేక ప్రపంచ దేశాల సాయాన్ని పాకిస్థాన్ కోరిందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేశారు.

పాకిస్థాన్ చర్యలను బట్టే మన చర్యలు ఉంటాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడ్డా తిప్పికొడతామన్నారు. పాక్ అణు బ్లాక్ మెయిలింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని తెలిపారు. త్రివిధ దళాలు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాదం అంతానికి అన్నిరకాల వ్యూహాలతో సిద్ధంగా ఉన్నామని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. పాక్ తోక జాడిస్తే తీవ్ర పరిణామాలు తప్పవంటూ ఆ దేశాన్నిహెచ్చరించారు. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం

మొదటిపేజీ తరువాయి..

దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టామన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఏర్పాటు- చేసిన విలేకర్ల సమావేశంలో పలువురు ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆ క్రమంలో ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ మాట్లాడుతూ.. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశామని ఆయన పేర్కొన్నారు. దాయాది దేశంలో జరిగిన నష్టానికి పాకిస్థాన్ ఆర్మీదే బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థతో పాక్ క్షిపణులు, డ్రోన్లను తిప్పికొట్టామని చెప్పారు. చైనా తయారు చేసిన పీఎల్ 15 క్షిపణిని నేలకూల్చామన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో స్వదేశీ తయారీ ఆకాశ్‌ను సమర్థంగా వినియోగించామని ఎ.కె.భార్తీ వెల్లడించారు. మన కౌంటర్ సిస్టం టర్కీ డ్రోన్లనే కాదు.. దేనినైనా పడగొట్టగలమన్నారు. దేశీయ పరిజ్ఞానం గొప్పగా ఉందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైన్యం పాకిస్థాన్‌లోని కిరానా హిల్స్‌ను లక్ష్యంగా చేసుకోలేదని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు. పాకిస్థాన్‌లోని అణుస్థావరాన్ని భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని తోసిపుచ్చారు. ఆపరేషన్ సిందూర్‌పై త్రివిధ దళాల అధికారులు నిర్వహించిన సమావేశంలో ఈ అసత్య ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ తన అణ్వాయుధాలను కిరానా హిల్స్ వద్ద నిల్వ చేస్తుందని చెప్పినందుకు థ్యాంక్స్. అక్కడ ఏమైనా ఉండనీ.. మేం మాత్రం ఆ హిల్స్‌ను టార్గెట్ చేయలేదు. మేం లక్ష్యంగా చేసుకున్నామని చెప్పిన జాబితాలో అది లేదని ఎయిర్ చీఫ్ మార్షల్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ అణు స్థావరంపై దాడి గురించి అనేక వార్తలు చక్కర్లు కొట్టాయి. అణ్వాయుధాలను నిల్వచేసి ఉండొచ్చని చెప్తున్న హిల్స్.. సర్గోధా వైమానిక స్థావరానికి దగ్గర ఉన్నాయని వాటి సారాంశం. ఆ వైమానిక స్థావరాన్ని భారత్ టార్గెట్ చేసినట్లు- మన సైన్యం ధ్రువీకరించగానే ఆ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి. పాక్‌లో ఇటీవల సంభవించిన భూకంపాలకు.. అణు నిల్వలు ఉంచిన ప్రదేశాన్ని ఢీకొట్టడానికి ముడిపెట్టిన సిద్ధాంతాలు చక్కర్లు కొట్టాయి. వీటన్నింటికి తాజాగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఏకే భారతి చెక్ పెట్టారు. పాకిస్థాన్ సేనలు ఉగ్రవాదులకు అండగా నిలిచాయని, ఈ పోరాటాన్ని తమ పోరాటంగా మలచుకున్నాయని పేర్కొన్నారు. దీంతో భారత సైన్యం దీటుగా జవాబు ఇచ్చిందని చెప్పారు. పాకిస్థాన్ సైన్యానికి ఏదైనా నష్టం వాటిల్లితే దానికి వారే బాధ్యులని స్పష్టం చేశారు. పాకిస్థాన్ దాడుల సమయంలో భారత గగనతల రక్షణ వ్యవస్థలు శత్రుదుర్భేద్యంగా నిలిచాయని, దాయాది ఆటలు సాగనివ్వలేదన్నారు. అనంతరం పాక్‌లోని నూర్‌ఖాన్, రహీమ్‌యార్‌ఖాన్ ఎయిర్‌బేస్‌లపై దాడి దృశ్యాలను ప్రదర్శించారు. జైష్, లష్కరే నేతల పేర్లతో గందరగోళం సృష్టించేందుకు పాక్ ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. తమ పోరాటం ఉగ్రవాదులతోనే కానీ.. పాకిస్థాన్‌తో కాదని ఆయన తేల్చి చెప్పారు. అయితే ఉగ్రవాదులు కొన్నాళ్లుగా తమ వ్యూహాలను మార్చుకుంటున్నారన్నారు. ఈ యుద్ధంలో ఏయే ఆయుధాలు ఉయోగించామో వెల్లడించలేమని ఆయన పేర్కొన్నారు. ఇదోక వినూత్నమైన యుద్ధమన్నారు. గతంలోలాగా ఉండదన్నారు. సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరిగిపోయిందని చెప్పారు.

తమ పోరాటం తీవ్రవాదుల మౌలిక సదుపాయాలపై దాడులు చేయడంపై మాత్రమేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఆర్మీ మద్దతుగా నిలబడుతోందని గుర్తు చేశారు. సరిహద్దుల వద్ద భారత వాయిసేన.. తన ఆయుధ సంపత్తితో ఎదుర్కుందని వివరించారు. ఉగ్రవాదులకు అండగా నిలిచినందుకు.. భారత వాయుసేన ఆగ్రహాన్ని పాకిస్థాన్ చవి చూడాల్సి వచ్చిందన్నారు. దేశీయంగా తయారైన గగనతల రక్షణ వ్యవస్థ పాకిస్తాన్ పంపిన డ్రోన్లను కూల్చి వేసిందని చెప్పారు. శత్రు దేశానికి సంబంధించిన దాడులు అడ్డుకోవడంలో భారత వాయిసేన సమర్థవంతంగా వ్యవహరించిందని ఆయన స్పష్టం చేశారు. పాకిస్తాన్ ప్రయోగించిన దీర్ఘ శ్రేణి క్షిపణులకు సంబంధించిన కూల్చివేసిన శకలాలను తాము దేశ ప్రజలకు చూపిస్తున్నాన్నారు. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ మాట్లాడుతూ.. అమాయక ప్రజలపై పాక్ దాడులకు తెగబడిందని మండిపడ్డారు. పహల్గామ్‌లో అమాయక పర్యాటకులను చంపారని ఆయన గుర్తు చేశారు. అయితే తాము ముందే ఎయిర్ డిఫెన్స్ సిస్టం సిద్ధం చేశామన్నారు. మన ఎయిర్ డిఫెన్స్ బలమైన గోడలా నిలిచిందని చెప్పారు. బహుళ ఆయుధ వ్యవస్థను అధిగమించే శక్తి పాక్‌కు లేదన్నారు. పహల్గామ్ పాపానికి మూల్యం చెల్లించారంటూ పాకిస్థాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైనిక స్థావరాలపై దాడి చేయడం అసాధ్యమని లెఫ్టినెంట్ గవర్నర్ రాజీవ్ వెల్లడించారు.

## ఉద్రిక్తతలు తగ్గడంతో మార్కెట్ల సానుకూల ధోరణి

మొదటిపేజీ తరువాయి..

24,830.75 వద్ద స్థిరపడింది. ఈ భారీ లాభాలు దేశీయ, విదేశీ ఇన్వెస్టర్లలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ నేపథ్యంలో మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో మదుపర్లకు దాదాపు 16 లక్షల కోట్ల రూపాయల లాభాలు వచ్చాయి. ఈ అసాధారణ ర్యాలీకి ప్రధాన కారణం భారత్-పాకిస్తాన్ మధ్య సీజ్‌ఫైర్ ఒప్పందం కుదరడమేనని ఆవిస్తున్నారు. వారాంతంలో కుదిరిన ఈ ఒప్పందం తర్వాత, భౌగోళిక రాజకీయ ఒత్తిడి తగ్గడంతో ఇన్వెస్టర్లలో ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. ఈ సానుకూల వాతావరణం మార్కెట్‌లో బుల్లిష్ సెంటిమెంట్‌ను పెంచేలా చేసింది. అదనంగా, అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఒత్తిడి తగ్గడం, భారత్-అమెరికా మధ్య సంభావ్య వాణిజ్య ఒప్పందాల గురించిన ఊహాగానాలు మార్కెట్‌ను మరింత ఉత్తేజపరిచాయి. ఈ రోజు లాభాల్లో ప్రధానంగా బ్యాంకింగ్, ఐటీ, ఎనర్జీ, ఆటోమొబైల్ సెక్టర్లు ప్రముఖంగా రాణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ 6.2శాతం పెరిగి సెన్సెక్స్ ర్యాలీకి సపోర్ట్ చేసింది. దీంతోపాటు- ఐఉఎఈ బ్యాంక్, ఒఈఒఈఒ బ్యాంక్, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్ వంటి హెవీవెయిట్ స్టాక్స్ 4 నుంచి 5 శాతం లాభాలను నమోదు చేశాయి. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 3.8??? పెరిగి 55,200 స్థాయిని తాకింది, ఇది బ్యాంకింగ్ సెక్టార్‌లో బలమైన రికవరీని సూచిస్తుందని చెప్పవచ్చు. ఇదే సమయంలో పీఎస్‌యూ బ్యాంకులు కూడా రాణించాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ వంటి స్టాక్స్ 5-7శాతం లాభాలతో మెరిశాయి. టూరిజం, హాస్పిటాలిటీ- స్టాక్స్ సీజ్‌ఫైర్ వార్తలతో 4-6 శాతంపెరిగాయి. ఈ ఒప్పందం ఉత్తర భారతదేశంలో పర్యాటక రంగాన్ని పునరుద్ధరిస్తుందని ఆశాభావం వ్యక్తమైంది. ఈ విషయం తెలిసిన విదేశీ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు ఈ రోజు 3,500 కోట్ల రూపాయల నికర కొనుగోళ్లను నమోదు చేశారు. ఇదే సమయంలో డొమెస్టిక్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు (ఉఒఒలు) కూడా 2,800 కోట్ల రూపాయల విలువైన షేర్లను కొన్నారు. ఇది మార్కెట్‌లో బలమైన డిమాండ్‌ను సూచిస్తుంది. కొన్ని కంపెనీలు తమ త్రైమాసిక ఫలితాలతో మార్కెట్‌ను ఆకర్షించాయి. బజాజ్ ఎలక్ట్రికల్స్ తమ నికర లాభం 59.05 కోట్ల రూపాయలకు చేరింది ఈ క్రమంలో రాబోయే త్రైమాసిక ఫలితాలు, ఇఒ వడ్డీ రేట్ల నిర్ణయాలు మార్కెట్ దిశను నిర్ణయించే కీలక అంశాలుగా మారనున్నాయి.

## ద్రోణి ప్రభావంతో తెలంగాణలో వానలు

మొదటిపేజీ తరువాయి..

కురుస్తాయని హెచ్చరించింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగులు వీస్తాయని.. పిడుగులతో కూడిన వానపడే అవకాశం ఉందంటూ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది వాతావరణశాఖ. అలాగే నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురుస్తాయని తెలిపింది. ఇక బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో భారీ ఈదురుగాలులు వీస్తాయని ఐఎండీ హైదరాబాద్ హెచ్చరించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు- హైదరాబాద్, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే, పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదవుతుందని హెచ్చరించింది.

## జూన్ నెలాఖరుకు ఎంసెట్ కౌన్సిలింగ్

మొదటిపేజీ తరువాయి..

వెళ్లిపోతారు. ఈక్రమంలో జూన్ నెలాఖరులో లేదా జులై మొదటి వారంలో ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభించి... ఆగస్టు మొదటి వారంలో ఇంజినీరింగ్ తరగతులను ప్రారంభించనున్నారు. ప్రముఖ కళాశాలల్లో యాజమాన్య కోటా సీట్లపై గత నెల రోజుల నుంచే విద్యార్థుల తల్లిదండ్రులు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం ఎప్‌సెట్ ఫలితాలు వెల్లడి కావడంతో... తమ ర్యాంకుకు తాము కోరుకున్న కళాశాలల్లో కన్వీనర్ కోటా సీటు- రాదని భావించేవారు... యాజమాన్య కోటా సీట్ల కోసం పోటీ- పడే అవకాశం ఉందని తెలుస్తోంది.



# ఎమ్మెల్యే బొజ్జు పటేల్ శ్రమదానంలో పరిసరాలను శుభ్రం చేసిన వేళ

**– హరిత రిసార్ట్ నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు పాదయాత్ర – కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులతో యోగా చేసిన ఎమ్మెల్యే**







**ఖానాపూర్ మే 12 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ నియోజకవర్గంలోని జన్నారం మండల కేంద్రంలో హరిత రిసార్ట్ ప్రాంతంలో సోమవారం ఉదయం పారిశుద్ధ కార్మికుడిలా ప్రతినిధులతో కలిసి పరిసరాలను శుభ్రం చేసారు అంతేకాకుండా జన్నారంమండల కేంద్రంలో ఒక శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రముఖులతో కలిసి యోగా చేసి యోగ మాస్టర్ అయ్యారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పాటు పడాలని,నిత్యం పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎం ఎల్ ఎ వెడ్మ బొజ్జు పటేల్ ఏఐసీసీ జాతీయ ట్రైనింగ్ కన్వీనర్ రాహుల్, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ లు అన్నారు ప్రభుత్వ ఆసుపత్రి వరకు పాదయాత్ర నిర్వహించారు.జై బాపు, జైబాపు,జై సంవిధాన్ నినాదాలతో హోరెత్తించారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని శ్రమదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ట్రైకార్ చైర్మన్, ఏఐసీసీ జాతీయ ట్రైనింగ్ కన్వీనర్లు మాట్లాడుతూ.నిత్యం పరిసరాల చుట్టూ శుభ్రత పాటించాలన్నారు. రోగాల బారిన పడకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మహాత్మా గాంధీ,రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ కలలు కన్న భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు రాజ్యాంగమే మనకు రక్షణ కవచమని,రాజ్యాంగ రక్షణకై ప్రతి ఒక్కరూ పాటు పడాలన్నారు. బీజేపీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతి, నియోజకవర్గ ఇంచార్జీలు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో మూగ జీవి ఎద్దు మృతి



**బజార్ హత్నూర్, ప్రజా జ్యోతి మే 12 :** బజార్ హత్నూర్ గ్రామంలో ఆదివారం సాయంత్రం, రాత్రి గాలివాన కురిసినధి. ఆ సమయంలో పంట పొలంలో ఒక విద్యుత్ స్తంభం విరిగి నేలకొరిగింధి. విద్యుత్ వైర్లు కింద పడ్డవి. బజార్ హత్నూర్ గ్రామ రైతు బత్తిని బాలాజీకి చెందిన ఒక మూగ జీవి (ఎద్దు )పశుగ్రాసానికి వెళ్లి విద్యుత్ ఘాతంతో మృతి చెందింది.ఎద్దు విలువ సుమారు రూపాయలు 50వేలు ఉంటుందని స్థానికుల అంచనా. నష్ట పోయిన రైతుకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించాలని రైతుతో పాటు పలువురు డిమాండ్ చేశారు.



# పలు గ్రామాల్లో ఐకెపిచె వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**ప్రారంభించిన మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ పడగల భూమన్న అబ్దుల్ మజీద్**




**ఖానాపూర్ మే 12 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్లు పడిగల భూమన్న అబ్దుల్ మాజిద్‌లు సోమవారం ఉదయం ప్రారం భించారు. ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్, మేడంపల్లి బాదనకుర్తి గ్రామపంచాయతీ పరిధిలలో వడ్ల కాంటాలు ఏర్పాటు చేసిన సందర్భంగా మాట్లాడుతూ రైతులు మధ్య దళారీల జోలికి పోకుండా నేరుగా వరి ధాన్యం కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ము కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోనికేని దయానంద్, మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ లు రాజుర సత్యం, అంకం రాజేందర్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మేడంపల్లి మాజీ సర్పంచ్ రాజు నాయక్, పాక్స్ డైరెక్టర్ గాజుల గంగన్న,జిల్లా నాయకులు ఆకుల వెంక గౌడ్, యూసఫ్ ఖాన్, తోట సత్యం,జంగిలి శంకర్, మైనార్టీ సెల్ మండల పట్టణ అధ్యక్షులు సలీం ఖాన్, శౌకత్ పాషా, మస్కాపూర్ గ్రామ అధ్యక్షులు అడవాల శంకర్ , బాదనకుర్తి గ్రామ అధ్యక్షులు సజ్జు, సుర్జాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ నాయకులు మాసుల లక్ష్మీరాజ్యం మదిరే సత్యనారాయణ, గుడాల రాజన్న, శేషాద్రి, వాసే ఖాన్, రియాజ్, డి గంగారెడ్డి,జియావుద్దీన్, శ్రీహరి, ఐకేపీ ఏపీఎం బొజరాం, బిక్కు సింగ్ తదితరులు పాల్గొన్నారు ధాన్యం కేంద్రాలకు వచ్చే రైతులకు అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఐకెపి సిబ్బంది చూడాలని మార్కెట్ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్ అన్నారు.

# వెయ్యి పనికి రాని మాటల కంటే మనల్ని శాంతియుతంగా మార్చే ఒక్క మంచి మాట మేలు

**– సత్యాన్వేషణ వైపు నడిపించిన మహా వ్యక్తి గౌతమ బుద్ధుడు**


**– బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి – నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్**






**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 12 (ప్రజాజ్యోతి) :** వెయ్యి పనికి రాని మాటల కంటే.మనల్ని శాంతియుతంగా మార్చే ఒక్క మంచి మాట మేలు.అనే సూక్తి తో అనేక మంది వ్యక్తులను సత్యాన్వేషణ కోసం తయారుచేసిన వ్యక్తి గౌతమ బుద్ధుడని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ లు పేర్కొన్నారు. సోమవారం బుద్ధ పౌర్ణమి సందర్భంగా నిర్మల్ పట్టణంలోని బుద్ధ విహార్ లో గౌతమ బుద్ధుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బౌద్ధ ఉపాసా ఉపాసకులకు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బి జె ఎల్ పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వైశాఖ పౌర్ణమి రోజున బుద్ధుని జయంతి వేడుకలను నిర్వహించుకోవడం సంతోషకర విషయంగా అభివర్ణించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వల్లనే మనం బుద్ధ ధర్మాన్ని,ఆయన సద్గుణాలను తెలుసుకున్నామని పేర్కొన్నారు. బుద్ధుని ధర్మాన్ని స్వీకరించడంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన గొప్ప వ్యక్తిగా అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రామ్నాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసేమ్మ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు కమల్ నయన్, అలివేలు మంగ గారు,పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి,బీజేపీ సీనియర్ నాయకులు,సత్యం చంద్ర కాంత్ ,తాజా మాజీ కౌన్సిలర్ ఏడిపెల్లి నరేందర్ ఆడేపు సుధాకర్ పొన్నం నారాయణ గౌడ్, కొండాజి శ్రావణ్,కందుల రవి, బట్టు లింభాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫోన్లు పోయిన దొంగలించబడ్డ సిఇ ఐఆర్లో రిజిస్టర్ చేసుకోవాలి




**– 52 మంది బాధితులకు మొబైలు అప్పగించినా**

**– ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 12 (ప్రజా జ్యోతి) :** సెల్ఫోన్ పోయిన దొంగలించబడ్డ ఆందోళన చెందకుండా సిఇఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల అన్నారు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో పోగొట్టుకున్న 52 సెల్ఫోన్లను బాధితులకు అప్పగించారు సెల్ఫోన్లో పోయిన వెంటనే సి ఈ ఐ ఆర్ లో వెబ్సైట్లో రిజిస్టర్ చేసుకోవాలని పోయిన సెల్ ఫోన్ లో పట్ల అశ్రద్ధ చేస్తే వ్యక్తిగత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు పోయిన సెల్ఫోన్లను రికవరీ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఇప్పటివరకు జిల్లాలో 1309 సెల్ ఫోను పట్టుకొని బాధితులకు అందజేశామన్నారు మొబైల్ ఫోన్లో రికవరీలో ప్రతిభ కనబరచిన ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ సమ్మయ్య సిఈఐఆర్ టీం కానిస్టేబుల్ రాజేశ్వర్ నరేందర్ ప్రత్యూష సూర్య వంశీ రామ్ పవన్ లను ఎస్పీజానకి షర్మిల అభినందించారు.

# ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి-కలెక్టర్ అభిలాష అభినవ్

**టెలిఫోన్, వాట్సాప్ ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరణ**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే12, (ప్రజాజ్యోతి) :** ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, భూ సమస్యలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు తదితర అంశాలపై ప్రజలు తమ వినతులను కలెక్టర్‌కు అందించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులో పరిష్కరించాలంటూ శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను శాఖల వారీగా క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కరిం చేలా చర్యలు తీసుకోవాలని, పరిష్కార వివరాలను రిమార్కుల విభాగంలో నమోదు చేయాలని సూచించారు. సమస్య పరిష్కారానికి సంబంధించిన సమాచారం దరఖాస్తుదారులకు తప్పనిసరిగా తెలియ జేయాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన టెలిఫోన్ ప్రజావాణిలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫోన్లను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. దూర ప్రాంతాల ప్రజలు 91005 77132 నంబరును సంప్రదించి వాట్సాప్ ద్వారా సమస్యలు పంపవచ్చునని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని, అభ్యంతరాలను స్వీకరించాలని తెలిపారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులను మండల స్థాయిలో త్వరితంగా పరిశీలించి బ్యాంకులకు పంపించాలని సూచిం చారు. జిల్లాలో అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ఉపాధి హామీ పనుల్లో త్రాగునీరు, టెంట్, ఓఆర్ఎస్ పొట్లాల అందుబాటును ఉంచాలన్నారు. ఇటీవల రుణాల మంజూరులో రాష్ట్రస్థాయిలో ఉత్తమ స్థానంలో నిలిచిన గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులకు, సిబ్బందికి కలెక్టర్, అదనపు కలెక్టర్లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సైనికునికి కన్నీటి వీడ్కోలు

- సైనికునికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే, పలు పార్టీ నాయకులు, అభిమానులు., యువకులు.
- చివరి సారి సీఆర్‌పిఎఫ్ సైనికునికి అశేష జనాల మధ్య అంత్యక్రియలు.
- సీఆర్ పీఎఫ్ జవాన్ అర్క మేఘనాథ్ అంత్య క్రియలకు హాజరై పాడే మోసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్.





**బజార్ హత్నూర్, ప్రజా జ్యోతి మే 12 :** బజార్ హత్నూర్ మండలంలోని జాతర్ల గ్రామానికి చెందిన అర్క మేఘనాథ్ సీఆర్ పీఎఫ్ జవాన్గా జార్ఖండ్ రాష్ట్రములో విధులు నిర్వహిస్తూ మూడు రోజులనాడు అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందాడు. ఆ విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సోమవారం రోజు జవాన్ స్వగ్రామం అయిన జాతర్లలో జరిగిన అంత్య క్రియల్లో పాల్గొని ఆయన భౌతిక కాయానికి పూలదండలు వేసి నివాళులు అర్పించి, పాడేను భుజాలపై మోసి వీడ్కోలు పలికారు.జవాను భౌతిక కాయం పై తిరంగా జెండా కప్పి ఉంచారు. జవాన్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబానికి దూరంగా వెళ్లి దేశ సేవ చేసే అవకాశం దొరకడం అదృష్టమని అనారోగ్యంతో జవాన్ మేఘనాథ్ చనిపోవడం బాధాకరమని ఆ దేవుడు మేఘనాథ్ ఆత్మకి శాంతిచేకూరింపజేయాలని కోరారు. మేఘనాథ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. గిరిజన శాఖ ద్వారా కుటుంబానికి న్యాయం జరుగునట్లు చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అంతకు ముందు ఉదయం పూట జవాన్ భౌతిక కాయం బజార్ హత్నూర్ పోలీస్ స్టేషన్ కు చేరుకోగానే బజార్ హత్నూర్ కు చెందిన యువకులు, రామనగర్, జాతర్ల, దేగామ,గిర్నూర్ కొలహరి జనాలు తిరంగా జెండాలు పట్టుకొని వచ్చి సైనికునికి సంఘీభావం తెలుపుతూ ర్యాలీ, శోభా యాత్ర చేపట్టారు.ఈ ర్యాలీ బజార్ హత్నూర్ నుంచి జాతర్ల వరకు కొనసాగింది.2007 లో అరక మేఘనాథ్ సీ ఆర్ పి ఎఫ్ లో చేరి 18 సంవత్సరాలనుండి విధులు నిర్వహిస్తున్న తరుణంలో జార్ఖండ్ రాష్ట్ర రాజధాని రాంచిలో కాలేయ సంబంధిత అనారోగ్యంతో బాధ పడుతూ మరణించారు. ఆయన వయస్సు 45 సంవత్సరాలు కాగా భార్య ముగ్గురు సంతానం ఉన్నారు. సీ ఆర్ పి ఎఫ్ ఆదిలాబాద్ కమాండెంట్, జవానులు, వెంట వచ్చి సైనిక వందనాలు, లాంచనాలతో అశేష జనాలు నడుమ అంత్యక్రియలు జాతర్ల లో జరిగాయి. వివిధ పార్టీల నాయకులు,ఐ టీ డి ఏ ఉట్నూర్ అధికారులు, సిబ్బంది,ప్రజలు హాజరై సైనికునికి చివరి సారి నివాళులు అర్పించి వందన సమర్పణలు చేశారు.

## దేగామాలో మిత్రుల మధ్య ఘర్షణ ఒకరు మృతి

- దేగామలో ఘర్షణ, ఒక యువకుడు మృతి..



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి మే 12 :** బజార్ హత్నూర్ మండలంలోని దేగామగ్రామానికి చెందిన మడిగే తరుణ్ (22)అనే యువకుడు సోమవారం రోజు ఉదయం ఇరువైపులా ఘర్షణ జరిగి మృతి చెందాడు.నలు గురు వ్యక్తులు మధ్య గొడవజరిగిందని,ఆ ఘర్షణ పడిన క్రమంలో తరుణ్ అనే వ్యక్తిని బలంగా దూరం నూకగా అతను దగ్గరలో గల గోడకు గుద్దుకొని బలమైన గాయం కాగా వెంటనే స్థానికులు అంబులెన్సు కు పిలిపించి ఆదిలాబాద్ రిమ్స్ కు తరలిస్తున్న క్రమంలో మృతి చెందాడని ప్రత్యేక్ష సాక్షులు తెలిపారు. ఆదివారం రాత్రి దేగామ వంతెన సమీపంలో చిన్న గొడవ జరిగి, మరుసటి%శీ% రోజు గొడవకు దారి తీసినట్లు సమాచారం.సంఘటన స్థలముకు బోథ్ సీ ఐ వెంకటేశ్వర రావ్, ఇచ్చోడ సీఐ భీమేష్,బజార్ హత్నూర్ ఎస్ ఐ కే. రాజ శేఖర్ రెడ్డి,పోలీసులు చేరికొని కేసు కు సంబందించిన వివరాలు సేకరించి విచారణ జరిపారు. ఈ క్రమంలో కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఘర్షణలు పడ్డ యువకులు ఉయిక వినోద్(25),ఉయిక రాజు (23),ఉయిక చందు (21)లను బజార్ హత్నూర్ పోలీసులు అదుపులోతీసుకొన్నారు.ఘర్షణలు పడ్డ వారంతా పాత దేగామ కు చెందిన వారేనని స్థానికులు తెలిపారు. ఇలాంటి సంఘటన జరుగటం దెగామలో మొదటి సారని మునుపెన్నడు గొడవలు జరిగిన ప్రాణ నష్టం వరకు రాలేదన్నారు.అదుపులోకి తీసుకొన్న వ్యక్తులు దేగామ నుంచి వెళ్లి పోయి బోథ్ మండలం కౌట (బి )ఉన్నారని, మళ్ళీ ఇదే గ్రామం కనుక తిరిగి వచ్చారని ట్రాక్టర్ మీద డ్రైవర్లుగా పని చేస్తారని స్థానికులు పేర్కొన్నారు. మృతి చెందిన వ్యక్తి తరుణ్ వయస్సు కూడా (22) లంటుందని తెల్సింది.బజార్ హత్నూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి పోస్ట్ మాస్టరం, పంచానామా, దర్యాప్తు బోథ్ సీఐ అధ్వర్యంలో జరుగుతుంది.

## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**నార్నూర్ మే 12(ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని మినీ తిరుపతి వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కల్యాణం ఆలయ వర్షకోత్సవ మొహోత్సవంలో సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలను సుఖ శాంతులు కల్పించాలని ప్రార్థించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్, బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు జాదవ్ రెడ్డీ నాయక్, ఇరిగేషన్ %జూజూ% విట్టల్ రాథోడ్, పంచాయతీరాజ్ %ఈజూజూ% ధర్మేందర్ ఆడే, %ఆజ్బుఐ% ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, మాజీ ఉపసర్పంచ్ మహేందర్, డైరెక్టర్ దుర్గే కాంతారావు, రాథోడ్ దత్తరాం, నారాయణ సుభాష్ రాథోడ్,బాలాజీ జాదవ్, చౌహన్ బిక్కు, చౌహాన్ గోవింద్,దేవిక బాయి, సంతోష్, విశ్వనాథ పిడి, బాణోత్ ప్రణీత సుర్ సింగ్ సురేష్, మాజీ ఎంపిటిసి రమేష్, అన్న భావు సాఠె కమిటీ అధ్యక్షుడు కోర్రల మహేందర్ దేవిదాస్, జిల్లపెల్లి నవీన్ మోహన్, బాబులాల్,మాణిక్ రావు, భక్తులు పాల్గొన్నారు.

## నషాముక్తి జిల్లాగా మార్చేందుకు ప్రతిఒక్కరు తమవంతు కృషిచేయాలి

– అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు



వనపర్తి టౌన్, మే 12 (ప్రజా జ్యోతి): వనపర్తి జిల్లాను నషాముక్తి జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ప్రజావాణి హాల్లో జరిగిన జిల్లా స్థాయి నార్కోటిక్, నషాముక్త్ భారత్ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. మత్తు పదార్థాల సేవించడం వల్ల జరిగే అనర్థాల పై యువతకు అవగాహన కల్పించాలని, విద్యా శాఖ అధికారులతో పాటు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు గట్టి నిఘా పెట్టి గంజాయి రవాణా, సేవించే వారిని అరికట్టాలని సూచించారు. ఒకప్పుడు పట్టణ ప్రాంతానికి పరితమైన గంజాయి వాడకం గ్రామీణ ప్రాంతానికి పాకుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య మాట్లాడుతూ తమ పిల్లలు మత్తుపానియాల బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలపై ఒక నిఘావేసి ఉంచాలని కోరారు. విద్యాలయాలు, ఆసుపత్రులకు 100 మీటర్ల పరిధిలో పాన్, గుట్కా, సిగరెట్ వంటి పదార్థాలు అమ్మకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పెషల్ క్యాంపెయిన్ లు నిర్వహించి యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలలు, కళాశాలల ఆవరణలో మత్తు పదార్థాలు సేవించడం వల్ల జరిగే అనర్థాల పై ఫ్లెక్సీ లు కట్టి అవగాహన కల్పించాల్సిందిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. డి.సి.ఆర్.బి. డి.ఎస్పీ ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలో 2017 నుంచి గంజాయి కేసులు నమోదు అవుతున్నాయని, ఇటీవల వీపనగండ్ల మండలంలో ఒక పశువుల కాపరి గడ్డి వాములో గంజాయి దాపెట్టి ఉంచిన ఉదంతం వచ్చిందన్నారు. గంజాయి సేవించే వారు, రవాణా చేసే వారి పై పోలీస్ శాఖ గట్టి నిఘావేసి ఉంచిందని దొరికిన వెంటనే కేసులు బుక్ చేసి జైలుకు పంపిస్తున్నట్లు తెలియజేశారు. జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, పి.డి. డీఆర్డిఒ ఉమాదేవి, ఆబ్కారీ శాఖ, విద్యా శాఖ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దదిన్నెలో లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం

– ముఖ్యఅతిథుగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ హాజరు







అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 12: అలంపూర్ నియోజకవర్గ ఇటిక్యాల మండలం పెద్దదిన్నె గ్రామంలో వెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలకవర్గ కమిటీ సభ్యులుగా నియమింపబడిన వారి యొక్క ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ హాజరైన అనంతరం వారు మాట్లాడుతూ.. నూతన కమిటీ ఏర్పడిన ముందుగా వారికి శుభాకాంక్షలు తెలియపరుస్తూ ఆలయంలో జరగబోయే ప్రతి ఒక్క విషయాలలో కమిటీ సభ్యులు అందరూ కలిసి ముందుకు తీసుకువెళ్లాలని ఆలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం సాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అదేవిధంగా గ్రామానికి సంబంధించిన విషయాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ పేదల పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ విషయాన్ని మీరందరూ మరువక అన్ని విధాలుగా మీరు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ రైతులకు యువకులకు వృద్ధులకు ప్రతి ఒక్కరికి అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అలంపూర్ నియోజకవర్గంలో మిగిలి ఉన్న దేవస్థానాలు కానీ అభివృద్ధిలోకి రాబోతున్నాయని తెలియపరిచారు ఇట్టి దేవస్థానానికి పాలకవర్గానికి నియమితులైన వారు ఎండి జయసింహ చైర్మన్. పాండురంగయ్య, ఎక్స్ అఫ్షియా మెంబర్. వెంకటరమణ శెట్టి సభ్యులు జి,నారాయణ, సభ్యులు ఆవుల జయన్న, సభ్యులు వెంకటేష్, దొడ్ల నవత కే,నాగలక్ష్మి, నియమింపడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్లు. మార్కెట్ చైర్మన్, మండలల అధ్యక్షులు, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు రఖాస్తులకు ఆహ్వానం: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్

– ఇదొక సువర్ణ అవకాశం



గద్వాల మే 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి) తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్(తాలిమ్) నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో తెలియజేశారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చని, ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.అభ్యర్థుల ఇంటర్మీడియట్(గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) కనీసం 60% మార్కులతో ఐటీఐ డ్రాఫ్ట్స్ మెన్(సివిల్), డిప్లొమా(సివిల్), బి.టెక్(సివిల్) లేదా ఇతర సమానమైన అర్హత కలిగి ఉండాలన్నారు.దరఖాస్తు విధానం దరఖాస్తు ఫారం,ప్రాస్పెక్టస్ ను2025 మే 5 నుండి మే17 వరకు మీ సేవా కేంద్రాల ద్వారా మాత్రమే రూ. 100లు చెల్లించి పొందవచ్చు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ:17.05.2025 (మీ సేవ కేంద్రాల్లో మాత్రమే).అర్హులైన అభ్యర్థులు ఓ.సి.అభ్యర్థులకు రూ. 10,000లు, బి.సి.అభ్యర్థులకు రూ.5,000లు,ఎస్.సి./ఎస్.టి. అభ్యర్థులకు రూ.2,500లు ఫీజు రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు.లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని, అర్హత కలిగినటువంటి అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదల అయినటువంటి ఈ నోటిఫికేషన్ ని సద్వినియోగ పరుచుకోవాలని కలెక్టర్ సూచించారు.

## బాలల హక్కులపై అవగాహనా ఉండాలి

– విద్యార్థులు మాకదద్రావయ్యలకు దూరంగా ఉండాలి

– ఏసిపి శ్రీరామ్ ఆర్య



నాగర్ కర్నూల్ మే 12 ప్రజా జ్యోతి విద్యార్థులు మాదక ద్రావ్యాలకు దూరంగా వండాలని ఏ సి పి శ్రీరామ్ ఆర్య అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్ స్కీం పై అవగాహన కల్పించడానికి లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ నాగర్ కర్నూల్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం బిజినపల్లి మండల పరిధిలోని వడ్డెమాన్ గ్రామంలో కార్యాలయంలో అవగాహనసదస్సు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ ఏసిపి శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ టిఫెన్స్ కాన్సిల్ హాజరై బాలల హక్కుల గురించి వివరిస్తూ బాలబాలికలందరూ తప్పనిసరిగా పాఠశాలకు వచ్చి చదువుకోవాలని బాల బాలికలు ఫోన్ వాడకంలో అప్రమత్తంగా ఉండాలని,ఫోన్లో వచ్చిన మెసేజ్లను,వీడియోలను ఇతరులకు ఫార్వర్డ్ చేయడం గానీ వాటికి తిరిగి రిప్లై ఇవ్వడం గాని చేయరాదని,విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిస కాకుండా వాటికి దూరంగా ఉండాలని అన్నారు.తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉన్నత స్థితిని పొందాలని ముఖ్యంగా మైనర్ బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులకు ఫోక్సో చట్టం అడ్డుకట్ట వేస్తుందని అమ్మాయిలు అందరూ తమకు ఏ విధమైన సమస్యలు ఉన్న షీ టీం కు గాని చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 కు గాని సమాచారం ఇవ్వాలని అన్నారు.ఉచిత న్యాయ సహాయం కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి లబ్ధి పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లింగా రెడ్డి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

– జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



వనపర్తి టౌన్, మే 12 (ప్రజా జ్యోతి): విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. పదవ తరగతి,ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిల్లలు చిన్న వయసు నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని అందుకోసం తమ సాయశక్తుల కృషి చేయాలని అందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం చాలా అవసరమని తెలిపారు. పిల్లలు సంస్కారాని పెంపొందించుకుని జీవితంలో చక్కటి స్థానంలో స్థిరపడాలని ఆయన కోరారు. అనంతరం ఇంటర్మీడియట్, పదవ తరగతిలో అత్యధిక మార్కులు పొందిన సాయి శరణ్య, శ్రీ చరణ్, భార్గవి, అమూల్యశ్రీ లను ఎస్పీ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మారోజు తిరుపతయ్య, యాదగిరి, గౌరవాధ్యక్షులు, బైరోజు చంద్ర శేఖర్, సూర్యనారాయణ, మాజీ కౌన్సిలర్, బ్రహ్మాచారి, డా.బి.శ్యాం సుందర్, అరవింద్, ప్రకాష్, రామ్మోహన్, శ్రీనివాసాచారి, శ్రీశైలం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 75 ఫిర్యాదులు





గద్వాల మే 12 (ప్రజాజ్యోతి ప్రతినిధి):ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజల నుండి 75 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను సమర్పించారు.వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మరణించిన నర్సింగ్ విద్యార్థులకు తక్షణ సహాయం చెయ్యండి

– సామాజిక విప్లవకారుడు డా ప్రేమ్ కుమార్



గద్వాల మే 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి):గత నెల 29 తేదిన,జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన నర్సింగ్ విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని సామజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.కలెక్టర్ ఫండ్ నుండి తక్షణ సహాయం అందించాలని,ప్రమాదంలో గాయపడి హాస్పిటల్ చికిత్స పొందుతున్న విద్యార్థినికి, ఆర్థికంగా చేయూత అందించాలని ఆయన గద్వాల్ జిల్లా కలెక్టర్ కోరారు.చనిపోయినా విద్యార్థినుల కుటుంబాలు ఆర్థికంగా చాల దీనమైన స్థితిలో ఉన్నాయని,వారి జీవనం గడపడం కష్టం గా ఉందని,బిడ్డల్ని కోల్పోయిన భాదలో తీవ్ర నిరాశ,నిస్పృహలతో జీవిస్తున్నారని,ఇది అర్థం చేసుకొని కలెక్టరు అత్యవసర నిది నిండి తక్షణ సహాయం మరణించిన ఇద్దరు కుటుంబాలకు,గాయపడి హాస్పిటల్ చికిత్స పొందుతున్న విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించాలని సామజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నాగర్ కర్నూల్, మే 12 ప్రజా జ్యోతి పెద్దకొత్తపల్లి మండలం కల్వకోలు గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సాతాపూర్ గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ రాములు భార్య శాంతమ్మ(45)తో కలిసి మనుమడి పుట్టినరోజు కోసం సోమశిల వెళ్లారు, అనంతరం సోమవారం తెల్లవారుజామున తిరిగి గ్రామానికి వస్తుండగా కల్వకోల్ బస్టాండ్ సమీపంలో కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది.ఈ ప్రమాదంలో శాంతమ్మ అక్కడికక్కడే మృతి చెందింది.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి టౌన్, మే 12 (ప్రజా జ్యోతి): ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం 66 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమంలో పి డి ఆర్ డి ఏ ఉమాదేవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి ఆలయ భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





నాగర్ కర్నూల్, మే 12 ప్రజా జ్యోతి బిజినపల్లి మండల కేంద్రంలో గల శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ పునర్నిర్మాణానికి సోమవారం భూమి పూజ నిర్వహించారు.ఈపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొని భూమి పూజ చేశారు.కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తికి సన్మానం



నాగర్ కర్నూల్, మే 12 ప్రజా జ్యోతి ఆమనగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండే కార్ యాదిలాల్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.రమాకాంత్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మహమ్మద్ జమీల్,ఆమన్ గల్ బార్ అసోసియేషన్ కోశాధికారి కొప్పు కృష్ణ తో పాటు న్యాయవాదులు ఆంజనేయులు,శ్రీనివాస్,శిరీష్, శ్రీశైలం మసూద్ పాల్గొన్నారు.

## ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలి

పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి ఫిర్యాదులదారులతో మర్యాదపూర్వకంగా పోలీస్లు ప్రవర్తించాలి: జిల్లా ఎస్పీ డి జానకి

మహబూబ్ నగర్ బ్యూరో (ప్రజా జ్యోతి) మే 12: ప్రజలకు పోలీస్ సేవలు మరింత చెరువ చేయడమే లక్ష్యంగా పెట్టుకొని పని చేయాలని పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి ఫిర్యాదుదారులతో పోలీస్ లు ప్రవర్తించాలి అని జిల్లా ఎస్పీ డి. జానకి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 14 ఫిర్యాదులు స్వీకరించి అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సత్వర పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు న్యాయమందించేందుకు పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జిదారుల నుంచి మొత్తం14 స్వీకరించగా ఆయా ఫిర్యాదుదారులను సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆమె తెలిపారు. పోలీస్ స్టేషన్లకు వచ్చిన ఫిర్యాదారులతో గౌరవంగా స్వీకరించాలని ఆమె తెలిపారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి చటపరంగా న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదును ఆన్లైన్లో నమోదు చేసి పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించడం వల్ల ప్రజలలో పోలీస్ శాఖపై మరింత విశ్వాసం పెరుగుతుందని ఆమె తెలిపారు. పోలీస్ స్టేషన్లో పరిష్కారం కాకపోతే మా దృష్టికి తీసుకువస్తే తక్షణమే స్పందనలభించేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.





## పెట్రోల్ బంకుల్లో నిబంధనలు నిల్..

# ఏ ఒక్క బంకులో పనిచేయని గాలి నింపే యంత్రాలు

- ఫ్లాట్ ఫామ్ కూడా సరిగ్గా ఏర్పాటు చేయని నిర్వాహకులు
- బంకుల్లో జారిపడుతున్న (బైక్) వినియోగదారులు
- మరుగుదొడ్లకు తాళాలు.. ఒకవేళ తీసి ఉంటే దుర్వాసన
- నిబంధనలు గాలి వదిలేసిన బంకుల నిర్వాహకులు
- ఎన్నడూ కానరాని బంకుల తనిఖీలు నిర్వహించే అధికారులు









**పర్వతగిరి, మే 12 (ప్రజాజ్యోతి) :** వాహనం లేనిదే కాలు బయటపెట్టలేని రోజులివి. ఇంటింటా ద్విచక్ర, ఇతరత్రా వాహనాలు ఉండటం సర్వసాధారణమైంది. మరి ఆ వాహనాల ఇంధనం కోసం వాహనదారులు తరచూ పెట్రోల్ బంకులకు వెళ్ళొస్తుంటారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో వినియోగదారులకు బంకుల్లో యజమాన్యాలు పలు సౌకర్యాలు కల్పించాలి, కానీ కొన్ని బ్యాంకుల్లో ప్లాట్ ఫాంలు కూడలేవు, వినియోగదారులు బంకులోకి వెళ్ళినప్పుడు బైకులు స్కిడ్ఐ పడిపోతున్నారు. వాటికి అయ్యే ఖర్చును ఇంధనంలో కలిపి చమురు సంస్థలు వాహనదారుల నుంచి వసూలు చేస్తున్న.. నిర్వాహకులు మాత్రం వినియోగదారులకు సరైన సౌకర్యాలు అందించడం లేదు. సంస్థలు డీలర్లను ఈ విషయంపై ప్రశ్నించిన దాఖలాలు లేవు. జిల్లా పౌర సరఫరాల అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడంతో చెల్లించిన సొమ్ముకు తగిన వసతులు వాహనదారులు పొందలేకపోతున్నారు.

**తనిఖీలు చేయని అధికారులు..:** మండల పరిధిలో మొత్తం 5 పెట్రోల్ బంకులు ఉండగా అందులో మూడు పెట్రోల్ బంకులు పర్వతగిరిలోనే ఉండగా, అన్నారం గ్రామ పరిధిలో రెండు బంకులు ఉన్నాయి. ప్రతి పెట్రోల్ బంకులో వినియోగదారుల కోసం టాయిలెట్స్, గాలి నింపే యంత్రాలు, త్రాగునీరు వంటి సౌకర్యాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. ఇందుకోసం వినియోగదారుల నుంచి ప్రతి లీటర్ పై కొంత రుసుము వసూలు చేస్తారు. కానీ బంకుల్లో గాలి నింపే యంత్రాలు అలంకారప్రాయంగా మారాయి. టాయిలెట్స్ అద్వానంగా ఉన్నాయి. తాగునీటి వసతి కూడా అందుబాటులో ఉంచడం లేదు. పర్యవేక్షించాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు కనీస సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**కనిపించని ప్రథమ చికిత్స పెట్టెలు.. :** బంకుల్లో ప్రథమ చికిత్స పెట్టెలను ఏర్పాటు చేసి వాహనదారులు వినియోగించుకునేలా అందుబాటులో ఉంచాలి. కానీ ఎక్కడ కనిపించిన దాఖలాలు లేవు. అలాగే ఫిర్యాదుల పెట్టెలు, పుస్తకాలు ఉండాలి. చమురు సంస్థల, పౌరసరఫరాల అధికారుల హోదా, ఫోన్ నెంబర్లు ప్రచురించాలి. డీజిల్,పెట్రోల్ నాణ్యతను తెలుసుకునేందుకు పరీక్షా ఫిల్టర్ కాగితాలను, సంస్థ యజమాని స్టాక్ వివరాలు అందరికీ కనిపించేలా ప్రదర్శించాలి. కానీ ఏ బంకుల్లో కనబడడం లేదు. సంబంధిత శాఖ అధికారులు నామమాత్రంగా బంకుల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు.

**సౌకర్యాలు కల్పించడం లేదు..:** పెట్రోల్ బంకుల్లో కనీస సౌకర్యాలు ఏవి కల్పించడం లేదు. టాయిలెట్స్, తాగునీరు, గాలి నింపే యంత్రాలు అందుబాటులో ఉంచడం లేదు. అధికారులు పర్యవేక్షించి వినియోగదారుల కోసం పెట్రోల్ బంకుల్లో కనీస సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలి.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- సుశిక్షితులైన ఉపాధ్యాయులు.
- కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన
- విద్యార్థులకు అత్యధిక మార్కులు.
- ఎస్ఎస్‌ఎస్సి పరీక్షల్లో జిల్లా టాపర్ కు సన్మానం
- మర్రి రక్షితను సన్మానించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి మే 12 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి వార్షిక పరీక్షలలో వరంగల్ జిల్లా లోనే అత్యధిక మార్కులు 562/600 సాధించి న విద్యార్థినినీ నియోజకవర్గ స్థాయిలో హనుమండ్ల ఝాన్సీ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్‌తో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్ ఏ మాట్లాడుతూ వరంగల్ జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ మేనేజ్మెంట్ పాఠశాలల్లో 562/600 అత్యధిక మార్కులు సాధించినటువంటి జడ్పీ హెచ్ ఎస్.రాయపర్తి మందలం రాయపర్తి జిల్లా.వరంగల్ పాఠశాల విద్యార్థిని మర్రి రక్షితకు నియోజకవర్గ స్థాయిలో కొడకండ్ల మండలంలో సోమవారం జరిగినటు వంటి 550 పైగా మార్కులు సాధించినటువంటి విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి అత్యధిక మార్కులు సాధించి జిల్లా టాపర్గా పేరు సంపాదించుకోవాలని ఆమె కోరారు. ఇట్టి సన్మానాన్ని మర్రి రక్షిత జడ్పీహెచ్ఎస్ పాఠశాల రాయపర్తి విద్యార్థికి దక్కినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, డిసిఇబి. సెక్రెటరీ గారే కృష్ణమూర్తి హాజరై విద్యార్థిని అభినందించినారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అత్యధికంగా మార్కులు సాధించుటకు జీవితంలో ఉన్నత స్థాయిని ఎదగడానికి ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య ను అభ్యసించి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని వారూ విద్యను అభ్యసించిన పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలని వారు విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం డిసిఇబి కార్యదర్శి గారి కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ నాయకులు కోటి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.


# చెప్పడం కాదు పనులు చేసి చూపించడమే నా కర్తవ్యం

- కొంత మంది కావాలని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు
- నిరాధరమైన, అసత్య ఆరోపణలు చేస్తున్నారు
- నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులను చూసిన జ్ఞానం వస్తలేదు
- ఎవరెన్ని అసత్య ప్రచారాలు చేసినా వెనకడుగు వేసేది లేదు
- నియోజకవర్గ అభివృద్దే ఏకైక ఎజెండాగా ముందుకు వెళ్తున్నా
- నియోజకవర్గ ప్రజలు తల ఎత్తుకునేలా అభివృద్ధి చేసి చూపిస్తా





**స్టేషన్ ఘనపూర్, మే 12 (ప్రజాజ్యోతి) :** రూ.800 కోట్లు కాదు 8పైసలు కూడా తేలేదు అంటున్న వారు నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణం అవుతున్న 100 పడకల అస్పత్రి, డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణాలు చూసి అయినా బుద్ధి తెచ్చుకోవాలని మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణం అవుతున్న బంజారా భవన్, 100పడకల అస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించి శంకుస్థాపన శిలాఫలకాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గిరిజన తండాలకు 77కోట్లతో పక్కా రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. దాదాపు 20 తండాలకు 38 కిలో మీటర్ల మేర బీటీ వేయించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 17వేల ఓట్ల జనాభా ఉన్న ఉన్న గిరిజనులకు నియోజకవర్గ కేంద్రంలో బంజారా భవన్ ఉండాలని 2 కోట్లతో బంజారా భవన్ నిర్మాణానికి మంజూరు తీసుకువచ్చానని వెల్లడించారు. నియోజకవర్గంలో నూతన గ్రామ పంచాయతీలు అయిన 8గిరిజన తండాలకు రూ.1కోటి 6 0లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే నియోజకవర్గ కేంద్రంలో 63 లక్షలతో ఎస్టీ హాస్టల్ భవన నిర్మాణ పనులు చేసుకున్నామని త్వరలోనే ప్రారంభించుకొనున్నట్లు తెలిపారు. బంజారా భవన్ వద్ద లేవలింగ్, డైనింగ్ హాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. తండాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని వివరించారు. అతి త్వరలోనే స్టేషన్ ఘనపూర్ రూపు రేఖలు మారబోతున్నాయని అన్నారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.70 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు, వాటికీ వీలైనంత మంజూరు తీసుకువచ్చి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 26కోట్లతో డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణం, 100పడకల అస్పత్రి నిర్మాణం డిగ్రీ కాలేజీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ వంటి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అయిన కొంత మంది ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాజకీయ విమర్శలు చేయడంలో తప్పులేదని కానీ అసత్య ప్రచారాలు చేయవద్దని సూచిం చారు. నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలని అన్నారు. ఎవరెన్ని అసత్య ఆరోపణలు చేసిన వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నానని, నియోజకవర్గ ప్రజలు సంగర్వాంగ తల ఎత్తుకునేలా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎప్పుడు పూర్తి చేస్తారో..

- సంవత్సరాలు గడుస్తున్న పూర్తికాని గ్రామపంచాయతీ భవనం
- అద్దె గదిలోనే కొనసాగుతున్న వైనం - బిల్లులు రాలేదని పనులు ఆపేశారు
- బిల్లులు వచ్చాక పట్టింపు లేదు
- అధికారులు స్పందించి పనులు పూర్తి చేయిస్తారేమో చూడాలి

**కొడకండ్ల రూరల్, మే 12 (ప్రజాజ్యోతి):** గిరిజన తండాల్లో కొత్తగా ఏర్పడిన గ్రామాల్లో పంచాయతీ భవన నిర్మాణాల పనులు పూర్తి కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సకాలంలో బిల్లులు అందకపోవడంతో నిర్మాణ పనులు దక్కించుకున్న సర్పంచు లు సతమతమయ్యారు. గత ప్రభుత్వం 500 జనాభా కంటే ఎక్కువ ఉన్న గ్రామాలు, తండాలకు గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసింది. అన్ని గ్రామాలు అభివృద్ధి చేందలన్నా ఉద్దేశ్యంతో 2018 లో ప్రతి నూతన గ్రామ పంచాయతీ గా ఏర్పడిన గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనం ఉండాలని ఒక్కొక్క పంచాయతీ భవనానికి 20 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి.అప్పోసప్పో చేసి పంచాయతీ భావనలు నిర్మించిన కొందరికి బిల్లులు వచ్చాయి, మిగతా వారికి బిల్లులు రాకపోవడంతో పంచాయతీ బిల్డింగ్‌లు అన్ని పెండింగ్‌లో పడ్డాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 2024లో అన్ని నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీలకు నిధులు మంజూరయ్యాయి. జనగామ జిల్లా కోడకండ్ల మండలంలోని బోడోనికుంట తండా గ్రామంలో నిర్మిస్తున్న నూతన పంచాయతీ భవనానికి కూడా నిధులు విడుదలైంది. ఐటీడీఏ కింద 20 లక్షల రూపాయలు తో ఈ బిల్డింగ్ శాంక్షన్ అయిన నేటికీ ఈ భవనం పూర్తి కాలేదు.స్లాప్ లేవల్ వరకు పూర్తి అయినా ఈ భవనానికి సగం బిల్లు వచ్చాయని సమాచారం.కానీ స్లాప్ లెవల్ వరకు ఒకే.... కానీ సైడ్ గోడలు నిర్మించి ఎప్పుడు పూర్తి చేస్తరోనాన్నది సస్పెన్స్ గా మారింది.బోడోనికుంట తండా మూడు తండాల సమూహం తో గ్రామ పంచాయతీ గా ఏర్పాటైంది.జనాభా ఎక్కువగా ఉన్న రెండు గ్రామాల మధ్యలో దుర్గమ్మ గుడి ముందు ప్రాథమిక పాఠశాల పక్కన నిర్మిస్తున్న గ్రామపంచాయతీ నీ తాజా మాజీ సర్పంచ్ బానోతు సోమని నిర్మిస్తున్నారు.అయితే సోమానీ సర్పంచ్ గా ఉన్న సమయంలో పనులు వేగంగా నడిచిన ,తర్వాత మాత్రం కుంటున్న పడిపోయింది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ ల పాలన మొదలవ్వగానే ఎక్కడి పనులు అక్కడే ఆగిపోవడం, భవనాన్ని నిర్మిస్తున్న మాజీ సర్పంచ్ లు కూడా మళ్ళీ నూతన పంచాయతీ భవనం వైపు చూడకపోవడం జరుగుతుంది.కానీ సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ వరకు నూతన పంచాయతీ భవనం పూర్తి కాకపోవడంతో అద్దె గదిలోనే కొనసాగుతున్నాయి.ప్రజా సమస్యలు చెప్పుకోవడానికి, గ్రామ సభలు నిర్వహించడంలో ఇబ్బందులు అవుతున్నాయని గ్రామస్తులు అంటున్నారు. పక్కగ్రామాల్లో నూతన పంచాయతీ భవనం పూర్తైన పరిపాలన కొనసాగిస్తుంటే బి కే తండా గ్రామ పంచాయతీ భవనం మాత్రం మూలన పడి ఉంది.ఇప్పటికైనా పై స్పందించి అధికారులు ఎక్కడెక్కడ నూతన పంచాయతీ భవనం ప్రారంభించి మధ్యలో ఆపేశారో ఆ భవనాన్ని పూర్తి చేసే విధంగా చూడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం





**దామెర, మే 12 (ప్రజాజ్యోతి) :** భక్తిశ్రద్ధలతో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. దామెర మండలం చెందిన లాదళ్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెసరు మహిపాల్ రెడ్డి దంపతులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి-సుధేష్ణ దంపతులు, పాల్గొని స్వామివారి కళ్యాణంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కళ్యాణానంతరం మధ్యాహ్నం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ వేడుక గ్రామంలోని భక్తులందరిని ఆనందపరిచింది. ఈ కార్యక్రమంలో పిట్టల రమేష్, బత్తుల రవి, బత్తుల నాగేంద్ర బాబు, అన్నబోయిన రోహిత్, నానబోయిన శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా బీజేపీ నిలుస్తుంది

**- బీజేపీ రాష్ట్ర నాయకులు కాళీ ప్రసాద్ రావు**



**దామెర, మే 12 (ప్రజాజ్యోతి) :** బాధిత కుటుంబాలకు అండగా భారతీయ జనతా పార్టీ నిలుస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకులు కాళీ ప్రసాద్ రావు అన్నారు. దామెర మండలం దుర్గంపేట గ్రామంలో ఇటీవల ఎండదెబ్బతో మరణించిన మోతే గోపాల్ కుటుంబాన్ని సోమవారం బీజేపీ రాష్ట్ర నాయకులు కాళీ ప్రసాద్ రావు పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేల్పుల రాజకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొడల మధుకర్, శక్తి కేంద్ర ఇన్చార్జి లు గోగుల సమ్మిరెడ్డి, బూత్ అధ్యక్షులు నూకల రవీందర్, గండు ముకేష్, గడ్డం కార్తీక్, పురాణం వివేక్, మోతే తిరుపతి, కుమారస్వామి, చిల్ల రాజేందర్, మోతే శ్రీనివాస్ చిల్ల అశోక్, పురాణం రాజకుమార్, పురాణం రవి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం

**- మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి**

**- సిఐటియు చెన్నారావుపేట మండల కన్వీనర్ జన్ను రమేష్**



**చెన్నారావుపేట మే12( ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు (సెంట్రల్ ఆఫ్ ఇండియాన్ ట్రేడ్ యూనియన్స్) చెన్నారావుపేట మండల కన్వీనర్ జన్ను రమేష్ ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, మోడీ పాలనలో పోరాడుతూ కాపాడుకోవలసిన గత్యంతరం ఏర్పడిందన్నారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్‌ను దొడ్డిదారిలో ఆమోదించుకొని అమలు చేయజూస్తుందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకురావడం యాజమాన్యాల కొమ్ము కాయడమే అన్నారు. లేబర్ కొడ్స్ అమలయితే కార్మికులు సంఘం పెట్టుకోవడానికి సమ్మె చేయడానికి హక్కులు కఠినతరం అవుతాయన్నారు. ఎనిమిది గంటల పని దినం పోయి 12 గంటల పని దినం వస్తుందని, కార్మికుల హక్కులు కాలరాయపబడి దుర్భర పరిస్థితులలోకి నెట్టబడతారన్నారు. కాబట్టి లేబర్ కోడ్స్ రద్దు కోసం దేశవ్యాప్తంగా అన్ని ఉద్యోగ, వ్యవసా య ,ఉపాధి కూలీలు కార్మిక సంఘాల ఆద్వర్యంలో జరుగుతున్న మే 20 సార్వత్రిక సమ్మెలో సిఐటియు కార్మికులు, వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలు, జిపి కార్మికులు, కార్మికులందరూ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిపి జిల్లా కార్యదర్శి అబ్బా దాసి అశోక్ దూడయ్య, రాజు, రవి తిరుపతి, సాయి చందు, ఎండి పాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ తీసేసి త్రీఫేస్ ట్రాన్స్ఫర్ వేయాలి



పర్వతగిరి, మే 12 (ప్రజాజ్యోతి) : పర్వతగిరి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ నుండి వెళ్లే రెడ్లవాడ ఫీడర్ కింద ఉన్న సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ చాలా సమస్యగా ఉంది. గతంలో విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని మండల కేంద్రానికి చెందిన రైతు పోకల కొమురయ్య ఆరోపిస్తున్నారు. సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ కాలిపోయినచో దానికి రీప్లేస్మెంట్ లేదని, ఒకవేళ ఉన్న చాలా రోజుల తర్వాత రైతులకు ఇస్తారు. అలా ఇవ్వడం వలన పంట ఎండిపోయే పరిస్థితి ఉంది. ఇప్పుడున్న విద్యుత్ అధికారులు రైతుల మీద దయ చూపి సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ తీసేసి త్రీఫేస్ ట్రాన్స్ఫర్ ఎస్టిమేషన్ వేసి ఇవ్వవలసిందిగా రైతు పోకల కొమురయ్య కోరుతున్నాడు.

## పది ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్టు సన్మానం

**- ఉన్నత ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను సత్కరించటం సాంఘిక బాధ్యత : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**- గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహించి మార్గదర్శనం చేయడమే మా లక్ష్యం : ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



**జనగామ (కొడకండ్ల) మే 12 (ప్రజాజ్యోతి) :** పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 140 మంది విద్యార్థులను హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రాలు, ట్రోఫీలు, నగదు పురస్కారాలు అందజేశారు. 2024-25 విద్యా సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ వేడుకకు ట్రస్ట్ చైర్మన్ ఝాన్సి రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి హాజరయ్యారై మాట్లాడుతూ పల్లెల్లో చదువుతున్నా, పట్టుదలతో చదువుకుంటూ ఉన్నత ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను సత్కరించడం అనేది ఒక సాంఘిక బాధ్యత అని ఇలాంటి కార్యక్రమాల వల్ల చదువులోనే కాక, జీవితంలో విజయం సాధించాలనే స్ఫూర్తి విద్యార్థులకు కలుగుతుందని అన్నారు. ఝాన్సి రాజేందర్ రెడ్డి ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఆదర్శ కార్యక్రమాలు విస్తరించాలని పేర్కొన్నారు. ట్రస్ట్ చైర్మన్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్య అనేది మానవ జీవితంలో మార్పును తీసుకురాగల సాధనమని, గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు లేకపోయినా, వారు చూపించే పట్టుదల ఎంతో ఆశాజనకంగా ఉంటుందని అన్నారు. అటువంటి విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారి భవిష్యత్తుకు మార్గదర్శనం చేయడమే తమ లక్ష్యం అని అన్నారు. ఈ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో మెరుగైన విద్యా అవకాశాలు, ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, ట్రోఫీలు, నగదు బహుమతులు అందించారు. ఈవెంట్లో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. కొందరు తల్లిదండ్రులు కన్నీళ్లతో తమ పిల్లల విజయాన్ని చూసి ముచ్చటపడ్డారు. ఉపాధ్యాయులు, గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ విద్యార్థులు కార్యక్రమానికి హాజరై, వారికి అభినందనలు తెలిపారు. పరిసర గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులకు ఈ కార్యక్రమం ఒక పెద్ద వేదికగా నిలిచింది. ముఖ్యంగా ప్రథమ స్థానం సాధించిన విద్యార్థుల పేర్లను స్టేజిపై ప్రకటించి, అందరినీ అలరించారు. విద్యార్థుల విజయ గాథలు విన్న ప్రేక్షకులు చప్పట్లతో వారిని గౌరవించారు. ట్రస్ట్ వాలంటీర్లు సమాజంలో విద్యాభివృద్ధికి తమ భాగస్వామ్యాన్ని తెలియజేస్తూ, మరిన్ని సేవా కార్యక్రమాల పట్ల తమ కట్టుబాటును తెలియజేశారు.

## ఉటుకూరి సైదులుకి పితృవియోగం

### పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్,పాస్టర్ ఉటుకూరి రాజు

**చివ్వెంల మే 12(ప్రజా జ్యోతి):**
చివ్వెంల మండలం మోదింపురం గ్రామంనకు చెందిన బి ఆర్ యస్ పార్టీ సూర్యాపేట జిల్లా నాయకులు,మాజీ సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ



డైరెక్టర్,ప్రస్తుత హైకోర్ట్ న్యాయవాది ఉటుకూరి సైదులు తండ్రి కీ.శే.ఉటుకూరి జానయ్య (85) అకాల మరణం కుటుంబనికి తీరని లోటు అనీ తెలిపారు.ఆయనకు భార్య ఉటుకూరి లక్ష్మమ్మ, కుమారులు సైదులు, నాగేశ్వరావు, ప్రసాద్, కూతుళ్లు యశోద, వినోద, శోభారాణి, తమ్ముడు యెసుదాసు వారిని క్రైస్తవ రాష్ట్ర నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ పారమర్శించి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమం లో పీపుల్ పౌండేషన్ చైర్మన్ యాతకుల సునీల్, యం. ఆర్. పి.యస్ రాష్ట్ర నాయకులు దుబ్బ రమేష్, యం. ఆర్. పి. యస్.సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్,యాదాసు గోపి,కత్తి వెంకన్న పాస్టర్ ఉటుకూరి రాజు,రెవ.ఏర్పుల క్రీస్టోఫర్,పాస్టర్ బాణాల సైమన్ తదితరులు పాల్గొన్నారు.

## టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచాలి

### త్వరగా కాంటాలు వేయాలి
### జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 12(ప్రజాజ్యోతి):**
త్వరగా కాంటాలు వేసి కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పేర్కొన్నారు.సోమవారం వారం





చివ్వేంల మండలంలోని కుడకుడ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సందర్శించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు 9725.06 క్వింటాల ధాన్యం కుడకుడ కొనుగోలు కేంద్రం నుండి తరలించడం జరిగిందని తెలిపారు.రైతులు తాలు లేకుండా తూర్పాల పోసి శుభ్రమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకి తీసుకోనిరావాలని తేమ శాతం 17రాగానే సీరియల్ ప్రకారం కాంట వేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులనకు సూచించారు.ఆకస్మిక వర్షాలు పడుతున్నందున వడ్లు తడవకుండా టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని నిర్వాహకులకి ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జి చిట్టెమ్మ,సభ్యురాలు గణిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

### దండా వెంకట్‌రెడ్డి

**కోదాడ టౌన్,మే 12 (ప్రజా జ్యోతి):**
ఈ నెల 20న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని రైతు సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి దండా వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కోదాడ మండల పరిధిలోని దోరకుంట గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతులు, కార్మికులు పోరాడి సాధించుకున్న 29



చట్టాలను తుంగలో తొక్కి వాళ్లకు ఉరితాడుగా మారే నాలుగు చట్టాలను తీసుకు వస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కౌలుదార్ సంఘం నాయకులు షేక్ సైదా, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మిట్టకడుపు ముత్యాలు, దేవర వెంకట్‌రెడ్డి, అలసగాని బ్రహ్మయ్య, వేమా నారాయణ, జొన్నలగడ్డ వెంకటయ్య, శ్రీను పాల్గొన్నారు.

## సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన

**కోదాడ టౌన్, మే 12 ( ప్రజా జ్యోతి):**
కోదాడ పట్టణ బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక రైసింగ్, తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి సైన్స్ శిక్షణ శిబిరంలో సోమవారం పట్టణ ప్రముఖ వైద్యుడు డాక్టర్ అభిరామ్ సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితిలో సీపీఆర్‌తో మనిషి ప్రాణాలు ఎలా కాపాడవచ్చో విద్యార్థులకు ప్రయాత్మకంగా చూపించారు. ఈ సందర్భంగా ఆయన వేసవిలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎండీ.సలీం షరీఫ్, సైన్స్ కో ఆర్డినేటర్ జాఫర్, బడుగుల సైదులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సూర్యాపేట జిల్లా పోలీసుల అధ్వర్యంలో పిల్లలకు వేసవి ఉచిత శిక్షణ శిబిరం

### భావిభారత పౌరులు దృఢంగా ఉండాలి.. తల్లిదండ్రులు,గురువులు చెప్పేది బుద్దిగా నేర్చుకోవాలి

### బాధ్యతగల పౌరులుగా,అందరికీ మంచి పేరు తెస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలి

### ఆటలు మేధస్సును పెంచుతాయి: సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ





**సూర్యాపేట,మే 12(ప్రజా జ్యోతి):**
వేసవి సెలవుల సందర్భంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో గల జిల్లా పరిషత్ పాఠశాల నందు పిల్లలకు వేసవి ఉచిత శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని జిల్లా పోలీసు మరియు జిల్లా బాల భవన్ ఆధ్వర్యంలో ఎస్పీ నరసింహ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు పిల్లల కోసం మరియు కాలనీ పిల్లల కోసం ఈ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించామని దీనిలో పిల్లలకు మేధస్సు,జ్ఞాపకశక్తి,ప్రయోగాత్మక విధానం పెంపొందించే విధంగా ప్రయోగాత్మక ఇంటలిజెన్స్,యోగ,క్రాఫ్ట్,మ్యూజిక్,కర్ర సాము,సాంప్రదాయ నృత్యం,సంగీత పరికరాలు,ఇండోర్ ఆటలు మొదలగు అంశాల గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.పాఠశాల పిల్లలు ఎవరైనా ఈ శిక్షణను సద్వికినియోగం చేసుకోవచ్చని అన్నారు.పిల్లలు భావిభారత పౌరులు,బావి భారత పౌరులు దృఢంగా ఉండాలి,తల్లిదండ్రులు గురువులు చెప్పేది బుద్ధిగా నేర్చుకోవాలి,మేధస్సును,జ్ఞాపకశక్తిని పెంచే ఆటలపై దృష్టి పెట్టి అలాంటి ఆటలు ఆడుకోవాలి,పిల్లలు మొబైల్ ఫోన్లకు దూరంగా అన్నారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి,మంచి స్నేహితులను ఏర్పాటు చేసుకోవాలి.గురువుల నేర్పే సద్విద్యాను జ్ఞాపక శక్తితో కూడిన అలవాట్లను మంచిగా నేర్చుకుని కృషిచేసి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి అన్నారు.పోలీసులు సమాజ రక్షణకోసం ఉన్నారు,సైనికులు నిజమైన హీరోలు అన్నారు,మద్యం మత్తులో వాహనాలు నడిపిన,దొంగతనాలు,అసాంఘిక చర్యలు,విద్యాసంస్థల్లో వేదింపులు ఇలా ఏవైనా స్థానిక పోలీస్ లకు,డయల్ 100 కు తెలపాలి అని విద్యార్థులకు తెలిపినారు.ప్రస్తుత సమాజంలో మహిళలు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారు.అన్ని రంగాల్లో రాణిస్తున్నారు,ఆపరేషన్ సిందూర్ ను ముందుకు తీసుకెళ్ళి విజయవంతం చేసినది ఇద్దరు మహిళా అధికారులే.అంతరిక్షానికి వెళ్లి ప్రయోగాలు చేస్తున్నారు,
పిల్లలు మంచి భవిష్యత్తులో స్థాయికి వెళ్ళాలని కోరుతున్నాను అన్నారు.తదనంతరం రిఫ్రెష్మెంట్ కోసం పిల్లలకు పండ్లు,బిస్కెట్ అందించారు.ఈ కార్యక్రమం నందు ఏ ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి,సూర్యాపేట డివిజన్ డి.ఎస్.పి పార్థసారథి,జిల్లా బాల భవన్ సూపరింటెండెంట్ రాధాకృష్ణా రెడ్డి,భాల భవన్ సభ్యులు రిటైర్డ్ అధ్యాపకులు అమిధ్ ఖాన్,యోగా గురువు,జిల్లా బాల భవన్ ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని కరపత్రం ఆవిష్కరణ

### ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి

**నాంపల్లి, మే,12(ప్రజాజ్యోతి):**
ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు.ఈ సందర్భంగా సోమవారం నాంపల్లి లో కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులకు ప్రమాదకరంగా ఉన్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని, కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలో మరింత దూకుడుగా అమలు చేస్తుందన్నారు. ఉపాధి, నిరుద్యోగ అధిక ధరలు ఆకలి అవమానాలు ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోరని మండిపడ్డారు. జాతీయ రహదారులపై డ్రైవర్లకు అన్ని సౌకర్యాలతో రోడ్డు పక్కన వసతి సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. పెట్రోల్, డీజిల్ ధరలు మరియు టోల్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. అన్ని రంగాల కార్మికుల సమస్యల పరిష్కార కోసం దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు సుంకర గణేష్, కేతమల్ల మహేష్ ,వాల్యా,



సైదులు, వెంకటయ్య, ప్రవీణ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కుటుంబానికి ఆర్థిక చేయూత

### చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ నరసింహ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 12(ప్రజాజ్యోతి):**
సూర్యాపేట జిల్లా కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు పని చేస్తున్న కానిస్టేబుల్ రాంబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది.పోలీసు సిబ్బంది కుటుంబాల అవసరాలు తీర్చడం లో భాగంగా పోలీసు చేయూత పథకం ద్వారా కానిస్టేబుల్ రాంబాబు కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల పోలీసు చేయూత పథకం చెక్కును ఎస్పీ నరసింహ జిల్లా పోలీసు కార్యాలయంలో రాంబాబు



కుటుంబ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది.రాంబాబు కుటుంబాన్ని పోలీస్ శాఖ అన్ని విధాల ఆదుకుంటుందని ఎస్పి తెలిపారు.చేయూత పథకం నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బంది ప్రతి నెల జీతం నుండి విరాళం అందిస్తున్నారు అని అభినందించారు,పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తామన్నారు.ఈ కార్యక్రమం నందు ఏ ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి,సెప్షల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు,పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్,వెల్ఫేర్ ఆర్ఎస్ ఐ సాయిరాం,కుటుంబ సభ్యులు కిరణ్,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు సరికాదు

### ఏబీవీపీ ఉమ్మడి నల్గొండ జిల్లా హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్...

**దేవరకొండ, మే 12(ప్రజా జ్యోతి )**
హైదరాబాద్ లో జరుగుతున్న ప్రపంచ విశ్వసుందరి సదస్సులో భాగంగా



సోమవారం రోజున నాగార్జునసాగర్ బుద్ధవనం పర్యటన ఉండడంతో ఏబీవీపీ దేవరకొండ కార్యకర్తలను ఉదయం 4:00 గంటలకు అక్రమ అరెస్టులు చేసి దేవరకొండ పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు ఈ సందర్భంగా ఏబీవీపీ ఉమ్మడి నల్గొండ జిల్లా హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్నటువంటి ప్రపంచ విశ్వసుందరి సదస్సునీ అడ్డుకోవడానికి ఏబీవీపీ ఎటువంటి పిలుపును ఇవ్వకముందే అర్థంపర్థం లేని అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శనం అన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమా అరెస్టులు చేయించడం ప్రభుత్వ



చేతగానితనానికి అద్దం పడుతుంది అని ధ్వజమెత్తారు...సీఎం రేవంత్ రెడ్డి కాళ్లు కాలిన పిల్లి లాగా చీటికిమాటికి ఏబీవీపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడం ఆయన మతిసిమితం కోల్పోయినట్టుగా కనిపిస్తుంది ఈ పిచ్చి పనులను మానేసి తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను పట్టించుకోవాలని అన్నారు తెలంగాణ పోలీస్ యంత్రాంగం విషయం తెలుసుకొని అరెస్టు చెయ్యాలని తెలియజేశారు... ఇట్టి నిర్బంధంలో ఏబీవీపీ కార్యకర్తలు,నాయకులను అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు..

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

**తుర్కపల్లి మండలం, మే 12 (ప్రజా జ్యోతి**
వెంకటాపురం గ్రామంలోని స్వయంభు వెంకటగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో సోమవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం కళ్యాణోత్సవంలో భాగంగా అమ్మవారిని, స్వామి వారిని ఎదురుకోలు కార్యక్రమాన్ని నిర్వహించి కళ్యాణ మండపానికి తీసుకొని వచ్చి వేద బ్రాహ్మణులు వేదమంత్రోచరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి భక్తులు ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం శ్రీ రామ భక్త భజన మండలి మల్లాపురం, శ్రీ శివరామకృష్ణ భజన మండలి వేల్పు పల్లి వారిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రథోత్సవం, స్వామి వారి సేవ, ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో వంశ పారంపర్య పూజారి రమాకాంత్ శర్మ, దేవాలయ కమిటీ సభ్యులు కల్లూరి వాసుదేవ రెడ్డి, గుంటి మహేష్ యాదవ్, కల్లూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి, వెంకట నరసింహారెడ్డి, వేముల దశరథ, పల్లెపాటి కరుణాకర్, చంద్రహాస్, కొండపాక మహేష్, కర్రే రాజ్ కుమార్, ఉపేందర్, కరుణాకర్, చిలువేరు రవి ,చిన్న నరసింహారెడ్డి, ఆరుట్ల ఉదయ్ రెడ్డి, అన్నదాతలు కల్లూరి జగన్మోహన్ రెడ్డి, కల్లూరి సతీష్ రెడ్డి ,గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### కల్యాణోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ:

శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఐలయ్య దంపతులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న లు పాల్గొని స్వామివారికి శ్రీ లక్ష్మీనరసింహస్వామి యాదగిరిగుట్ట దేవస్థానం వారు సమర్పించిన తలంబ్రాలు, పట్టు వస్త్రాలు, పూలదండలను అందజేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుధ గాని హరి శంకర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, మాజీ ఎంపీపీలు బోరెడ్డి రామ్ రెడ్డి, బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, నాయకులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,ఏశ బోయిన రాజయ్య, డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, పాల్గొన్నారు.



## సందడిగా స్నూకర్ క్రీడా పోటీలు ప్రారంభం

**క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి**
**కోదాడలో స్నూకర్ క్రీడ పోటీలు నిర్వహించడం అభినందనీయం**
**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహబూబ్ జానీ**

**కోదాడ టౌన్ ,మే 12 (ప్రజా జ్యోతి):**
కోదాడలో స్నూకర్ క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని





కోదాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహబూబ్ జానీ అన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీనివాస థియేటర్ ఎదురుగా గల మదర్ స్నూకర్ గేమింగ్ హబ్ నందు క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు ఐక్యమత్యాన్ని స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఒత్తిడి నుంచి బయటపడేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. క్రీడల అభివృద్ధికి మాజీ కౌన్సిలర్ మదర్ చేస్తున్న కృషిని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ అన లిస్టు హరీష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంటి పులి వెంకటేష్, మాజీ కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, స్వామి నాయక్, మదర్, యూసఫ్, బలేమియా, స్నూకర్ ప్లేయర్లు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ విద్యా మందిర్‌లో
# సంస్కార సాధన ముగింపు కార్యక్రమము



**బాల్కొండ ఆర్ సి మే 12 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో ప్రవేట్ పాఠశాలలో శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో ఏప్రిల్ 28వ తేదీ నుండి మే 11వ తేదీ వరకు సంస్కార సాధన వర్గను నిర్వహించడం జరిగింది. ఈ వర్గలో విద్యార్థులు సూర్య నమస్కారాలు, యోగ, సంగీతము, క్లాసికల్ డాన్స్, భగవద్గీత శ్లోకాలు, వేద గణితము ను నేర్చుకున్నారు. ఈరోజు ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు తాము నేర్చుకున్న అంశాలపై ప్రదర్శనలు ఇచ్చినారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యక్షులు వి. శంకర్ , ప్రధాన కార్యదర్శి జి నర్సయ్య , ప్రధానాచార్యులు రాస రవికుమార్ , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి. నర్సారెడ్డి , విద్యార్థులకు శిక్షణను ఇచ్చిన ఆచార్యులు ఎస్ నరేష్ , బి. సుమలత, ఆర్ రవికుమార్, అరె మోహన్, సిహెచ్ కార్తీక్, ఎన్. రాకేష్, పీ మంజుల, జే. అపూర్వ అలాగే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పి. సాయిచరణ్, బి రమాదేవి తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను
# పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 12.** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, ఫించన్లు మంజూరు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (76) ఫిర్యాదులు పలు శాఖలకు చెందినవి అందాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సాధ్యా సాధ్యాల మేరకు సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో చందర్, ఆర్డీఓ వీణ, పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మే 20న జరిగే దేశవ్యాప్త
# సమ్మెలో గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు

– బిచ్కుంద ఎంపీడీఓకు సమ్మె నోటీసు





**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది మే 12** బిచ్కుంద మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెలో పాల్గొంటామని ఎంపిడిఓకు సమ్మె నోటీస్ ఇచ్చారు.దశబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక ప్రాణ తగాలు, పోరాటలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ తీసుకువచ్చి వాటి అమలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీర్వంగ ప్రయత్నిస్తుంది.ఈ కోడ్స్ అమలు జరుగుతే కార్మిక సంఘాలు ఏర్పాటు కష్టతరం అవుతుంది.కార్మికుల సమిష్టి బీరసాల శక్తి నెర్వీరం చేయబడుతుంది.ఉద్యోగ భద్రత.ఉపాధి కోలిపోతారు.కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందని అన్నారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గొండ అన్నారు.దేశంలోని పరిస్థితిని వాటిని సమీక్ష చేసిన కేంద్ర,రాష్ట్ర కార్మిక సంఘాలు,స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు బిజేపి ప్రభుత్వ ప్రజల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది.ఈ పిలుపులో భాగంగా మేము కూడా మే 20న సార్వత్రిక సమ్మెలో పాల్గొంటామని తెలియజేస్తూ తమరికి సమ్మె నోటీస్ ఇస్తుంది అన్నారు. మండల అధ్యక్షులు రూప్ సింగ్ , కార్యదర్శి సాయిలు,బిచ్కుంద టౌన్ అధ్యక్షులు భూమయ్య , కార్యదర్శి సుశీల భాయ్,వివిధ గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## పౌర్ణమి సందర్భంగా శ్రీ పరంజ్యోతి
# ఆలయంలో ప్రత్యేక పూజ అన్నదానం కార్యక్రమం



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 12:** కామారెడ్డి శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయంలో పురస్కరించుకొని శ్రీ పరంజ్యోతి భగవతీ భగవానల దివ్యపాదుకలకు అభిషేకము అర్చన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది,వంశాభివృద్ధి పూజను నిర్వహించడం జరిగింది. ఈ వంశాభివృద్ధి పూజ యొక్క మహా సంకల్పం ఈ పౌర్ణమి రోజున ఎవరైతే శ్రీ పరంజ్యోతి భగవతి భగవానులను అర్చించి ఆరాధించి ఈ పూజలో పాల్గొంటారు వారి వంశాన్ని రక్షించాలనేటువంటి మహా సంకల్పంతో శ్రీ పరంజ్యోతి అనుగ్రహంతో ఈ కార్యక్రమాన్ని గత సంవత్సరం పైగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. రైల్వే స్టేషన్ రోడ్డులో ఈ రోజు 400 నుండి 500 మంది వరకు అన్న ప్రసాద వితరణ ను చేయడం జరిగింది. పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొనేవారు ప్రతి నెల 251 రూపాయలను ఎర్రం చంద్రశేఖర్ 98496 01438 కు అందజేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పరంజ్యోతి కల్కి భగవతి భగవానుల ఆలయ సేవకులు పాల్గొన్నారు.



# విద్యుత్ అంతరాయం

**బీబీపెట్ మండల్ ప్రజా జ్యోతి మే 12** బి పేట మండల పరిధిలోని బిబిపేట్, తుజాల్పూర్, మల్కాపూర్, యాడారం, కోనాపూర్ గ్రామాలలో 33%ఎజ% లైన్లో వర్షాకాలంలో అంతరాయం జరగకుండా ముందస్తుగా చెట్ల కటింగ్ మరియు సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా మంగళవారం ఉదయం 7.30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పై గ్రామాలలో విద్యుత్ సరఫరాలలో అంతరాయం జరుగుతుందని ప్రజలు సహకరించాలని ఒక ప్రకటనలో దోమకొండ %ూణజు% సుదర్శన్ రెడ్డి తెలిపారు.

## నిఘా కోసం సీసీ కెమెరాలు
# ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం

– ఏ ఎస్ పి చైతన్య రెడ్డి, ఐపీఎస్



**కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ మే 12.** ప్రతి కాలనీలో సీసీ టీవీ కెమెరాలో అవసరమేనని కామారెడ్డి అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి అన్నారు. కామారెడ్డి పట్టణం లోని ఇందిరానగర్ డబల్ బెడ్ రూమ్ ల సముదాయంలో ఏర్పాటు చేసిన 30 సీసీటీవీ కెమెరాలను సోమవారం ఏఎస్పీ చైతన్య రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ప్రజలను అభినందిస్తున్నానన్నారు.



ఈ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం నిజముగా అద్భుతం గా ఉందనీ, కేవలం దిగువ, మధ్య తరగతి కి చెందిన ప్రజలు ముందుకు వచ్చి, తలా కొంత డబ్బు జమ చేసుకుని, మొత్తం అందాజ 2లక్షల రూపాయలతో సోమవారం సీసీటీవీ కెమెరాలు ఏర్పరచుకుని, మాతో ప్రారంభింప చేసి, పోలీస్ లకు సహకరించినందుకు, ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలుపుతున్నాను అన్నారు. సీసీటీవీ కెమెరాలు అనేవి నేర పరిశోధనలో, నేరాలను అరికట్టడం లో, నేరస్థులను పట్టుకోవడం లో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అంతేగాక ఒక్క కెమెరా 100 మంది పోలీస్ లతో సమానం అని పేర్కొన్నారు. గొప్ప పని చేసిన కాలనీ వాసులను ఈ సందర్భంగా అభినందిస్తున్నానన్నారు. ఆర్థికంగా పేదరికం లో ఉన్న కూడా, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కు సహకరించడం గొప్ప మానవతా దృక్పథం అని కొనియాడడం జరిగింది. ఈ విధముగా మిగతా కాలనీ లలో నివసించే ప్రజలు కూడా స్వచందముగా ముందుకు వచ్చి, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించాలని కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ చంద్ర శేఖర్ రెడ్డి, ఎస్సై. శ్రీరామ్, సిబ్బంది కమలాకర్ రెడ్డి, విశ్వనాథ్, అజర్, సంపత్, నర్సారెడ్డి, కాలనీ వాసులు రాజు, ముజాహెద్, షాదుల్, మహిళలు, ఇతరులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# డిగ్రీ విద్యార్థుల్లో అయోమయం

– ప్రభుత్వం స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

– బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 12:** కామారెడ్డి రాష్ట్రంలో డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు అకడమిక్ క్యాలెండర్ కు అనుగుణంగా జరగకపోవడం వల్ల విద్యార్థులందరూ అయోమయంలో వున్నారనీ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు అన్నారు.గత నెల 16వ తేదీ నుండి ప్రారంభం కావాల్సిన 2,4,6 సెమిస్టర్ పరీక్షలని ప్రయివేట్ కళాశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించలేమని తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడం వల్ల కళాశాలలు నడపలేని స్థితిలో ఉన్నామని, పరీక్షలు జరపబోమని కళాశాల యాజమాన్యాలు తెలిపారని అన్నారు. ఈ నెల 14 నుండి పరీక్షలు జరపాలని యూనివర్సిటీ అధికారులు నిర్ణయించిన నేపథ్యంలో,యూనివర్సిటీ పరిధిలోని సుమారు 15 వేల మంది విద్యార్థులు పరీక్షలు యధావిధిగా జరుగుతాయో లేవోనని అయోమయంలో ఉన్నారన్నారు. డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థులు తదుపరి ఉన్నత చదువులు పీజీ,బీఈడీ నోటిఫికేషన్లు వెలువడిన నేపథ్యంలో తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారన్నారు.బడుగు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తు ఉన్నత చదువుల దృష్ట్యా ప్రభుత్వం తక్షణమే ఫీజు బకాయిలు విడుదల చేయాలని, కళాశాలల యాజమాన్యాలు పరీక్షలు సకాలంలో జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సంతోష్, రాము, ప్రభంజన్, రవి, రాజేందర్,కిరణ్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**బాల్కొండ ఆర్సి మే 12 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో ఘనంగా జరిగిన1996-97 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పల్లికొండ జిల్లా పరిషత్ ఉన్నత. పాఠశాల లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థులు అయినా మాణిఖ్యాల శ్రీనివాస్ అద్యకత న జరిగింది ఈ కార్యక్రమం ఆర్గనైజర్ గా చెవున.గంగాధర్ వ్యవహరించారు కార్యక్రమం వివరాలుజ్యోతి ప్రజ్వలనసరస్వతీ మాతకు పూజ తమకు విద్యను అందించి మరణించిన ఉపాధ్యాయులు సుందరయ్య, గంగారాం, వెంకటరమణ, యాకుబ్, కొరకు మౌనం పాటించారు పూర్వ విద్యార్థుల పరిచయ కార్యక్రమం జ్ఞాపకా లు ఉపాధ్యాయుల ఉపన్యాసాలు ఇచ్చారు పిల్లల తొ తమ అనుబంధం, విద్యార్థుల చిలిపి చేష్టలు.వారికి స్ఫూర్తి నింపుతు మాట్లాడినార ఉపాధ్యాయుల కు సన్మాన విద్యార్థులను సన్మానించారుతమతో పాటు చదువు కొని పోలీసు ఉద్యోగం %టా×% సాదించిన నరేష్ ను ఘనంగా సన్మానించారు. లి విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు లైవ్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు, మోహన్, జయచంద్,శ్రీనివాస్, నర్సయ్య, బాలరాజ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.


## పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మంచి మార్కులు
# సాధించిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 12.** కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం రోజున పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థి బొడ్డుపల్లి నాగ అక్షయ 600కు 586 మార్కులు సాధించింది.వీరితో పాటు బి హర్షవర్ధన్ 576,ఎస్ మృణాళిని 572,సిహెచ్ జాహ్నవి 562,బి.అలేఖ్య 562,పి.ఋతిక 555, బి.రామ్ చరణ్ 554, ఆర్ నిశాంత్ 554,మార్కులు సాధించారు.అలాగే 100% ఉత్తీర్ణతతో పాటు 54 మంది విద్యార్థులకు గాను 37 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులను సాధించారు అని శ్రీ చైతన్య పాఠశాల ఆర్ఐ అన్నపూర్ణ కలెక్టర్ కు వివరించారు. అనంతర%శీ% అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాతో ఘనంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ డీన్ భీరేష్ ,పదవ తరగతి ఇంచార్జ్ వసంత్ గౌడ్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## శ్రీ భూలక్ష్మీ మాత పోచమ్మ
# మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం



**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి మే 12** బిబిపేట్ మండలంలోని ఉప్పర్ పల్లి గ్రామంలో శ్రీ భూలక్ష్మి మాత, పోచమ్మ మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో సోమవారం ఉదయం 8 గంటల నుండి శ్రీ అమ్మవారి విగ్రహ ఊరేగింపును భాజా భజంత్రీలతో ప్రధాన వీధుల గుండా చేశారు.గ్రామ దేవతలకు పూజలు జరిపించారు. ఉదయం 9 గంటలకు గురువందనం గోపూజ గణపతి పూజ పుణ్యా వచనం పంచగవ్య ప్రాశాస నంది దేవత పూజ మాతృక పూజ యాగశాల ప్రవేశం అఖండ దీపారాధన రక్షాబంధనం రుత్విక్ వరుణము యోగిని వాస్తు క్షేత్రపాలక నవగ్రహ సర్వతోభద్ర మండల దేవత ఆవాహనం ప్రధాన ఉపచార కలశ స్థాపనం షోడశ ఉపచార పూజ అగ్ని ప్రతిష్ట గణపతి హెూమం స్థాపిత దేవత హెూమములు జరిపించారు సాయంత్రం ఐదు గంటలకు జలాధివాసం రాజోపచార పూజ తీర్థ ప్రసాదం వితరణ జరిపించారు సాయంత్రం 6 గంటలకు బైండ్ల వారి ఆటపాటలతో పురవీధుల గుండా పోచమ్మ బోనాలు తీశామని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## 49వ సారి రక్తదానం చేసిన
# రక్తదాతల సేవా సమితి అధ్యక్షుడు బోనగిరి శివకుమార్




**కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ మే 12.** కామారెడ్డి లోని ఒక ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మానస అనే గర్భిణీ మహిళకు రక్తదానం చేయడమైనది. 2004 సంవత్సరము లో తన ఒక మిత్రుడి తల్లి కి సకాలంలో రక్తం అందగా మరణించడం వల్ల తీవ్ర మనోవేదనకు గురి అయి ఎవరు కూడా రక్తం అందక చనిపోకూడదని ఆపదలో ఉన్న వారికి రక్తం అవసరం ఉంది అని బోనగిరి శివకుమార్ గత 20 సంవత్సరాల నుండి తాను ఇస్తూ తన మిత్రులతో ఇప్పిస్తూ అత్యవసర సమయంలో ప్రతి ఒక్కరు కూడా రక్తం ఇవ్వాలని రక్తదాతల సేవా సమితి ని ఏర్పాటు చేసి అందులో రక్తదానం యొక్క ఆవశ్యకత రక్తదానం చేస్తే కలుగు ప్రయోజనాలు నేటి యువతరానికి రక్తదానం యొక్క విలువలు ప్రయోజనాలు ప్రత్యేకమైన మోటివేషనల్ క్లాసుల ద్వారా తెలియజేస్తూ రక్తం అవసరం ఉన్న పేషంట్ బంధువులకి రక్తం ఇస్తే కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ కామారెడ్డి తో పాటు, నిజామాబాద్ మెదక్,హైదరాబాద్,కరీంనగర్ జిల్లా లో కొన్ని వేల మందికి రక్తం సకాలంలో అందించడం జరిగింది మరియు డెంగ్యూ ఫీవర్ సమయంలో వందల మందికి ఎస్డిపి ప్లేట్లేట్స్,కరోనా సమయంలో ప్లాస్మా సకాలంలో అందించి ప్రాణాలను కాపాడడం జరిగింది. రక్తం ఇవ్వడం అంటే ఎదుటి వారికి పునర్జన్మ నివ్వడమే అని నేటి యువతకు తెలియజేస్తూ మన రక్తదాతల సేవ సమితి తెలంగాణ రాష్ట్రంలోనే కామారెడ్డి జిల్లా ను మొదటి స్థానంలో ఉంచింది. మేము ఫోన్ చేయగానే స్వచ్ఛందంగా వచ్చి రక్తం ఇస్తున్న ప్రతి రక్తదాతకు జిల్లా రక్తధాతల సేవా సమితి తరుపున ప్రతి ఒక్క రక్తదాత కు నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ వారికి ధన్యవాదాలుతెలియజేశారు .ఈ కార్యక్రమంలో పేషంట్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.ప్రతి ఒక్కరం రక్తదానం చేద్దాం అందరితో చేయిద్దాం మనకు సాధ్యమైనంతవరకు ప్రతి ప్రాణాన్ని కాపాడుదాం

# చేపల వేటకు వెళ్లి పాముకాటుకు గురై వ్యక్తి మృతి

**నాగిరెడ్డిపేట్,మే12(ప్రజాజ్యోతి):** చేపల వేటకు వెళ్లి పాముకాటుకు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని అచ్చాయిపల్లి గ్రామంలో చేసుకుంది.ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బెస్త అశోక్(47) చేపల పడుతూ జీవించేవాడని ఆదివారం గ్రామ శివారులోని ఊర చెరువులోకి చేపలు పట్టడానికి వెళ్లి ఊర చెరువులో వలపరిచి ఒడ్డున పడుకొని ఉండగా ఏదో గుర్తుతెలియని విషపుపాము కాటు వేసిందని గుర్తించిన అశోక్ కుటుంభ సభ్యులకు తెలుపగా వెంటనే ప్రథమ చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా సోమవారం మృతి చెందాడని భార్య భారతి ఫిర్యాదులో పేర్కొన్నారు.భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు.



## కార్మికులకు అన్నివేళలా అందుబాటులో ఉంటాం

అందోలు, (ప్రజాజ్యోతి):
కార్మికుల అవసరాలలో అన్నివేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తామని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 యూనియన్ జోగిపేట డివిజన్ కి నూతన



కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎన్నికైన ఎ.నాగరాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 యూనియన్ జోగిపేట డివిజన్ ఎన్నికలు సోమవారం డివిజన్ భవనం జోగిపేటలో జరిగాయి. అధ్యక్షులుగా బి.నర్సింలు, కార్యదర్శిగా యం. సాయిలు, కార్యనిర్వహక అధ్యక్షులుగా ఎ.నాగరాజు, కోశాధికారిగా జనార్ధన్ ఎన్నికైనారు. ఈ సమావేశానికి రాష్ట్ర కంపెనీ కార్యదర్శి కె భూపాల్ రెడ్డి, ప్రాంతీయ అధ్యక్షులు డి.వీరయ్య, ప్రాంతీయ కార్యదర్శి పి శ్రీకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు హెచ్ శ్రీనివాస్, లక్ష్మయ్య, ఈశ్వరప్ప లు పాల్గొన్నారు. యూనియన్ ఎన్నికల తమ యూనియన్ కు చెందిన అభ్యర్థులు గెలుపు లో సహరించిన ప్రతి యూనియన్ సభ్యునిక ధన్యవాదాలు తెలియజేసారు.

## గృహ సందర్శనలు చేసి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి

### నర్సాపూర్ ప్రాజెక్ట్ ఐసిడిఎస్, సిడిపిఓ, హేమా భార్గవి

శివ్వంపేట ప్రజాజ్యోతి మే 12
అంగన్వాడీ టీచర్లు గృహ సందర్శన నిర్వహిస్తూ పిల్లల తల్లిదండ్రులకు ఆరోగ్యం పై



అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని నర్సాపూర్ ప్రాజెక్టు ఐసిడిఎస్,సిడిపిఓ హేమా భార్గవి సూచించారు.సోమవారం నాడు శివ్వంపేట మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లతో కలిసి సమావేశం నిర్వహించారు. అంగన్వాడీ లబ్ధిదారుల గృహ సందర్శన ద్వారా అంగన్వాడీ కేంద్రంలో( టి ఎల్ ఎం ) టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ సామాగ్రి వారి ఇంటి వద్దకు తీసుకువెళ్లి అంగన్వాడీ కేంద్రాల్లో చేసే కార్యక్రమాల గురించి తల్లిదండ్రులకు వివరించి పేర్లు నమోదు పెంచాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా తక్కువ బరువు ఉన్న పిల్లలను స్వయంగా ఎత్తు బరువులు చూసి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది,అనంతరం సిడిపిఓ హేమా భార్గవి అంగన్వాడీ టీచర్లతో మాట్లాడుతూ పిల్లలు వయసుకు తగ్గ ఎత్తు,బరువు,ఉన్నది లేనిది పరిశీలించాలన్నారు.పిల్లల వయసుకు తగ్గ బరువు, లేనట్లయితే అదనపు ఆహారం అందించేలా కృషి చేయాలి అన్నారు.అంగన్వాడి టీచర్లు లబ్ధిదారుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తప్పకుండా చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు.అంగన్వాడి సేవలను లబ్ధిదారులు సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ సంతోష,అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ వెల్ఫేర్ సొసైటీ నూతన అధ్యక్షుడిగా కనుగుల లక్ష్మయ్య ఎన్నిక

చిన్నకోడూర్, మే 12 ( ప్రజాజ్యోతి):



మండల కేంద్రంలోని టీచర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలోని సోమవారం రోజు మండల కమిటీ ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కనుగుల లక్ష్మయ్య,గౌరవ అధ్యక్షులు రామిని. .మల్లేశం,ఉపాధ్యక్షులు రాగిరీ. ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పిన్నింటి.అన్నమారెడ్డి, కార్యదర్శి గొట్టిపర్తి.జానకి రాములు, ఆర్థిక కార్యదర్శిగా ఎండి. అజిత్, కార్యవర్గ సభ్యులు ఖాతా. రాజనర్సయ్య, గుడిమల్ల. రవి, ఆడిటింగ్ కమిటీ సభ్యులు.. గొట్టుపర్తి. రంగరాజేశం, రామిని. రాజేశం,ఎన్నికయ్యారు.

## ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :
కొండపాక మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం



రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మర్పడగ గ్రామానికి చెందిన లగిశెట్టి నరేష్, ఉపాధ్యక్షులుగా ఎన్ రాజు, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ విష్ణు, కోశాధికారిగా లక్ష్మణ్, సలహాదారులుగా సంజీవ్, సురేందర్, కార్యవర్గ సభ్యులుగా సురేష్, పరమేశ్వర్, బాలరాజు, కరుణాకర్, మోహన్, భాను ప్రసాద్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## సన్మానం..

నంగునూరు (ప్రజా జ్యోతి )
నంగునూరు మండల నర్మేట గ్రామం లో జరుగుతున్న శ్రీ సీతారామ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, గణబోయన గణేష్, ఆలయ కమిటీ సభ్యులు సన్మానించడం జరిగింది




# అంగరంగ వైభవంగా రేణుకా మాత కల్యాణం

### అమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి
### బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్

కొల్చారం (ప్రజాజ్యోతి):
ఆదిశక్తి పరాశక్తి అమ్మ రేణుకా మాత జమదగ్నిల వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఐదవ







వార్షికోత్సవం పురస్కరించుకొని సోమవారం నాడు మండల కేంద్రమైన కొల్చారం రేణుక మాత ఆలయ ప్రాంగణంలో రంగంపేట ఆశ్రమ పిఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆశీస్సులతో కనులవిందుగా శ్రీ రేణుకా మాత జమదగ్నిల కళ్యాణ మహోత్సవం గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ పురోహితులు కోలాచల శ్రీనివాస్ శర్మ ఆలయ పూజారి కృష్ణ శర్మ మంత్రోచ్చాహారణలతో కళ్యాణ మహోత్సవం జరుగగా కళ్యాణం పై గౌడ సంఘ సభ్యులు పాల్వంచ సభిత శ్రీధర్ గౌడ్ దంపతులు కళ్యాణం పై కూర్చుని కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా ఉదయం అమ్మ వారికీ ఆలయ పూజారి చల్లూరి కృష్ణ అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు. అలాగే నల్గొండ చౌటుప్పల్ కు చెందిన అనిత శేఖర్ గౌడ్ లు అమ్మ వారికీ బంగారు ముక్కు పుడక ను అందజేశారు.కళ్యాణ మహోరీత్సవంలో జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ లుపాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వారిని సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం గౌడ సంఘం సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం కొల్చారం గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆలయాన్ని నిర్మించి ప్రతి సంవత్సరం అమ్మవారి కళ్యాణం, బోనాల నిర్వహణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్న గౌడ సంఘ సభ్యులను ఆయన అభినందించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. అన్నదాన వితరణ లో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ పెద్దలతో పాటు తదితర గ్రామాలనుండి విచ్చేసిన పెద్దలకు గౌడ సంఘ సభ్యులు ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఉత్సవ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కరెంటు ఉమాదేవి గౌడ్,మాజీ ఎంపిటిసి సభ్యులు అరుణ కృష్ణ గౌడ్, శివ కుమార్ గౌడ్ , గౌడ సంఘ సభ్యులు రామకృష్ణ గౌడ్, దుర్గ గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు పంతులు హరీష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పల్లె రవికాంత్, గిరిజన మోర్చా అధ్యక్షులు పూల్ సింగ్, అరుణ్ గౌడ్, మలావత్ అంజా, కురుమ మానయ్య, జిల్లా నాయకులు నారాయణరెడ్డి, వెల్మకన్నె రాజేందర్, గుండం శంకర్, వెంకట్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, కిరణ్ గౌడ్,వెంకట్ గౌడ్, రాజేందర్ గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్,రామా గౌడ్, పాపా గౌడ్,లక్ష్మణ్ గౌడ్, ఉపేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, యాద గౌడ్,గణేష్ గౌడ్, నారగౌడ్,శేఖర్ గౌడ్,అరుణ్ కుమార్ గౌడ్, ప్రతాప్ కుమార్ గౌడ్,క్రాంతి గౌడ్, దిక్షిత్ గౌడ్, సజయ్ గౌడ్, గ్రామపెద్దలు జూలకంటి సంగమేశ్వర్, ప్రభాకర్,దేవన గారి శేఖర్,సొసైటీ చైర్మన్ మనోహర్, మాజీ ఉప సర్పంచ్ లు చిన్న రాములు, వై కృష్ణ తదితర భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## అమర జవాన్లకు నివాళులర్పించిన ఎన్ఎచ్ఆర్సీ

శివ్వంపేట ప్రజాజ్యోతి మే 12:
పాకిస్తాన్,భారత దేశానికి మధ్య జరిగిన యుద్ధంలో అసువులు బాసిన అమర జవానులకు జాతీయ మానవ హక్కుల కమిటీ




(ఎన్హెచ్ఆర్సి) మెదక్ జిల్లా అధ్యక్షులు ముల్కల సాయి ప్రసాద్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఎలక్ట్రికల్ భవనంలో జరిగిన సమావేశానికి ఎన్ఎచ ఆర్సి.రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా భద్రయ్య మాట్లాడుతూ దేశంలోని ప్రతి పౌరుడు తమ హక్కులను, బాధ్యతలను తెలుసుకోవాలని, దేశంలో రోజురోజుకు పెరుగుతున్న అవినీతి అక్రమాలపై బాధ్యతగల భారత పౌరులుగా ప్రతి ఒక్కరూ స్పందించాలని,అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం తమ సంస్థ చేస్తున్న ప్రయత్నాలలో మేధావులు, విద్యావంతులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు తమ వ్యక్తిత్వాన్ని శక్తివంతంగా తయారు చేసుకుని సమాజ అభివృద్ధిలో, దేశాభివృద్ధిలో నాయకులుగా తోడ్పాటు అందించాలని ఆయన కోరారు.సమాజం,సంఘం అంటే తెలియని వాళ్ళు కూడా సంఘాలు సంస్థలు పెట్టుకొని తమ వ్యక్తిగత స్వార్థం కోసం వినియోగించుకుంటున్నారని దీనివల్ల ప్రజల్లో అయోమయం నెలకొనే పరిస్థితులు వచ్చాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంఘాలను,సంస్థలను ఉపాధిగా మార్చుకునే వ్యక్తులను సమాజం గుర్తిస్తున్నదని ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు.బలమైన లీగల్ ప్రొసీజర్ తో ప్రోటోకాల్ సిస్టంతో ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తమ సంస్థ నిర్విరామ కృషి చేస్తున్నది ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నేషనల్ కన్వీనర్ ఆర్కే ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పాముల నారాయణ,తోట రాజయ్య,రాష్ట్ర కార్యదర్శి బొమ్మిడాల మురళి,సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పల్లె రాజు ముదిరాజ్, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలాస ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బబ్బురి వెంకటేష్, పోగుల రాధాకృష్ణ,ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ కోడిపాక రవి,పలు మండలాల అధ్యక్షులు సంద్ర సుదర్శన్,దామోదర్ పాటు జిల్లాలోని అన్ని మండల కమిటీల ప్రతినిధులు,పాల్గొన్నారు.

## నర్మెటలో నూతన గౌడ సంఘం ఎన్నిక

నంగునూరు (ప్రజా జ్యోతి):
నంగునూరు మండలం నర్మెట్ట గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా బంధారం యాదగిరి గౌడ,సంఘం సభ్యులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా నాగిళ్ల చంద్ర శేఖర్ గౌడ్,





డైరెక్టర్ గా వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్ దామక్కపల్లి బాలవ్వ వీరన్నపేట అంజవ్వలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షునిగా యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ధ్రువీకరిస్తూ నియామక పత్రాన్ని కోపరేటివ్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు యాదగిరి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్న సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సంఘ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఐక్యతతోనే గౌడ్ అన్నల హక్కులను సాధించుకోవచ్చని తెలిపారు. ఎన్నికల అధికారులుగా కో-ఆపరేటివ్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ , యాదగిరి, కోఆపరేటివ్ సూపరిండెంట్ వర్మ వ్యవహరించారు, ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర


### ప్రభుత్వం పక్షాన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం
### ప్రాంత ప్రజలకు కొంగు బంగారంగా ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదం
### అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, మే 12 (ప్రజా జ్యోతి):
హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలలో భాగంగా అమ్మవారి కళ్యాణం సందర్భంగా ప్రభుత్వం తరపున రాష్ట్ర రవాణా, బీసీ





సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ వైశాఖ పౌర్ణమి నుండి హుస్నాబాద్ ఎల్లమ్మ ఉత్సవాలు బోనాలు ప్రారంభమయ్యాయి అన్నారు. మళ్ళీ పౌర్ణమి వరకు జరిగే ఉత్సవాలు లక్షలాది మంది పాల్గొని అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారన్నారు. హుస్నాబాద్ నాయకులు ప్రజలంతా మీకు ఆతిధ్యం ఇచ్చి ఇందులో భాగస్వామ్యం అవుతున్నారన్నారు. ప్రభుత్వం పక్షాన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు కొంగు బంగారం గా ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదం ఇస్తుంది అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశాం అన్నారు. కాకతీయుల కాలం నాటి నుండి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నుండి హుస్నాబాద్ ఎల్లమ్మ కీ చరిత్ర ఉందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నాం అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం అంతా మంచిగా ఉండాలని కోరుకున్న అని తెలిపారు. ఎల్లమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. బోనాలు, పట్నాలు, ఒడిబియ్యం



కార్యక్రమాలు జరుపుకుంటారు అని తెలిపారు. అందరూ సుభిక్షంగా ఉండాలని ఎల్లవ్వ తల్లి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని వేసుకుంటున్న అని వెల్లడించారు.

## హుస్నాబాద్ డివిజన్ నూతన ఏసిపి గా బాధ్యతలు చేపట్టిన సదానందం

హుస్నాబాద్, మే 12 (ప్రజా జ్యోతి):
హుస్నాబాద్ డివిజన్ నూతన ఏసిపి గా సదానందం సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా





కలిసి పుష్పగుచ్చం అందించారు. అనంతరం సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ను కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అభినందించి హుస్నాబాద్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. అసాంఘిక కార్యక్రమాల జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, పిడిఎస్ రైస్, ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలన్నారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా విసబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని తెలిపారు.

## బొడ్రాయి పండుగకు రూ.లక్ష విరాళం అందజేసిన పట్నం అవినాష్ రెడ్డి

– ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన నాందార్ కాన్ పేట్ గ్రామస్తులు



షాబాద్ మే12(ప్రజా జ్యోతి) : షాబాద్ మండలంలోని నాందార్ ఖాన్ పేట్ గ్రామంలో ఈ నెల 19వ తేదీన నిర్వహించే బొడ్రాయి పండుగకు హాజరుకావాలని షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి ని సోమవారం గ్రామస్తులు కలిసి ఆహ్వానించారు. అనంతరం బొడ్రాయి పండుగకు తన వంతు ఆర్థిక సహాయంగా అవినాష్ రెడ్డి గారు రూ. లక్ష విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్న నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ పొన్న వెంకటరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసిన ఎరుకుల మల్లేష్ గౌడ్



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి : హస్తినాపురం డివిజన్ లో వివిధ కాలనీలో సమస్యలపైన హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి సీనియర్ నాయకులు సామ రంగారెడ్డి తో కలిసి ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి వివిధ కాలనీల సమస్యలు తీసుకెళ్లడం జరిగింది. దాదాపు 16 కాలనీలో వివిధ సమస్యలు తో ప్రజానీకం ఇబ్బంది పడుతున్నారని ఈ సందర్భంగా వినతి పత్రం అందజేశారు సిసి రోడ్లు డ్రైనేజ్ వ్యవస్థ సీసీ కెమెరాలు కమ్యూనిటీ హాల్స్ స్మశాన వాటిక వంటి ఎన్నో అంశాల మీద చర్చించారు ఈ సమస్యలు పై చెప్పడం తో ఎంపీ వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు గజ్జల రాము గౌడ్, కిరణ్ రెడ్డి, కంది శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ యాదవ్, బాలరాజ్, నవనీత్ మరియు తదితరులు పాల్గొన్నారు జరిగింది.

## సోనాటా సాఫ్ట్‌వేర్ ఆధునిక సదుపాయాలతో కూడిన సరికొత్త కేంద్రం ప్రారంభం

– కొత్తగా 5,000 ఉద్యోగాల సృష్టి లక్ష్యమని ప్రకటన





శేరిలింగంపల్లి, మే 12 (ప్రజా జ్యోతి): ఆధునికీకరణ, ఇంజినీరింగ్ రంగంలో అగ్రగామిగా ఉన్న సోనాటా సాఫ్ట్‌వేర్ హైదరాబాద్ లో తన కొత్త సాంకేతిక కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని వంశిరామ్ సువర్ణ దుర్గా టెక్ పార్క్‌లో 2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఈ సదుపాయం, ఆవిష్కరణకు ఊతమివ్వడమే కాక, గ్లోబల్ డెలివరీ సామర్థ్యాన్ని విస్తరించేందుకు కొత్త తరాల డిజిటల్ ప్రతిభను అభివృద్ధి చేయడానికి అనుగుణంగా నెలకొల్పడం జరిగింది. ఈ వ్యూహాత్మక విస్తరణ, భవిష్యత్‌కు అనుగుణంగా టెక్నాలజీ సొల్యూషన్స్ అందించాలనే సోనాటా సాఫ్ట్‌వేర్ ప్రయత్నాలను మరింత బలపరుస్తుంది. రాబోయే మూడు నుంచి ఐదు సంవత్సరాలలో, దీని ద్వారా 5,000 కి పైగా టెక్నాలజీ ఉద్యోగాలను కల్పించే అవకాశం ఉంది. ఇది డిజిటల్ ఇంజినీరింగ్, సహవికాసం ఆధునిక టెక్నాలజీ అభివృద్ధికి కీలక కేంద్రంగా సేవలందించనుంది. ఈ కేంద్రాన్ని ప్రారభించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్ లో సోనాటా సాఫ్ట్‌వేర్ కొత్త సెంటర్ ప్రారంభించడం,అగ్రగామి సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం చేయి చేయి కలపి పనిచేస్తున్నది అనడానికి నిదర్శనం. హైదరాబాదును గ్లోబల్ టెక్ హబ్‌గా నిలబెట్టేందుకు ఇలాంటి సంస్థల విస్తరణ ఎంతో కీలకం" అన్నారు. సోనాటా సాఫ్ట్‌వేర్ మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ సమీర్ ధీర్ మాట్లాడుతూ... ఈ కేంద్రం మా అభివృద్ధి ప్రయాణంలో కీలక మైలురాయిగా నిలుస్తుంది. విశ్వసనీయ ఆవిష్కరణలతో పాటు గా ప్రతిభావంతుల్ని ఆకర్షించేందుకు హైదరాబాద్ అనువైన ప్రదేశం. ఇది మా క్లయింట్లతో సహకారాన్ని మరింత బలపరచి, విలువ ఆధారిత పరిష్కారాల డెలివరీని వేగవంతం చేస్తుంది అని అన్నారు.

## విక్రమ్ రావుకు జర్నలిస్టు నేతల అక్షర నివాళి

– ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు విక్రమ్ రావు హఠాన్మరణం



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి : ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు కోటంరాజు విక్రమ్ రావు హఠాన్మరణం చెందారు. సోమవారం ఉదయం లక్నోలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన వయసు 82 సంవత్సరాలు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు. విక్రమ్ రావు తెలుగు వారు. చాలా కాలంగా ఢిల్లీ, లక్నోల్లో వివిధ పత్రికల్లో జర్నలిస్టుగా, ఎడిటర్ గా పనిచేసిన ఆయన ఉత్తర ప్రదేశ్ లోని లక్నోలో స్థిరపడ్డారు. జర్నలిస్టుల హక్కుల కోసం ఆయన దాదాపు నాలుగు దశాబ్దాలుగా పోరాడుతున్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడిగా నాలుగు పర్యాయాలు పని చేసిన ఆయన దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై అనేక పోరాటాలు చేశారు. 1984 నుంచి ఆరు సార్లు ఐఎఫ్ డబ్ల్యూజే కు అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడుగా కొనసాగుతున్న విక్రమ్ రావు సమాజంలోని సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై అనేక రచనలు చేశారు. నలభై ఏళ్లలో దాదాపు 200లకు పైగా పుస్తకాలు రాశారు. విక్రమ్ రావు మృతికి రాచకొండ ప్రెస్ క్లబ్ రాష్ట్ర కమిటీ తీవ్ర సంతాపం తెలియజేసింది. విక్రమ్ రావు మరణం జర్నలిస్టుల ఉద్యమానికి తీరని లోటని రాచకొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అశోక్ కుమార్ గౌడ్ పొట్లపల్లి పేర్కొంటూ, ఆయన మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ, తెలుగు వారైన విక్రమ్ రావు జర్నలిజంలో దాదాపు నలభై ఏళ్లుగా అనేక హోదాల్లో పని చేసి జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్నారని అన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ నాయకుడుగా, అధ్యక్షుడుగా నలభై ఏళ్లు దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఉద్యమాన్ని విస్తరించి జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న విక్రమ్ రావు మరణం జర్నలిస్టు ఉద్యమానికి తీరని లోటని పేర్కొంటూ ఆయనకు రాచకొండ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు సానెం శ్రీనివాస్ గౌడ్, పర్వతాలు నంబి,రామకృష్ణ గౌడ్ పలువురు జర్నలిస్టు నేతలు అక్షర నివాళులర్పించారు.

# రూ.27 కోట్లతో ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి







పరిగి, మే 12 (ప్రజాజ్యోతి) : పరిగి పట్టణంలో రూ.27 కోట్ల టీవీవీపీ నిధులతో అత్యాధునిక వసతి సౌకర్యాలతో 30 పడకల నుంచి 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా స్థాయి పెంచుట కొరకు ఆస్పత్రి నిర్మాణ పనులకు సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, కుటుంబ సంక్షేమం,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ అత్యాధునిక వసతులతో నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలన్న ఉద్దేశంతో 30 పడకల సి హెచ్ సి నుండి 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా స్థాయి పెంచుట కొరకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజా నరసింహ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే మంత్రి స్పందించి ఆస్పత్రి నిర్మాణానికి 27 కోట్లను మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందని, నియోజకవర్గ ప్రజల తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపుతూ గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఐదు కోట్లతో 30 పడకల ఆసుపత్రికి నిర్మించడం జరిగిందని అత్యవసర చికిత్స గురించి డయాలసిస్ ఇలాంటి అలాగే ఆధునిక సదుపాయాలు కల్పించుటకు పేద ప్రజలకు మెరుగన్న వైద్యం అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి సహకారంతో ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ని డయాలసిస్ 5 బెడ్ లను కేటాయించాలని కోరారు. ఈ మధ్యకాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకుని మరణిస్తున్నారు. అందులో ఎక్కువ శాతం మంది సరైన సమయంలో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారని, ఈ హాస్పిటల్ నిర్మాణం పూర్తయితే ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉంటాయి అని ఎమ్మెల్యే తెలిపారు. మంత్రి దామోదర్ రాజా నరసింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్య సమస్యలను తీర్చడానికి యెన్నో నిధులు మంజూరు చేస్తూ ఆసుపత్రులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. ప్రస్తుత జీవన శైలికి ప్రజలు అనారోగ్యానికి పాలవుతున్నారని డయాలసిస్ కేసులు పెరుగుతున్నాయని, ప్రజలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 5 నుండి 10 బెడ్ల వరకు డయాలసిస్ సేవలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయించింది, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర చికిత్స కోసం ఆసుపత్రికి చేరే సమయం (గోల్డెన్ అవర్) 18 నిమిషాల నుంచి 14 నిమిషాల వరకు చేయగలిగాము 108 అంబులెన్సులు 233 సీఎం రేవంత్ రెడ్డి కొద్దిరోజుల క్రితం ప్రారంభించి ప్రజలకు 108 సేవలు అందిస్తున్నారని తెలిపారు. మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతన 8 మెడికల్ కళాశాలలు, 400 సీట్లు 16 నర్సింగ్ కళాశాలలు, ప్రతి ప్రాంతానికి ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయడమనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన అని, నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు పిహెచ్ సి సెంటర్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరడం జరిగింది దానిపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గత ప్రభుత్వం హామీలను కాగితాలకే పరిమితం చేసింది, మా ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని తెలిపారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఎంఆర్ఐ ఉండాలని ప్రభుత్వం నిర్ణయించిందని, వికారాబాద్ జిల్లా కేంద్రంలోనూ ఎంఆర్ఐ స్కాన్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ మధ్య కాలంలోనే రెండు నిర్ణయాలను తీసుకుని చరిత్ర సృష్టించింది ఎస్సీ వర్గీకరణ అనేది అంబేద్కర్ ఆశయ సాధనలో ఒక భాగం అని, కుల గణన చేపట్టడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర కమిషనర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరుశురాం రెడ్డి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణా, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, డియంహెచ్ఓ డిసిహెచ్ఎస్, మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, అల్పటిఅశోక్, సురేందర్ ముదిరాజ్, కేఎం నారాయణ, జితేందర్ రెడ్డి ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 95 లక్షల విలువైన 310 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను సైబరాబాద్ పోలీసులు స్వాధీనం





శేరిలింగంపల్లి, మే 12 (ప్రజాజ్యోతి): డి సి పి క్రైమ్స్ ఎల్. సి. నాయక్ పర్యవేక్షణలో, సైబరాబాద్ పోలీసుల సిసిఎస్, ఐటి సెల్ సోషల్ మీడియా బృందాలు మొబైల్ ఫోన్ రికవరీ యొక్క 7వ దశను విజయవంతంగా పూర్తి చేశాయి. గత 30 రోజుల్లో, వారు సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ఉపయోగించి 310 దొంగిలించబడిన పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ?95 లక్షల విలువైన స్వాధీనం చేసుకున్న ఫోన్‌లను సోమవారం సైబరాబాద్ కమిషనర్ కార్యాలయంలో వాటి నిజమైన యజమానులకు అప్పగించారు. పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో లేదా అన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో అందుబాటులో ఉన్న సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా వెంటనే నివేదించడం యొక్క ప్రాముఖ్యతను డిసిపి నొక్కి చెప్పారు. మొబైల్ ఫోన్‌లు సున్నితమైన సమాచారం మరియు విలువైన జ్ఞాపకాలను నిల్వ చేస్తాయని, వాటి రికవరీని అత్యంత ప్రాధాన్యతగా మారుస్తుందని ఆయన హైలైట్ చేశారు. సి ఈ ఐ ఆర్ పోర్టల్ త్వరిత రికవరీని సులభతరం చేయడమే కాకుండా దొంగిలించబడిన పరికరాల దుర్వినియోగాన్ని నిరోధించడంలో కూడా సహాయపడుతుంది. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అనుమానాస్పద లేదా గుర్తించబడని లింక్‌లపై క్లిక్ చేయకుండా ఉండాలని ఆయన ప్రజలను కోరారు. అవగాహన పెరుగుతున్నప్పటికీ, దొంగతనం తర్వాత వారి మొబైల్ డేటాను రక్షించుకోవడం గురించి చాలా మందికి ఇప్పటికీ అవగాహన లేదు. నివాస కాలనీలు మరియు కమ్యూనిటీ ప్రదేశాలలో సిసి టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని డిసిపి సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో, డీసీపీ క్రైమ్స్ జోన్ వారీగా రికవరీ వివరాలను సిసిఎస్ మాధాపూర్ 80 ఫోన్లు,సిసిఎస్ బాలానగర్ 65, సిసిఎస్ మేడ్చల్ 55, సిసిఎస్ రాజేంద్రనగర్ 55, సిసిఎస్ శంషాబాద్ 55లను స్వాధీనం చేసుకున్నట్లు పంచుకున్నారు. స్వీకర్తలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పోలీసులు వారి సత్వర మరియు సమర్థవంతమైన చర్యకు ధన్యవాదాలు తెలిపారు. మరొక గ్రహీత

### సంబంధిత యజమానులకు మొబైల్ ఫోన్‌ల అప్పగింత

ఇలా పంచుకున్నారు,నేను డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాను. రెండు నెలల క్రితం,డెలివరీ చేయడానికి వెళుతుండగా నా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాను. నేను పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాను. కొంతకాలం తర్వాత, నా ఫోన్ దొరికిందని తిరిగి ఇస్తామని వారు నాకు తెలియజేశారు. సైబరాబాద్ పోలీసులు వారి సత్వర ప్రతిస్పందనకు నేను నిజంగా కృతజ్ఞుడను. ఆరు నెలల క్రితం,నేను మొదటిసారి నా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాను, పోలీసులు దానిని విజయవంతంగా తిరిగి పొందారు. రెండు నెలల క్రితం, నా ఫోన్ మళ్ళీ దొంగిలించబడింది. ఈసారి నాకు అది తిరిగి లభించదని నాకు ఖచ్చితంగా తెలుసు. అయితే, నేను సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఈ నష్టాన్ని నివేదించాను మరియు నాకు ఆశ్చర్యంగా, సైబరాబాద్ పోలీసులు మరోసారి దానిని త్వరగా స్వాధీనం చేసుకుని నాకు తిరిగి ఇచ్చారు. సైబరాబాద్ పోలీసుల అద్భుతమైన కృషికి నేను వారికి నిజంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. డీసీపీ క్రైమ్స్ ఎల్.సి.నాయక్,సిసిఎస్, ఏసీపి కె. శశాంక్ రెడ్డి, ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు, మాధపూర్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్, శంషాబాద్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ పవన్, బాలానగర్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ రాజు,మేడ్చల్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ దాలినాయుడు,సోషల్ మీడియా ఎస్సై శశిధర్, ఏఎస్ఐ లు, హెడ్ కానిస్టేబుళ్లు, మహిళా పోలీసు కానిస్టేబుళ్లు, ఐటీ సెల్ బృందం సి సి ఎస్ సిసిఎస్ బృందం మొబైల్ ఫోన్‌లను తిరిగి పొందడంలో అత్యుత్తమంగా పనిచేసినందుకు వారి కృషిని కూడా ప్రశంసించారు.

# అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఘనంగా నిర్వహించిన తాడిబోయిన రామస్వామి


శేరిలింగంపల్లి, మే 12 (ప్రజాజ్యోతి) : లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో గల పద్మ అపార్ట్ మెంట్ నందు అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధునిక నర్సింగ్ వ్యవస్థాపకురాలు ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేసి, క్రొవ్వొత్తి వెలిగించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య అధర్ హబీబ్ సిద్ధిఖీ,స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, హెచ్ సి యు, అతిథులుగా డాక్టర్ బి.సి. రామన్న సత్యసాయి సేవా సమితుల కన్వీనర్, ఇ. దేవానంద్ యాదవ్ – సోషల్ వర్కర్ లు విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రపంచ ఆరోగ్య సంస్థవారు మే 12వ తారీఖున ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరము ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరము మన నర్సులు మన భవిష్యత్తు'అనే నినాదంతో నిర్వహిస్తున్నారు. మానవులకు సేవ చేయడానికి భగవంతుడు కల్పించిన అవకాశమే వైద్య రంగం. దీనిలో ప్రధానమైనది నర్సింగ్ వృత్తి. రోగులకు వైద్యులు ఇచ్చే ఔషధము ఎంత ముఖ్యమో, నర్సులు చేసే సేవకూడా అంతే ముఖ్యం అని అన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ 1812 మే 12వ తేదీన ఇటలీలో ఒక సంపన్న కుటుంబంలో జన్మించింది. ఆ రోజులలో వైద్యశాలలు శుచి,శుభ్రతలు లేకుండా అధ్వాన్న స్థితులలో ఉండేవి. నైటింగేల్ తన తల్లిదండ్రుల అభీష్టానికి వ్యతిరేకంగా సేవ చేయడానికే నర్సింగ్ వృత్తిని ఎంచుకొని జర్మనీ, ఐర్లాండులలో పనిచేసి అక్కడ వైద్యశాలల పరిస్థితులలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి మెరుగు పరిచింది. తిరిగి లండను వచ్చి అక్కడి హాస్పటళ్ళలో పరిశుభ్రతకు ప్రాధాన్యతతో



పాటు రోగులకు పౌష్టికాహారాన్ని అందించే ఏర్పాటు చేసింది. 1854 క్రిమియాలో ఘోర యుద్ధం జరిగింది. తోటి నర్సులను కూడగట్టుకుని ఆ యుద్ధంలో క్షతగాత్రులైన సైనికులకు నిరుపమానమైన సేవలు అందించింది. ఎంతో గుండె నిబ్బరముతో చిమ్మ చీకట్లలో చిరుదీపం వెంట తీసుకొని వెళ్ళి రోగులకు సేవలందించి, వారిలో బ్రతుకుతాము అనే ఆశలు చిగురింపజేసింది. ఆమె నోట్స్ ఆన్ హస్పటల్స్, నోట్స్ ఆన్ నర్సింగ్ అనే గ్రంథాలను వ్రాయడమే కాకుండా విక్టోరియా రాణికి అలాగే ప్రభుత్వ అధికారులకు హాస్పిటల్స్ బాగుకొరకు అభ్యర్థనలను పంపేది. నాటినుండి నర్సింగ్ వృత్తికి ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం ప్రారంభమయింది. 1860 సంవత్సరము జూన్ 24న ట్రైనింగ్ స్కూల్ ఫర్ నర్సెస్ అనే సంస్థను లండనులో స్థాపించింది. ఆమెను మదర్ ఆఫ్ మోడ్రన్ నర్సింగ్ గా గుర్తించారు. ఆవిడ భారతదేశానికి కూడా యితోధిక సేవలందించారు. 1859వ సంవత్సరములో విక్టోరియా రాణి ఆరోగ్య సంస్కరణల కొరకు ఒక కమీషనును నియమించింది. ఫ్లోరెన్స్ నైటింగేల్ సూచనలు, సలహాల మేరకు భారతదేశంలో శానిటరీ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆవిడ నర్సింగ్ వృత్తికి చేసిన సేవలకు గుర్తింపుగా ఆవిడ జన్మదినమైన మే 12వ తారీఖునాడు అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా నిర్వహించుకుంటున్నాము. నేటి యువ నర్సులు ఆవిడ జీవితాన్ని ఆదర్శంగా తీసికొని, రోగులకు మరింత మెరుగైన సేవలు అందించాలి అని కోరారు. కనిపించే దేవుళ్ళు వైద్యులైతే, కాపాడే దేవతలు నర్సులు అని కొనియాడారు. తదనంతరం నర్సుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మానవసేవే మాధవసేవగా భావించి రోగులపట్ల ప్రేమానురాగాలు చూపిస్తూ వివిధ ప్రభుత్వ వైద్యశాలలలో (నిమ్స్, శేరిలింగంపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రంగారెడ్డి జిల్లా ఆసుపత్రి కొండాపూర్, ఏరియా ఆసుపత్రి పటాన్ చెరు, ఈ ఎస్ ఐ ఆసుపత్రి ఆర్ సి పురం, బీహెచ్ఈఎల్ జనరల్ ఆసుపత్రి, హాఫీజ్ పేట అర్బన్ హెల్త్ సెంటర్, ప్రభుత్వ బస్తీ దవఖానాలలో, హెచ్ సి యు హెల్త్ సెంటర్, సి జి హెచ్ ఎస్, సరోజినీ దేవి కంటి ఆసుపత్రి, ఉస్మానియా జనరల్ ఆసుపత్రి) సేవలందిస్తున్న సేవామూర్తులైన 80 మంది నర్సులకు ఉత్తమ నర్సు పురస్కారాలను (శాలువ, జ్ఞాపిక, పగడి)లతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం ఈ. దేవానంద్ యాదవ్ సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, అమ్మయ్య చౌదరి, కొండల్ రెడ్డి, బాలరాజు, విజయలక్ష్మి, నాగమణి, జి. వి. రావు, సత్యనారాయణ, ప్రేమ్ సింగ్, జిల్ మల్లేష్, ఖాదర్ మొయినుద్దీన్, శివపామిరెడ్డి, ఇమామ్, పాండు, సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి.కర్ణన్‌ను కలిసిన పిఏసి చైర్మన్ గాంధీ

శేరిలింగంపల్లి,మే 12 (ప్రజాజ్యోతి): జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై చర్చించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్‌తో చర్చించడం జరిగింది,పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని,అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని,అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని,అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని,పనులలో వేగం పెంచాలని సకాలంలో



నిధులు మంజూరు అయ్యేలా చూడలని,అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని పిఏసి చైర్మన్ గాంధీ జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది.రాబోయే వర్షాకాలం లోపు పెండింగ్ పనులు పూర్తి చేయాలని,రోడ్ల పునరుద్ధరణ కై నిధులు మంజూరు చేసి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చూడలని,మట్టి రోడ్ల ఉన్న ప్రాంతాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని,అభివృద్ధి పనులలో వేగం పెంచేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.కాలనీలలో విధి దీపాల నిర్వహణ సరిగ్గా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని,తక్షణమే విధి దీపాలు ఏర్పాటు కు నిధులు మంజూరు చేయాలని, అవసరమైన విధి దీపాలను ఏర్పాటు చేస్తే ప్రజలకు మేలు జరుగుతుంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.దీని పై జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ సానుకూలంగా స్పందించడం జరిగినది.మౌలిక వసతుల కల్పనలో భాగంగా రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలియచేసారు.అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని తెలియచేసారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసిన వెల్దుర్తి గ్రామ గీతా కార్మికులు

జగిత్యాల్ టౌన్,మే 12 (ప్రజాజ్యోతి)
జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్ లో కలిసిన వెల్దుర్తి గ్రామ



గీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు.వెల్దుర్తి గ్రామంలో ఎల్లమ్మ గుడి సీసీ రోడ్డు మంజూరు చేయాలని, ఎల్లమ్మ గుడిలో వంటశాలకు షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గౌడ కులస్తులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న కాటమయ్య రక్షణ కిట్లను అందజేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సీసీ రోడ్డు వంటశాల కు నిధుల మంజూరు తో పాటు కాటమయ్య కి ను పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు.నాయకులు మల్లారెడ్డి వెంకటేశ్వరరావు నరేష్ గౌడ్ గంగాధర్ గౌడ్ మహేష్ గౌడ్ గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ ఉద్యోగం చేస్తుండగా తనను తప్పించి మరొక్కరికి పోస్టింగ్ ఆర్డర్

జగిత్యాల మే 12 (ప్రజా జ్యోతి):
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముదిగంపల్లి లక్మిరాజం అక్టోబర్ 9 2024 స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేషన్) గా ప్రభుత్వ ఉ





పాధ్యాయునిగా నియామకం పొంది 7 నెలలు ఉద్యోగం చేసి జీతం తీసుకున్న తర్వాత, బాలం దుర్గాప్రసాద్ అనే వ్యక్తికి ఉద్యోగం పోస్టింగ్ ఆర్డర్ ను ఎడ్యుకేషన్ అధికారులు ఇచ్చారు. నా ఉద్యోగానికి సంబంధించిన సర్టిఫికెట్స్ అన్ని నా పోస్టింగ్ ఆర్డర్ కంటే ముందే సబ్మిట్ చేసిన ఇలా ఎందుకు చేశారని ఎడ్యుకేషన్ అధికారులపై సోమవారం రోజున ప్రజవాణిలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చి మీడియా ముందు బోరున వాపోయాడు.

## టీజీ ఈ అపసెట్ 2025 ఫలితాలలో నవ్య బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినుల రాష్ట్ర స్థాయి ర్యాంకులప్రభంజనం

### అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, మే 12(ప్రజాజ్యోతి):
ఆదివారం రోజున ప్రకటించిన టీజీ –ఈ అపసెట్ ఇంజినీరింగ్,అగ్రికల్చర్ ఫార్మసీ 2025 ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన నవ్య బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అభినందించారు.అగ్రికల్చర్ విభాగంలో సరిగల్ల శ్రియ రాష్ట్ర స్థాయి లో 631ర్యాంకు, ఇంజనీరింగ్ విభాగం లో అటుకాపురం శాలిని 7140 ,శ్రీమంతుల లాస్య 10287.గడిపెల్లి హాసిని 18161,జక్కుల హర్షిత10520




ర్యాంకులు సాధించారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యార్థినులు ర్యాంకులు సాధించడం లో విద్యార్థినులను ప్రోత్సహించిన కరెస్పాండెంట్ శ్రీపాద నరేష్,ప్రిన్సిపల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్ లను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిసంద్రంగా సాగిన వేణుగోపాలుడి రథయాత్ర

రామగిరి, మే 12 (ప్రజాజ్యోతి) :
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో ఉన్న ప్రాచీన శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం రథోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆలయ ప్రధాన అర్చకులు సాగరాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించిన అనంతరం, స్వామివారి ఉత్సవ విగ్రహాలను అలంకరించి రథంపై ప్రతిష్ఠించారు. ఉదయం ప్రారంభమైన రథోత్సవ ఊరేగింపు గ్రామంలోని ప్రధాన వీధులన్నింట్లో తిరుగుతూ భక్తుల కేరింతల మధ్య ముందుకు సాగింది. మహిళలు పూజాసామగ్రితో మంగళహారతులు అందిస్తూ, కోలాటాలతో స్వామివారికి ఘన స్వాగతం పలికారు. రథాన్ని చూడటానికి పరిసర గ్రామాల నుంచి కూడా భక్తులు తరలివచ్చారు. ఊరేగింపుతో గ్రామమంతా ఉత్సవ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణరెడ్డి మాట్లాడుతూ, "రథోత్సవం కాలంలో దేవుడిని ఊరేగిస్తూ గ్రామ ప్రజలు ఏకతాటిపై ఉత్సవాన్ని జరుపుకోవడం ఎంతో సంతోషకరం. ఇది భక్తికి, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా ఆరోగ్యంగా, సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు కొట్టె సందీప్, కొపిపాక లక్ష్మీ సత్తయ్య, రావిల్లి శంకరయ్య, పిరిబి సుధాకర్, కాట తిరుపతి, నిర్ల శ్రీనివాస్, పడాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. హనుమాన్ మాలధారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ముగిసిన శ్రీ సూర్య ధన్వంతరి బ్రహ్మోత్సవాలు.. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

### దేశం లోని ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆరోగ్య హోమం నిర్వహన

జగిత్యాల, మే12,(ప్రజాజ్యోతి):
జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో సప్తమ బ్రహ్మోత్సవములు భాగంగా ఐదవ రోజు సోమవారము ఉదయం 10 గంటలకు ఆరోగ్య హోమమును జరిపారు ఈ హోమం ముఖ్య ఉద్దేశ్యం ను ఆలయ అర్చకులు చిలుక ముక్కు నాగరాజు హోమం విశిష్టత ను వివరిస్తూ హోమం చేయడం వలన లాభాలు కలుగుతుంది అలాగే ప్రతి మనిషికీ ఎంతో కొంత స్వార్థం ఉంటుంది. నిజమే కానీ, కేవలం మన కోసమే మనం బ్రతకడంలో అర్థం లేదు. తోటివారి శ్రేయస్సును కూడా కొంచెందృష్టిలో ఉంచుకోవాలి. అందరూ బాగుంటేనే, మనమూ బాగుంటామనిగుర్తించి, గుర్తుంచుకోవాలి.మహర్షులుఎన్నోసందర్భాలలో 'పరోపకారార్థమిదం శరీరమ్' అని చెప్పారు. చెప్పడమేకాదు, ఆచరణాత్మకంగాచేసిచూపించారు. బహుశా అందుకే కావచ్చు మహర్షులకు వాక్ శుద్ధి వుండేది. వారు ఏ ప్రతిఫలం ఆశించకుండా ఇతరుల కోసం ఎంతో కొంత చేసేవారు.మహర్షులు మాట్లాడేది తప్పకుండా జరిగేది. సత్కర్మలు, సత్యవాక్కుల మహత్తు అది. మహర్షులు వివిధ ప్రయోజనాల కోసం రకరకాల హోమాలు చేసేవారు. తమ ఆశయాలను నేరవేర్చుకునేవారు. ఇక్కడ గమనించవలసింది ఏమంటే మహర్షుల కోరికలన్నీ నేరుగా కానీ, అంతర్గతంగా కానీ ప్రజల కోసమే ఉద్దేశించి వుండేవి. అంటే లోక కళ్యాణం కోసం అన్న మాట! హోమాల్లో ఎన్నో రకాల సమిధలు వాడటలని వుంటుంది. ఒక్కో సమిధకు,ఒక్కోగ్రహానికిసంబంధించినదై వుంటుంది. అంటే అన్ని గ్రహాలు సమతుల్య స్థితిలో వుంటేనే సృష్టి సక్రమంగా వుంటుంది. కొన్నిసార్లు వాతావరణం సానుకూలంగా ఉండదు. వ్యాధులు సోకటం, వర్షాలు సక్రమంగా పడకపోవటం లాంటివి జరుగుతాయి. ఏ ఒక్క గ్రహానికి సంబంధించిన శక్తి (ఎనర్జీ) భూమిమీద తక్కువగా వున్నా అసమతుల్యతలు ఏర్పడతాయి. అందుకే ఆయా గ్రహాలకు సంబంధించిన మూలికలు, ధాన్యాలతో, ఇతర వస్తువులతో హోమం చేస్తారు. స్థూలంగా ఇదీ హోమం చేయటంలో ఉద్దేశ్యం. హోమ ఫలాలు సమిష్టిగానే కాకుండా, వ్యక్తిగతంగా కూడా అందుకునేవిధంగాజ్యోతిష్యవేత్తలు కొన్ని సూచనలు



చేశారు. ఎవరైనా ఒక వ్యక్తిపై నవగ్రహాలలో ఏదో ఒక గ్రహ ప్రభావం తక్కువగా వుంటే దానికి సంబంధించిన రంగంలో లేదా విషయంలో ఆ వ్యక్తికి వ్యతిరేక ఫలితాలు వస్తాయి. ఏ వ్యక్తి అయితే వ్యతిరేక ఫలితాలను అనుభవిస్తున్నాడో ఆ వ్యక్తి ఇంట్లో హోమం చేయిస్తే చక్కటి ఫలితాలు వస్తాయి. సూర్య గ్రహ ప్రభావం బాగా తగ్గిపోయి, అదే సమయంలో ఇతరగ్రహాలుకూడాఅనుకూలంగా మారితే, ఆ వ్యక్తి అకాల మృత్యువాతన పడవచ్చు లేదా ఆరోగ్యపరంగాతీవ్రసమస్యలురావచ్చు. దీనిని నివారించేందుకు సూర్యగ్రహానికి సంబంధించిన శాంతి చేయమని సూచిస్తారు. తరచుగా హోమాలను చేసినట్లయితే ఏ రకమైన ప్రమాదాలు, ఇబ్బందులు ఎదురుకావు. హోమాలలో రకరకాల మూలికలు వాడతారు. శని గ్రహం అనుకూలత కోసం శమీ వృక్ష సమిధను, రాహువు కోసం గరిక ఉపయోగిస్తే, సూర్యుగ్రహం కోసం అర్క సమిధను ఉ పయోగిస్తారు. కేతు గ్రహ ఉపశాంతికోసం దర్భను ఉపయోగిస్తారు. ఆయుర్వేదం ప్రకారం అర్కలో కుష్టు వ్యాధిని నయం చేసే శక్తి వుంది. శరీరంలో ఉత్పన్నమయ్యే వివిధ రకాల దోషాలను పోగొట్టగలిగే శక్తి ఈ మూలికకు వుంది. అలాగే చంద్రగ్రహ శాంతి కోసం మోదుగను వాడతారు. అటు వైద్యపరంగా చూస్తే జీర్ణ వ్యవస్థను అద్భుతంగా పునరుజ్జీవింప చేసే శక్తి మోదుగకు వుంది. రక్తాన్ని శుభ్రపరుస్తుంది. రావి చెట్టు కలపను గురు గ్రహోపశాంతి కోసం ఉ పయోగిస్తారు.ఇది వివిధ కఫ దోషాలను రూపుమాపుతుందని ఆయుర్వేదంలో వుంది. హోమంవల్ల అన్ని ప్రయోజనాలు ఉన్నాయి. ప్రత్యక్షంగా మన ఆరోగ్యానికి. పరోక్షంగానవగ్రహాలపై ప్రభావం చూపుతుందని అర్థం అవుతుంది. మరో ముఖ్య సంగతి ఏమంటే, హోమ క్రమం గురించి క్షుణ్ణంగా తెలిసినవారు హోమం చేస్తేనే హోమ ఫలం అందుతుంది. అని వివరించారు అలాగే హోమం నిర్వహించడం వలన ఆరోగ్య సంబంధించిన రోగాలు తగ్గి మంచి చేకూరుతుంది అలాగే హోమం చేయడటం వలన హోమం నుండి వెలువడిన పొగ వలన గాలి లో వుండే క్రిములు చనిపోయి మంచిని ప్రసాదించి సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండుతాయని వివరించారు ఈ హోమాలు చేయడం వలన చాలా లాభాలు కలుగును ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారుఈ హోమం తరువాత సోమవారంరోజుతో బ్రహోత్సవములు ఘనంగా విజయవంతము గా ముగిసినాయని ఫౌండర్ %డ%చైర్మన్ డాక్టర్ వడ్డె గట్ల రాజన్న తెలియజేసారు. ఈ కార్యక్రమాలు ముగిసిన తరువాత విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు ఈ ఐదు రోజులు కార్యక్రమము లో పాల్గొని విజయవంతం చేసిన వారందరికీ ఆలయ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో అర్చకులు పొద్దుపు శంకర్ బి అరుణ, గంగాధర్ – విజయ, పొద్దాల శ్రీనివాస్, వడ్డగట్ల శంకర్, భారతాల రాజసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు, యాజమాన్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదు

### పరీక్షల నిర్వహణ పై పునరాలోచన చేయాలి
### పెండింగ్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి
### మాజీ జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల టౌన్, మే 12,(ప్రజాజ్యోతి):
ప్రయివేట్ డిగ్రీ కళాశాల విద్యార్థులు, యాజమాన్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదని జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. డిగ్రీ విద్యార్థులు, యాజమాన్యం సమస్యల దృష్టిలో ఉంచుకొని వాటి పరిష్కారం చేయాలని కోరుతూ బీఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో



మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ బీ ఎస్ లత ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ శాతావాహన యూనివర్సిటీ పరిధిలో విద్యార్థులు, యాజమాన్యం తీవ్రంగా ఇబ్బందులు ఎదురుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందన్నారు.కళాశాల కు సంబంధించిన 6వ సెమిస్టరు పరీక్షల నిర్వహణపై తీవ్ర గందరగోళం ఏర్పడిందన్నారు. ఈ నెల 14 నుంచి పరీక్షల షెడ్యూల్ విడుదల చేయడం, నేటికీ హాల్ టికెట్ లు రాక ఇబ్బందులు ఎదుర్కోవడం తో విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారన్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ మొండి ప్రవర్తన కారణంగా ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని ప్రచారం సాగుతుందన్నారు. ఇలాంటి వైఖరి సరికాదని, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి పరిష్కారం కోసం ప్రయత్నం చేయడంలో వైస్ ఛాన్స్ లర్ విఫలం అయ్యారని ఆరోపించారు. ప్రభుత్వం సైతం మొండి వైఖరి విధానం కాకుండా విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని యాజమాన్యం కు పెండింగ్ బిల్లులు చెల్లించడంతో పాటు, విద్యార్థుల పరీక్ష ల నిర్వహణపై పునః పరిశీలన చెయ్యాలని కోరారు. ప్రభుత్వం, యూనివర్సిటీ అధికారులు తమ పంతం నెగ్గించుకునేందుకు యాజమాన్యంలను బెదిరించడం, విద్యార్థులని ఒత్తిడికి గురి చేయడం సరికాదన్నారు. యాజమాన్యం, విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉ ండి, ప్రభుత్వం పై పోరాటానికి సిద్ధంగా ఉంటామని వసంత స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యల పట్ల స్పందించిన మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ తో ఫోన్ లో మాట్లాడగా, ప్రభుత్వం నిర్ణయం అని దీనికి యూనివర్సిటీ తరుపున చేసేది ఏమి లేదని పేర్కొన్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేయాలని వసంత విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మహేష్ అర్బన్ మండల అధ్యక్షుడు తుమ్మ గంగాధర్ రాయికల్ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్ కో ఆర్డినేటర్ శ్రీధర్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రావు చింత గంగాధర్ రిజ్వాన్ హారిష్ ప్రణయ్ ప్రతాప్ భగవాన్ సాయి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 15 ప్రకారం ముదిరాజులను బీసీడీ నుంచి బీసీఏకు మార్చాలి!

### ముదిరాజ్ సంఘం భవనం పెద్దమ్మ దేవాలయం సందర్శించిన
### ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్
### మాజీ ప్రభుత్వ హైకోర్టు న్యాయవాది డిఎల్ పాండు


సుల్తానాబాద్ మే 12 (ప్రజా జ్యోతి) :
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి పూసాల ముదిరాజ్ సంఘం భవనం, పెద్దమ్మ దేవాలయం, సందర్శించిన ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్



బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మాజీ ప్రభుత్వ హైకోర్టు న్యాయవాది డిఎల్ పాండు, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు అల్లుడు జగన్ ముదిరాజ్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు బొక్క శ్రీనివాస్ ముదిరాజ్,లు సందర్శించడం జరిగింది. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుర్రాల మల్లేశం వైస్ ప్రెసిడెంట్ చొప్పరి శ్రీనివాస్, ఆధ్వర్యంలో వారికి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ గతంలో చాలా ప్రభుత్వాలు వచ్చాయి కానీ ఏనాడు ముదిరాజ్ లను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. తెలంగాణదేశం కాంగ్రెస్ బీఆర్ఎస్, ముదిరాజులను బిసి ఏ నుండి బీసీడి కు వాగ్దానం చేయడం జరిగింది. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన ఇప్పటివరకు అమలు చేయలేదని అలాగే మన జాతికి రావలసిన హక్కులు కల్పించాలా వస్తాయని నా వంతు నేను పోరాడతానని తెలిపారు.ఎవరు ఏ పార్టీలో ఉన్న ఏ సంఘంలో ఉన్న జాతికి వచ్చేసరికి ముదిరాజులంతా ఏకతాటిపై రావాలని అన్నారు.అన్ని కుల సంఘాలుగా మన సంఘం కూడా ఐక్యమత్యంగా ఉండాలని అన్నారు. రాబోయే రోజుల్లో కరీంనగర్ జిల్లాకు ముదిరాజుల కోసం ఒక వేదిక వాగ్దానం చేశారా ఆ డిమాండ్లను పరిష్కరించాలని నా వంతుగా పోరాడి ఆ హక్కులు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తానని చెప్పారు.అలాగే రాబోయే రోజుల్లో ముగ్గురు కార్పొరేషన్ చైర్మన్లు కలిసి పది జిల్లాలు తిరిగి మత్స్యకారుల సమస్యలు పరిష్కారం చేస్తానని తెలిపారు. అనంతరం మాజీ ప్రభుత్వ హైకోర్టు న్యాయవాది డిఎల్ పాండు మాట్లాడుతూ మత్స్యకారుల కేసులపై హైకోర్టు నుండి సుప్రీంకోర్టు వరకు పోరాట%శి% లాయర్ గా నాకు అవకాశాలు వచ్చాయని, అలాగే రెండు వేల తొమ్మిది సంవత్సరంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన జీవో, జీవో నెంబర్ పదిహేను ప్రకారం ముదిరాజ్ లను బిసి-డి నుండి బీసీ–ఏ కు రావడానికి ఎంతో కృషి చేశామని తెలిపారు. ఏ ప్రభుత్వానైన పోరాడి సాధిస్తామని అన్నారు. ఏ ప్రభుత్వమైన వస్తాయని అన్నారు.అనంతరం మత్స్యశాఖ పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుర్రాల మల్లేశం మాట్లాడుతూ పూసాల గ్రామంలో ఐదు వందల ముదిరాజ్ కుటుంబాలు, రెండు వేల జనాభా కలిగి ఉన్న ముదిరాజ్ సంఘం కళ్యాణ మండపమునకు అసంపూర్తిగా నిధులు సరిపడకపోవడం తో నిలిచిపోయిన పనులకు నిర్మాణం చేపట్టుటకు కార్పొరేషన్ నుండి నిధులు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మాలుగల వార్డు మాజీ కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, మత్స్యశాఖ పారిశ్రామిక సహకార సంఘం వైస్ ప్రెసిడెంట్ చొప్పరి శ్రీనివాస్, కార్యదర్శి కంకణాల సతీష్ ,మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ ప్రెసిడెంట్ ఉస్తేం రవి,డైరెక్టర్ లు కంకణాల కనకయ్య, పోషవేణి రవి, కంకణాల శ్రీనివాస్, భూతగడ్డ కనకయ్య, ఉస్తేం లక్ష్మీనారాయణ, లక్ష్మయ్య , చొప్పరి సుమన్, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్ పై ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించిన గ్రామస్తులు

కోనరావుపేట:మే.12(ప్రజా జ్యోతి)
మండల కేంద్రంలోని కొలనూరు గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు



వ్యవసాయ భూమి సర్వే నంబర్ 293/%ఎ%లో 38 గుంటల వెంచర్ను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసి విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారని ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీకి 10% వాటా అనగా 3.8 గుంటల భూమి రావాల్సి ఉండగా కానీ నాలా కన్వర్షన్ జరగలేదని దీనిపై గ్రామపంచాయతీ కార్యదర్శికి మరియు తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన అధికారులచే ఎలాంటి స్పందన లేదని గ్రామానికి రావలసిన వాటా 3.8 గుంటల భూమి ఇప్పించాలని ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు అట్టి వెంచర్లో ప్లాట్లు కొని ఎవరు మోసపోవద్దని అందులో సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు ఇందులో వీరబోయిన తిరుపతి యాదవ్ గణేష్ దేవేందర్ రావు శేఖర్ తిరుపతి ఉన్నారు

## పారామెడికల్ సిబ్బందికి న్యాయం చేయండి

### - యతిపతి సారంగపాణి

రామగిరి, మే 12 (ప్రజాజ్యోతి):
సింగరేణిలో పనిచేస్తున్న పారామెడికల్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ, సింగరేణి కోల్ మైన్స్



కార్మిక సంఘ్ (%గాడీఖమీ–దీమీ%) ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి డైరెక్టర్ (పా) కె. వెంకటేశ్వర్లుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పారామెడికల్ సిబ్బంది అనేక సమస్యలతో తీవ్రంగా బాధపడుతున్నారని పేర్కొన్నారు. మార్చి 28, 2025న ఎఫ్ గ్రేడ్ పరీక్ష రాసిన సీనియర్ వార్డ్ అసిస్టెంట్లకు ఇప్పటికీ ప్రమోషన్లు ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. దీనిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్లే డేకు సంబంధించిన 'ఎన్-1' నిబంధన నుంచి పారామెడికల్ సిబ్బందికి మినహాయింపు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇటీవల నియమితులైన వార్డ్ అసిస్టెంట్లకు ఇప్పటికీ యూనిఫామ్ ఇవ్వలేదని, వారికి వెంటనే పంపిణీ చేయాలని ఆయన అన్నారు. అలాగే డిస్పెన్సరీల పీఎంఈ లో ఖాళీగా ఉన్న క్లరికల్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, ఏరియా హాస్పిటల్ మరియు డిస్పెన్సరీలో పనిచేస్తున్న మహిళా, పురుష జనరల్ అసిస్టెంట్లకు కూడా యూనిఫామ్ ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ఆర్జీ – 1,2,3 ఉపాధ్యక్షులు మహేష్, కుమారస్వామి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శివలింగాన్ని దర్శించుకున్న ఎమ్మార్పీఎస్ నేత

చొప్పదండి, మే 12(ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలంలోని దేశాయిపేటలో నూతనంగా వెలిసిన శివలింగాన్ని జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్ సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ శివలింగాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యూత్ జిల్లా అధ్యక్షుడు దీకొండ కుమారస్వామి, మాజీ సర్పంచ్ గంట రవి ,మార్కెట్ డైరెక్టర్ పెరుమండ్లరవి ,మాజీ ఉపసర్పంచ్ వెంకట్ రెడ్డి, కనకం జక్కయ్య, కాశిపాక గంగస్వామి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## మున్నేరు నదీ పరివాహక ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### సుమారు 676 కోట్లతో వేగంగా జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు

### మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక మున్నేరు నదీ పరివాహక ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.సోమవారం ఉదయం మంత్రి, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల కారణంగా మున్నేరు నదీ పరివాహకంలోని వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడ్డాయని, దీనిని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంకల్పించిందని అన్నారు. పేదలు, సామాన్య ప్రజలు మున్నేరు నదికి ఇరువైపులా జీవిస్తున్నారని, వరదల కారణంగా వారి కష్టం వృధా అవుతుందని, గత ప్రభుత్వ పెద్దలు కేవలం జీఓ జారీ చేసి చేతులు దులుపుకుంటే, ప్రజా ప్రభుత్వం సీఎం ఆదేశాల ప్రకారం స్థానికంగా వచ్చే వరదను కూడా అంచనా వేస్తూ నదికి ఇరువైపులా 17 కిలో మీటర్ల మేర రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని అన్నారు.రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఉన్న చిన్న, చిన్న అడ్డంకులను కలెక్టర్ ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం పగలు, రాత్రి కష్టపడి పరిష్కరిస్తున్నారని తెలిపారు. మున్నేరు నదీ పరివాహక కుటుంబాలకు భవిష్యత్తు లో ఎటువంటి ఇబ్బంది కలుగవద్దని ప్రభుత్వ ఉద్దేశమని, శాశ్వత పరిష్కారం కోసం సుమారు 676 కోట్లతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. 4155 మీటర్ల ఎర్త్ వర్క్, 3495 మీటర్ల సిమెంట్ కాంక్రీట్ పనులు ఇప్పటివరకు పూర్తయ్యాయన్నారు.మున్నేరు నదీ రిటైనింగ్ వాల్ నిర్మాణంలో భూములు కోల్పోయే వారిని ఇబ్బంది పెట్టే ఆలోచన ప్రభుత్వానికి లేదని, నిర్వాసితులైన నిరుపేదలకు ఎక్కడ ఇబ్బంది, నష్టం రాకుండా రివర్ ఫ్రంట్ లోనే పోలేపల్లి వద్ద అద్భుతమైన కాలనీ ఏర్పాటు చేసి ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. రిటైనింగ్ వాల్ కు బయటి వైపు ఇరువైపులా డ్రైయిన్, బీటీ రోడ్డు ఏర్పాటుకు ప్రణాళిక తయారు చేసినట్లు తెలిపారు. దశాబ్దాల కాలంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు రక్షణ కల్పించే విధంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు.అనంతరం మంత్రి జలగం నగర్, నాయుడుపేట వద్ద తీగలవంతెన పనుల పురోగతిని పరిశీలించారు. పనులు నాణ్యతతో, అగ్రిమెంట్ తేదీలోగా పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## టీజీఎప్ సెట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన అభిప్రాయ్

### అభినందించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి:

స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎప్ సెట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో (2300) ర్యాంకు సాధించిన ఆకుతోట అభిప్రాయ్ కు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు



రవిచంద్ర పుష్పగుచ్ఛమిచ్చి, శాలువాతో సత్కారం చేసి అభినందించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,చదువును ఇష్టపడి చదివే వారు భవిష్యత్ లో మంచి ఫలితాలు సాధిస్తారని అన్నారు.ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం తనికెళ్ళ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఆకుతోట ఆదినారాయణ,బ్రౌన్ కాలేజ్ లో అధ్యాపకురాలిగా పనిచేసే అరుణకుమారి దంపతుల కుమారుడు అభిప్రాయ్.ఎల్ కేజీ నుంచి ప్లస్ టూ(ఇంటర్,సిబిఎస్ఈ) వరకు ఖమ్మంలోని హార్వెస్ట్ విద్యాసంస్థలో అభిప్రాయ్ విద్యనభ్యసించారు. రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించిన అభిప్రాయ్ ను హార్వెస్ట్ ప్రిన్సిపాల్ ఆర్.పార్వతి రెడ్డితో పాటు పలువురు.అధ్యాపకులు,బుధుమిత్రులు అభినందించారు.

## ఎంపీ వద్దిరాజును సత్కరించిన కేసముద్రం మున్నూరుకాపు ప్రముఖులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను మహబూబాబాద్ జిల్లా కేసముద్రంకు చెందిన మున్నూరుకాపు ప్రముఖులు శాలువాతో సత్కరించారు.మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి చందా గోపీ,కేసముద్రం



(స్టేషన్) పట్టణ శాఖ అధ్యక్షుడు ఆగే రాము, ప్రధాన కార్యదర్శి గోట్టం సుభాష్, కోశాధికారి పూజారి అమరేందర్ తదితర ప్రముఖులు సోమవారం ఉదయం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని నివాసంలో ఎంపీ రవిచంద్రను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కారం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజును కలిసిన మున్నూరుకాపు నాయకులు బనిశెట్టి సత్యనారాయణ,గోట్టం లక్ష్మీనారాయణ,గుంజపొడుగు శ్రీనివాస్,పూజల సతీష్,గుంజపొడుగు రాజశేఖర్,కస్తూరి వెంకటేశ్వర్లు,హరిదాసు వేణుగోపాల్,దబ్బెటి సంతోష్,తరాల కార్తీక్,సింగంశెట్టి మధుకర్,ముత్యాల శివకుమార్,గుంజపొడుగు కొమ్మన్న,నల్ల కిరణ్,తోట మధు తదితరులు ఉన్నారు.

## ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నాం

### కూసుమంచి మండల కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

కూసుమంచి మే 12 ప్రజా జ్యోతి:

గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్వాహకం కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని ఐనప్పటికీ వాటిని సరిచేసుకుంటూ పేదలకు ఆర్థిక తోడ్పాటు



అందిస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలానికి చెందిన 14మంది లబ్ధిదారులకు సోమవారం కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ చెక్కుల పంపిణీ అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్ర ఖజానాలో సరిపడా నిధులు లేకపోయినా అనేక ఇబ్బందులు పడుతూనే ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, భవిష్యత్తులోనూ అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపు ప్రారంభం

కూసుమంచి మే 12 ప్రజా జ్యోతి

కూసుమంచి ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపును సోమవారం ఎంఈవో రాయల వీరస్వామి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మర్ క్యాంపు ప్రతి రోజు ఉదయం 8గంటల నుంచి 11 వరకుకొనసాగుతుందన్నారు. విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, ఆటలు, డ్రాయింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ , యోగా తదితర అంశాలపై ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 9 వ తరగతి చదివే విద్యార్థులు ఈ శిబిరానికి రావొచ్చునని పేర్కొన్నారు.విద్యార్థులకు మంచినీరు, అల్పహారం, మధ్యాహ్న భోజనం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వేసవి కాలంలో సమయం వృథా చేసుకోకుండా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , సీఆర్పీలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## సింగరేణి బిసి,ఓ.బిసి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం.

సత్తుపల్లి మే12(ప్రజా జ్యోతి)

స్థానిక సత్తుపల్లి పట్టణంలో సింగరేణి బిసి, ఓ.బిసి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీలో సింగరేణి బీసీ,ఓ బిసి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ ,ఓ బీసీ అసోసియేషన్ నాయకులు ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ , నరేందర్,శ్రీనివాస్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ప్రెసిడెంట్ మాట్లాడుతూ సింగరేణిలో బీసీ ,ఓబీసీ ఉద్యోగుల సంక్షేమం మరియు ఉద్యోగులకు రావలసిన ప్రమోషన్ పాలసీలు, రోల్ ఆఫ్ రిజర్వేషన్ గురించి వివరించారు. సింగరేణిలో బీసీ,ఓ బీసీ చీఫ్ లైసెన్ ఆఫీసర్ ,సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలలో లైసెన్ ఆఫీసర్లను నియమించారు అని తెలియజేశారు. అదేవిధంగా సింగరేణిలో అధికారికంగా అన్ని మైన్స్,డిపార్ట్మెంట్లలో మహాత్మ జ్యోతి రావు పూలే జన్మదిన వేడుకలు నిర్వహించుటకు సహకరించిన సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్,డైరెక్టర్లకు, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో సింగరేణిలో బీసీ,ఓ బీసీ అసోసియేషన్ బలోపేతానికి ఉద్యోగులందరూ ఐకమత్యంతో ఉండి కృషి చేయాలని కోరారు. సింగరేణిలో బీసీ,ఓ బీసీ ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారానికి బీసీ, ఓ బీసీ అసోసియేషన్ ఎల్లప్పుడు ఉద్యోగుల పక్షాన




పోరాటం చేస్తుందని తెలియజేశారు. అనంతరం సత్తుపల్లి బీసీ, ఓ బిసి ఉద్యోగులు ప్రెసిడెంట్ నాగేశ్వరరావు ను ఘనంగా పూలమాలలు , శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి,కిష్టారం ఓసి, జే.వి.ఆర్ సి.హెచ్.పి, సత్తుపల్లి డిస్పెన్సరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు రాజీవ్ యువవికాసం దరఖాస్తుదారులకు ముఖాముఖి

ఇల్లెందు, మే 12, ప్రజాజ్యోతి :



రాజీవ్ యువ వికాసం ద్వారా ఎస్ బిఐ బ్యాంకు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న 673 మందికి నేడు ఇంటర్వ్యూ నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో కమీషనర్ మాట్లాడుతూ నేడు మామిడి చెట్ల బడి వద్ద గల మెప్మా కార్యాలయంలో బ్యాంకర్లు, అధికారుల సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక నిర్వహించనున్నట్లు తెలిపారు. బీసీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ ఇంటర్వ్యూలకు ఉదయం 11 గంటల వరకు హాజరు కావాలని కోరారు.

## ఎల్ఈడి లైట్ల ఏర్పాట్ల పరిశీలన

ఇల్లెందు, మే 12, ప్రజాజ్యోతి :





మండలంలోని ఇందిరానగర్ పంచాయతీలో ఎస్టి ఎస్డిఎఫ్ నిధులతో ఎమ్మెల్యే కోరం కనకయ్య మంజూరు చేసిన ఎల్ఈడి సెంట్రల్ లైటింగ్ తో పాటు అదనంగా 18 నూతన ఎల్ఈడి బల్బుల ఏర్పాట్లను సోమవారం మాజీ వైస్ యంపిపి మండల రాము పరిశీలించారు. ఈ సందర్భంగా మండల రాము మాట్లాడుతూ ఇందిరానగర్ గ్రామ పంచాయతీలోని ప్రధాన కూడళ్లు, వీధులలో ఎల్ఈడి లైట్లను అమర్చడం జరిగిందన్నారు. రాత్రి సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎల్ఈడి బల్బులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇందిరానగర్ పంచాయతీ అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాయం లలిత, ఉప సర్పంచ్ ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, నాయకులు డి. శివకుమార్, ముద్దంగుల రాంబాబు, శ్రీను, ఉండమ్ జై, శంకు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కారించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో





భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన జయమ్మ ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో ముందు తన పేరు వచ్చిందని, తర్వాత తొలగించారని తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.నాగులవంచ రెవెన్యూ గ్రామానికి చెందిన జి. రాములు తనకు సర్వే నెంబర్ 279అ/1/1 లో ఎకరం 10 గుంటల భూమి ఉందని, నాగులవంచ చొప్పకట్లపాలెం రోడ్డు 4 అడుగుల ఎత్తులో వేస్తున్నారని, దీనివల్ల తన భూమితో పాటు 100 ఎకరాలకు పైగా పంట నష్టం జరుగుతుందని, పంట పొలాలు వర్షపు నీరుకు మునిగిపోకుండా తూములు వేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు రాస్తూ పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని అన్నారు.ఏన్కూర్ మండలం కేసుపల్లి గ్రామానికి చెందిన రామారావు తాను దివ్యాంగ నిరు పేదనని ఎంఏ, బీఈడి పూర్తి చేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణిలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## సాయి మందిరానికి లక్ష విరాళం

భద్రాచలం టౌన్, మే 12, ప్రజాజ్యోతి :

భద్రాచలం పట్టణం లోని జూనియర్ కళాశాల సెంటర్ లోని సాయి



బాబా మందిరానికి సోమవారం కీర్తిశేషులు బోడపాటి వెంకటేశ్వర రావు జ్ఞాపకార్ధం వారి సోదరులు బోడపాటి వల్లభ రావు తన కుమార్తెతో కలిసి ఒక లక్ష రూపాయలను శాశ్వత అన్నదానానికి లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఉదయం బాబా మేలుకొలుపు హారతి అనంతరం దాత శాశ్వత అన్నదానానికి విరాళం సొమ్మును ఆలయ ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు, కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు లకు అందించారు. దాత ఇచ్చిన సొమ్మును ఫిక్స్ డిపాజిట్ లో వేసి దానిపై వ వడ్డీతో వారు కోరిన విధముగా సంవత్సరంలో ఒక్కరోజు అన్నదానం నిర్వహిస్తామని ప్రధాన కార్యదర్శి తెలిపారు. అనంతరం దాతను శాలువాతో సత్కరించి బాబా చిత్రపటం అందించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఆకెళ్ళ శ్రీరామ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బుద్ధం శరణం గచ్ఛామి సంఘం శరణం గచ్ఛామి

### సింగరేణి జిఎం కవిత నాయుడు

లక్ష్మీదేవి పల్లి, మే 12, ప్రజాజ్యోతి :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవిపల్లి మండలము, కారుకొండ రామవరం లోనీ బౌద్ధ ఆరామాల దగ్గర బుద్ధుని జయంతి వేడుకలను



బి ఎస్ ఐ జిల్లా అధ్యక్షురాలు కొచ్చర్ల కమలా రాణి ఘనంగా నిర్వహించారు. అనంతరం వందమందికి పైగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సింగరేణి జీఎం కవిత నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ జిఎం శనగ వెంకటేశ్వర్లు , ఎస్సీ, ఎస్టీ యూనియన్ నాయకులు అంతోటి నాగేశ్వరరావు , సింగరేణి డాక్టర్ ఇన్నయ్య, సింగరేణి జీఎం మేకల కనకయ్య , సింగరేణి జీఎం బత్తుల శ్రీనివాసరావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తుంపురు శివ , సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్, సింగరేణి డీజీయం అజయ్, డీజీఎం, డాక్టర్ కైరో ప్రాక్టర్ సుగుణ రావు, తుడుం దెబ్బ నాయకులు కొమరం బుచ్చయ్య, మాదిగ జేఏసీ నాయకులు వేల్పుల భాస్కర్ తది తరులు పాల్గొని విజయవంతం చేశారు.

## టి ఎం ఆర్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా రామిళ్ళ మధు మాదిగ

కొత్తగూడెం, మే 12, ప్రజాజ్యోతి :

టి ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్ మాదిగ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా రామిల్ల మధు మాదిగను ఎన్నుకోవడం జరిగింది. టి.ఎం.ఆర్.పి ఎస్ వ్యవస్థాపక




అధ్యక్షులు రాజు మాదిగ ఆదేశాల మేరకు ఎన్నుకోవడం జరిగిందనీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ మాదిగ యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి సంతోష్, టిఎంఆర్పిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు శ్రీకాంత్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు ఎస్ . శ్రీనివాస్, టిఎంఆర్పిఎస్ పట్టణ మండల నాయకులు బోయిని మహేందర్, డిఎంఆర్ చంద్రుగొండ మండల అధ్యక్షులు పెబ్బేందుల నరసరావు మాదిగ, ప్రసాద్, అనిల్, సాగర్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## అవార్డు మరింత బాధ్యతను పెంచింది

### దళిత రత్న అవార్డు గ్రహీత మల్లారపు శ్రీకాంత్

కొత్తగూడెం, మే 12, ప్రజాజ్యోతి :



దళితుల హక్కుల సాధన కోసం వారి అభ్యున్నతి కోసం తనపై మరింత బాధ్యతను పెంచిందని దళిత రత్న అవార్డు గ్రహీత మల్లారపు శ్రీకాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని హైదరాబాదులో జరిగిన ఓ కార్యక్రమంలో కొత్తగూడానికి చెందిన మల్లారపు శ్రీకాంత్ కు దళిత రత్న అవార్డు దక్కింది. అంబేద్కర్ జయంతి ఉత్సవాల చైర్మన్ ఇటుక రాజు చేతుల మీదుగా అవార్డు తీసుకున్న శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల హక్కుల సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తానని, దళితులను సంఘటితం చేసి అలుపెరుగని పోరాటాలు చేస్తామని హామీ ఇచ్చారు. తాను అవార్డు పొందడం పట్ల దళిత సంఘం నాయకులు గుండా రమేష్, మాతంగి సంతోష్, రామిళ్ళ మధు తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

# పోలీస్ ప్రజావాణి కార్యక్రమం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 12(ప్రజాజ్యోతి): సోమవారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా




జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని,ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో,బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

# పల్లె దవాఖానా తో ప్రజల చెంతకు మెరుగైన వైద్యం

## ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల, మే 12,(ప్రజాజ్యోతి) కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా రాయికల్ మండలం అయోధ్య, అల్లీపూర్ గ్రామాలలో ఒక్కో





గ్రామం లో 20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానలను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.అయోధ్య పల్లె దవాఖాన కు స్థలం ఇచ్చిన భూదాతలు ప్రభాకర్ రెడ్డి ,శ్రీరంగ రెడ్డి,పురుషోత్తం రెడ్డి,వినోద్ రెడ్డి లను సత్కరించిన ఎమ్మెల్యే.అయోధ్య లో ఎస్సీ సబ్ ప్లాన్ లో భాగంగా మంజూరైన 10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు.అల్లీపూర్ గ్రామంలో ఈజిస్ నిదులతో సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే కి వార్డు మహిళలు,ప్రజలు శాలువాతో సత్కారించారు.ఈ కార్యక్రమంలో డిఎంహెఓ ప్రమోద్ డిప్యూటీ డిఎంహెఓ శ్రీనివాస్ ఎంపీడీవో చిరంజీవి డిఈ మిలింద్ ఎంపీవో సుష్మా,పాక్స్ చైర్మన్ లు రాజిరెడ్డి,ఏనుగు మల్లారెడ్డి రాజలింగం మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు నాయకులు గన్నె రాజిరెడ్డి కోల శ్రీనివాస్ రవీందర్ రావు గండ్ర రమాదేవి అచ్యుత రావు మాజీ సర్పంచ్ లు జీవన్ రెడ్డి కొండల్ రెడ్డి శారద మండల నాయకులు,మాజీ సర్పంచులు మహిళలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ఉమ్మడి జిల్లా చదరంగం పోటీలు...

## విజేతలకు బహుమతి ప్రధానం...

కరీంనగర్ బ్యూరో, మే 13, (ప్రజాజ్యోతి) కరీంనగర్ లోని, జ్యోతినగర్ జీనియస్ చెస్ అకాడమీ లో నిర్వహించిన ఉమ్మడి




కరీంనగర్ జిల్లా ఓపెన్ మరియు అండర్ 15 విభాగంలో నిర్వహించిన చదరంగం పోటీలకు విశేష స్పందన లభించింది. దాదాపు 100 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ చార్టెడ్ అకౌంటెంట్ రమణ మూర్తి మాట్లాడుతూ చదరంగంతో మేధాశక్తి ఏకాగ్రత పెరుగుతుందన్నారు. జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య మాట్లాడుతూ చదరంగం క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసే అందుకే ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని , పాల్గొన్న గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతితో పాటు మెమొంటోలు అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో న్యూరో ఫిజీషియన్ డాక్టర్ వెంకట్ ,జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్, సృజన్ కుమార్, తాటిపల్లి సతీష్ బాబు, చీఫ్ ఆర్బిటర్ అరుణ్ ఆర్బిటర్స్ రేవిక్ ,నితిన్ ,ప్రభుచంద్ర వరుణ్ ,అభిరామ్ , శ్రీ నిజ ,స్వాతి చదరంగం క్రీడాకారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడిని హత్య చేసిన గంజాయి ముఠా

హైదరాబాద్,మే12(ప్రజాజ్యోతి): సనగరంలో గంజాయి ఓ ముఠా రెచ్చిపోయింది. నగరంలోని కెపిహెచ్‌బి పరిధి సర్దార్‌పటేల్ నగర్‌లో ఓ యువకుడిపై దాడి చేసి దారుణంగా హత్య చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సర్దార్ పటేల్ నగర్‌లోని ఒక పార్కులో అర్ధరాత్రి గంజాయి సేవిస్తూ అల్లరి చేస్తున్న గంజాయి గ్యాంగ్‌ను పక్కనే ఓ అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ వెంకటరమణ ఇబ్బందులకు గురిచేయొద్దని సూచించాడు. అయితే గంజాయి మత్తులో ఉన్న ముఠా ఆగ్రహంతో వెంకటరమణపై దాడి చేశారు. ఇనుప రాడ్డుతో గుండెల్లో పొడిచి దారుణంగా హత్య చేశారు.

# చర్చలు లేకుండా యుద్ధాన్ని ఎందుకు ఆపారో ప్రజలకు సమాధానం చెప్పాలి

## ట్విట్ ద్వారా మోడీ యుద్ధం విరమణ దేశ ప్రజలను, సైనికులను కలచివేసింది

## రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, మే 12 (ప్రజా జ్యోతి): ఎలాంటి చర్చలు లేకుండా యుద్ధాన్ని ప్రధాని మోడీ ఎందుకు ఆపారో దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మన ప్రజలపై పాకిస్తాన్ ఉగ్రవాద దాడి తరువాత సైన్యం తిరిగి దాడి చేస్తుంటే ఒక ట్వీట్ ద్వారా చర్యలకు మేము మద్దతు ఇచ్చామని తెలిపారన్నారు. దేశాన్ని అవమాన పరిచే విధంగా ఒక ట్వీట్ తో ఆగిపోయింది దేశ ప్రజలను కలిచివేసిందన్నారు. డామేజ్ కంట్రోల్ చేసుకోవడానికి నిన్న త్రివిధ దళాలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మేము ఎక్కడెక్కడ అటక్ చేసామో చెప్పే ప్రయత్నం చేశారన్నారు. సరిహద్దును కాపాడుకోవడంలో ఎలాంటి రాజకీయాలు లేవని సరిహద్దు భద్రతాపై భారత దేశమంతా ముక్తకంఠంతో ఐక్యంగా ఉంటుందన్నారు.దేశ



ఎలాంటి చర్చలు లేకుండా ఎందుకు ఆపారో ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పహల్గామ్ సంఘటన తరువాత దేశమంతా రాజకీయాలకు అతీతంగా భారత ప్రభుత్వంకు సంఘీభావం చెప్తూ కఠినచర్యలు ఉండాలని కక్ష సాధింపుగా వివక్ష పూరితంగా ఆ ఘటన దేశాన్ని కదిలించివేసిందన్నారు. ముక్తకంఠంతో దేశ ప్రజలు ఆ దాడిని ఖండించిందని సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ మీద దేశమంతా మన త్రివిధ దళాలను హర్షిస్తూ అభినందనలు తెలిపారన్నారు..మన సైన్యం చేసిన పోరాటం మనకి జరిగిన అవమానం ప్రతీకార చర్య ఎటువంటి రూపం దాల్చక ముందే ఒక ట్వీట్ తో విరమణ చేశారు అని తెలిపారు. యుద్ధాన్ని ఒక ట్వీట్ తో విరమించి దేశ సౌత్రబౌమత్రానికి ప్రశ్నార్థకంగా చేశారన్నారు. ఇప్పుడు దేశమంతా ఇందిరా గాంధీని జ్ఞాపకం చేసుకుంటున్నారని ఇందిరాగాంధీ ఆనాడు మా దేశ సమస్య పరిష్కారం చేసుకోగలం బయటి దేశాలు ఇందులో భాగస్వామ్యం అవసరం లేదని ఆమె తెలిపారన్నారు. రాజకీయ నాయకుడిగా కాకుండా భారతీయుడిగా మాట్లాడుతున్న ఏ ప్రభుత్వాన్ని విమర్శించడం లేదని దేశ ప్రజల ఆవేదన చెప్తున్న అన్నారు. మనం ఊచకోతకు గురై దాయాది దేశాన్ని కట్టడి చేసే లోపల మాటలకే పరిమితమై చర్యలు ఒక ట్వీట్ తో ఆగిపోయాయని ఆవేదన ప్రజల్లో కన్పిస్తుందన్నారు. ఆనాడు సైనికులను చంపితే అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ ను మౌనంగా ఎందుకు ఉన్నారు అసమర్థుడువా నాది మోదీ నాది 56 ఇంచుల ఛాతి అని చెప్పిన ప్రధాని ఇప్పుడు ఏం మాట్లాడుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పక్షాన దేశ సరిహద్దుల్లోఉన్న సైన్యానికి మద్దతుగా ర్యాలీలు చేపట్టాం, భారత ఆర్మీకి మా శాసన సభ్యుల నెల జీతం ఇచ్చింది మా ప్రభుత్వం అని తెలిపారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే భారత ప్రభుత్వం తీసుకునే సౌరబౌమత్వంపై రాజకీయాలు లేవన్నారు..గతంలో మోడీ అనేక రకాలుగా మన్మోహన్ సింగ్ ను అవమాన పరిచారన్నారు. పహల్గామ్ సంఘటన తర్వాత దేశ భద్రత కోసం తీసుకున్న చర్యలు పాకిస్తాన్ ప్రచారం చేస్తున్నట్టు మనకి జరిగిన నష్టం పార్లమెంట్ వేదికగా చర్చ జరగాలని రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే అడుగుతున్నారు అని తెలిపారు. ప్రధాన మంత్రి అంత దమ్మున్న వ్యక్తి అయితే పార్లమెంట్ లో చర్చకు పిలవండి అన్నారు. ట్రంప్ ట్వీట్ కి ఎందుకు ఆపాల్సి తెలుసా వచ్చింది దేశ ప్రజలకు చెప్పాలన్నారు. పహల్గామ్ లో చనిపోయిన వారి తల్లుల ఆత్మక్షోభిస్తుందన్నారు. కాల్పుల విరమణ ప్రకటన చేసిన నాలుగు గంటల్లోనే కాల్పుల విరమణ ఉల్లంఘిస్తే మీరు ఏం చేశారని భారతీయుడుగా నిన్న జరిగిన సంఘటన చూస్తుంటే బాధ అనిపిస్తుందన్నారు. పహల్గామ్ దాడి కూడా ముక్తకంఠంతో ఈ దాడి పాకిస్తాన్ చేసిందని చెప్పారని దేశమంతా ఐక్యంగా ఉందన్నారు. రాజకీయ నాయకుడిగా కాదు ఒక భారత పౌరుడిగా ఆవేదన చెందుతున్న అన్నారు. రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలు మళ్ళీ అడుగుతున్నా పహల్గామ్ దాడి పాకిస్తాన్ చేసిందని ఒప్పుకున్న తరువాత కూడా మీరు ఏం చేశారు. మనకి జరిగిన నష్టం వాళ్ళకి జరిగిన నష్టాన్ని దేశ ప్రజలకు చెప్పాలన్నారు. లోక సభ రాజ్యసభలో చెప్పాలి అప్పుడే విశ్వాసం ఉంటుందన్నారు. మన అంతర్గతంగా దాయాది దేశం మనపై దాడి చేస్తే ఎలాంటి చర్చ లేకుండా వాళ్ళు యుద్ధ విరమణ ప్రకటిస్తే మన సైనికులు ఎంత ఇబ్బంది పడ్డారో తెలుసా అన్నారు. ఎలాంటి చర్చ లేకుండా ట్వీట్ ద్వారా యుద్ధ విరమణ ప్రకటిస్తే దేశ సైనికులు ఇబ్బందులు పడ్డారో దేశం మొత్తం ఆవేదన చెందుతుందన్నారు..ఇంత మంది చనిపోయిన ఎందుకు మౌనంగా ఉన్నారని దేశమంతా ప్రశ్నిస్తుంది. ఒక భారతీయుడిగా దేశ ప్రధానిని ఆడుగుతున్న దేశ ప్రజలందరికీ మోడీ సమాధానం చెప్పాలని అన్నారు.

# ప్రాణాలను హరిస్తున్న "బంధన్ "

## కడుపు నొప్పితో వస్తే ఖతం చేశారు.. అనుభవం లేని వైద్యులు

## వెలుగు చూస్తున్న "బంధన్" అక్రమాలు.. విచారణ చేపట్టిన జిల్లా వైద్యాధికారులు

హనుమకొండ జిల్లా ప్రతినిధి, మే 12, ప్రజాజ్యోతి: గ్రేటర్ వరంగల్ నగరం హన్మకొండలోని బంధన్ హాస్పిటల్ రోగుల మృత్యు ఒడిగా మారిందని బాధితులు ఆరోపిస్తున్నారు. అర్హత, అనుభవం లేని వైద్యుల ట్రీట్‌మెంట్ చేయడం వల్లే నిండు ప్రాణం ఆరోపించారు. నిపుణులైన అర్హత కలిగిన డాక్టర్లు లేకుండా ట్రీట్‌మెంట్ ఎలా చేశారని ప్రశ్నించగా, కేసు కాంప్లికేట్ అయిందని అయినా వైద్యం సరిగ్గానే చేశామని వైద్యులు పేర్కొన్నారని వెల్లడించారు. తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి బంధన్ హాస్పిటల్










కోల్పోయామని బాధితులు వెల్లడిస్తున్నారు. ప్రమాదం నుంచి మనుషులను కాపాడి పునర్జన్మిచ్చే దేవుళ్లుగా వైద్యులను ఆరాధిస్తామనిల కానీ, సదరు ప్రైవేటు ఆస్పత్రి డాక్టర్ల తీరుతో వైద్య వ్యవస్థకు అపఖ్యాతి ఏర్పడుతోంది. గతంలో అపెండిక్స్ ఆపరేషన్‌లో సర్జరీ, పోస్ట్ ఆఫ్ కేర్‌లో నిర్లక్ష్యం వహించి.. ఓ జర్నలిస్టును జీవితపు చరమాంకం వరకు తీసుకెళ్లారు. నెలల పాటు సదరు పాత్రికేయుడు మంచానికి పరిమితమై.. ఇప్పటికీ 'బంధన్' వైద్యుల నిర్లక్ష్యం వల్ల అనారోగ్యంతో నెట్టుకొస్తున్నాడు. సదరు హాస్పిటల్‌పై ఉన్నతాధికారులు జిల్లా, రాష్ట్రస్థాయిలో ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. తాజా బంధన్ ఆస్పత్రిలో ఓ వ్యక్తి ప్రాణం కోల్పోవడంతో నగరంలో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

### అనుభవం లేకున్నా వైద్యం..

బీఏఎంఎస్, ఫామ్ డీ డాక్టర్లు వైద్యం చేయడం వల్లే తమ తండ్రి మహేందర్‌రావు మృతి చెందినట్టు మృతుడి కూతురులు ఆరోపించారు. సోమవారం హాస్పిటల్ ఎదుట తమకు న్యాయం చేయాలని ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. మృతుడి కుటుంబీకుల వివరాల ప్రకారం.. వరంగల్ నగరంలోని రంగశాయిపేట ప్రాంతానికి చెందిన మహేందర్‌రావు అనే వ్యక్తి ఆదివారం కడుపు నొప్పితో.. హన్మకొండలోని బంధన్ ఆసుపత్రికి తీసుకు వెళ్ళారు. అక్కడ పలు రకాల పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. సోమవారం ఉదయం మహేందర్‌రావు మృతి చెందారని ఆస్పత్రి వారు తెలపడంతో కుటుంబీకులు ఆందోళన చేపట్టారు.

### నిపుణులు లేకున్నా హంగు ఆర్భాటాలతో ట్రీట్‌మెంట్..

తన తండ్రికి బంధన్ హాస్పిటల్‌లో బీఏఎంఎస్, ఫామ్ డీ డాక్టర్లు వైద్యం చేయడం వల్లే తన తండ్రి మృత్యు ఒడిలోకి వెళ్లాడని యాజమాన్యం మృతుడి కుటుంబ సభ్యులు పెద్ద దిక్కు కోల్పోయి ఉన్న ముగ్గురు కూతురులతో చర్చలు చేసినట్టు తెలుస్తోంది. ఇందుకు పలువురు మధ్యవర్తిత్వం చేసి మృతుడి కుటుంబ సభ్యులకు తూతూ మంత్రంగా నష్టపరిహారం చెల్లించినట్టు సమాచారం.

### గతంలో 'బంధన్'పై ఫిర్యాదులు

గతంలో బంధన్ హాస్పిటల్‌లో వైద్యం వికటించిన వారు వైద్యాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదు. ఆఫీసర్లు గత కంప్లయింట్స్ ఆధారంగా చర్యలు తీసుకొని ఉండుంటే మరో ప్రాణం పోయేది కాదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు తమ విధులు నిర్వర్తించాలని కోరుతున్నారు. కాసులకు కక్కుర్తిపడి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న బంధన్ హాస్పిటల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. తమది ప్రజా ప్రభుత్వం అని పేర్కొంటున్న ప్రస్తుత కాంగ్రెస్ సర్కారులో ప్రజల ప్రాణాలపై నిర్లక్ష్యపూరితంగా వ్యవహరిస్తూ.. రూ. వేలు, లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ.. రోగుల ప్రాణాలను మాత్రం గాలిలో దీపంలానే చూస్తూ.. కనీసంగా స్పందించని 'బంధన్' ఆస్పత్రిపైన చర్యలు తీసుకోవాలని బాధితులు, నగరవాసులు రిక్వెస్టు చేస్తున్నారు. 'బంధన్' వెనక ఎవరి అండదండలున్నా పట్టించుకోకుండా సర్కారు మానవతాకోణంలో స్పందించాలని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హాస్పిటల్‌పై తగు చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తున్నారు.

### విచారణ చేపట్టిన జిల్లా వైద్యాధికారులు

బంధన్ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యం వల్లే తమ తండ్రి మృతి చెందాడని కుటుంబ సభ్యులు ధర్నా చేయడంతో విషయం తెలుసుకున్న హనుమకొండ జిల్లా వైద్యాధికారి బృందం హాస్పిటల్ కి వెళ్లి విచారణ చేపట్టింది.

# హుస్నాబాద్ శ్రీ రేణుకా ఎల్లమ్మ ఉత్సవాలు విజయవంతం చేయాలి

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలి

## అధికారులు, ఉత్సవ కమిటీ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, మే 12 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ లో శ్రీ రేణుకా ఎల్లమ్మ ఉత్సవాలు సోమవారం కళ్యాణం నుండి ప్రారంభమయ్యాయి వచ్చే నెల 11 వ తేదీ వరకు నెల రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే



క్యాంపు కార్యాలయంలో అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. కొత్తగా ఎన్నికైన ఉత్సవ కమిటీ సభ్యులను సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ రేణుకా ఎల్లమ్మ జమదగ్ని మహాముని కళ్యాణం ఘట్టం ముగిసిందని రేపటి నుండి భక్తులు అమ్మవారిని బోనాలు, ఒడిబియ్యం, ఆలయం వద్ద మొక్కలు చెల్లించుకొని వంటలు చేసుకుంటారన్నారు. వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఒక ఎంట్రీ క్యూలైన్, ఒకటి ఔట్ లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులు ప్రోటోకాల్ , బారికేడ్లు, భక్తులకు తాగునీటి ఏర్పాట్లు, శానిటేషన్, పట్టణంలో విద్యుత్ అలంకరణ, పార్కింగ్, లా అండ్ ఆర్డర్ సమస్య లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పడిన దేవాలయ ఉత్సవ కమిటీనీ మూడు టీం లుగా ఏర్పాటు చేసి ఆరు గంటల చొప్పున పని విభజన చేసుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య,ఆలయ ఈవో కిషన్ రావు, ఆర్డీవో రామ్మూర్తి , ఎమ్మార్వో రవీందర్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, పోలీస్ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

## కర్నాటక ముఖ్యమంత్రికి ఐఎఫ్ డబ్ల్యూజే విజ్ఞప్తి

బెంగుళూర్(ప్రజాజ్యోతి): కర్నాటక రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని దక్షిణ భారత జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్యను కోరారు. సోమవారం ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) ఆధ్వర్యంలో వివిధ దక్షిణాది రాష్ట్రాల



ప్రతినిధులు బెంగుళూర్ లో ముఖ్యమంత్రిని కలిసి బెంగుళూర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన దక్షిణాది రాష్ట్రాల జర్నలిస్టు సంఘాల సమావేశం ఆమోదించిన పలు తీర్మానాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా కర్నాటక జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులు జారీ చేయాలని, కేరళ తరహాలో జర్నలిస్టుల పెన్షన్ పథకం ప్రవేశపెట్టి 58 ఏళ్లు పైబడిన పురుష జర్నలిస్టులకు, 55 ఏళ్లు పైబడిన మహిళా జర్నలిస్టులకు కనీసం 20 వేల రూపాయల పెన్షన్ అమలు చేయాలని కోరారు.జర్నలిస్టులకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని,ఉచిత డిజిటల్ బస్‌పాస్ సౌకర్యం కల్పించాలని, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీలలో మాదిరిగా ప్రభుత్వం భద్రతా చర్యగా జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను తీసుకురావాలని వారు సీఎం ను కోరారు.తెలంగాణ మాదిరిగానే జర్నలిస్ట్ సంక్షేమం, ప్రెస్ క్లబ్‌ల అభివృద్ధికి బడ్జెట్ కేటాయించాలని, ప్రతి సంవత్సరం కనీసం రూ.100 కోట్ల బడ్జెట్ కేటాయించాలని అన్నారు.సమాచార శాఖ ప్రధాన కార్యాలయం, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల డేటాను వెబ్‌సైట్‌లో పొందుపర్చి అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్లస్థలాలు ఇవ్వాలని, చిన్న, మధ్య తరహా మీడియాలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ప్రకటనలను విడుదల చేయాలని కోరారు.డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించుకోవడానికి జర్నలిస్టులకు ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్‌లు, ఉపకరణాలలు ఉచితంగా ఇవ్వాలని, జర్నలిస్టులలో నైపుణ్యాలు, విలువలు, విశ్వసనీయతను పెంచడానికి మీడియా అకాడమీ ద్వారా శిక్షణ సౌకర్యాలను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో కర్ణాటక జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షురాలు కె. శాంతకుమారి, ఐఎఫ్ డబ్ల్యూజే ఉపాధ్యక్షుడు ఉపేంద్ర సింగ్ రాథోడ్ (రాజస్థాన్ ), కార్యదర్శి పులిపల్పుల ఆనందం (తెలంగాణ),జి భూపతి( ఆల్ ఇండియా న్యూస్ పేపర్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ న్యూ ఢిల్లీ), జాతీయ కార్యదర్శి, కెపి విజయ్ కుమార్, జి గోపాలకృష్ణన్ నాయర్(కేరళ), తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య, దక్షిణ భారత జర్నలిస్ట్స్ అసోసియేషన్ సభ్యుడు బండి విజయ్ కుమార్, కర్నాటక యూనిట్ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అధ్యక్షుడు బిడి దేశ్ పాండే తదితరులున్నారు.

# గవర్నర్ జిష్టుదేవ్ వర్మతో సీఎం రేవంత్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

పరిస్థితుల నేపథ్యంలో అయినట్లు- తెలుస్తోంది.దీంతో పాటు- ఆర్టీఐ ఫైళ్ల క్లియరెన్స్ పై గవర్నర్ తో చర్చించిన సీఎం.. మిస్ వరల్డ్ 2025 వేడుకలకు ఆహ్వానించినట్లు- సమాచారం. దేశ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య హైదరాబాద్ లో మిస్ వరల్డ్ వేడుకలు జరుగుతున్న క్రమంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో సీఎం రేవంత్ తో పాటు మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు. ఇదిలా ఉండగా .. శనివారం సాయంత్రం గచ్చిబౌలీ స్టేడియంలో మిస్ వరల్డ్ 2025 72వ ఎడిషన్ అందాల పోటీల కోలాహలం మొదలయ్యింది. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం ఆథిత్యం వహిస్తుండగా.. మే 10 నుంచి 31 వరకు హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ వేడుకను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ పోటీల్లో 120 పైగా దేశాల అందగత్తెలు, ప్రతినిధులు పాల్గొన్నారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967